# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, ఫిబ్రవరి 18, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- I నంబరు --4

శక సంవత్సరము - 1926, మాఘం - 29

**FRIDAY, THE 18th FEBRUARY, 2005**

**12 L.A. III S. VOL-- I No. - 4**

29 - Magh , 1926 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మూడవ సమావేశపు ః నాల్గవ రోజు )

శుక్రవారము, ఫిబ్రవరి **18, 2005**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**18 -2-2005**

## విషయ సూచిక

**1.** **సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానముల గురించి**

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** సంతాప ప్రతిపాదనలు

  1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సి.పి. తిమ్మారెడ్డి గారి మృతి పట్ల
  2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వెన్నా లింగారెడ్డి గారి మృతి పట్ల

4. సభా సమక్షములో ఉంచబడిన పత్రములు

5. గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

6. 2005–2006 సంవత్సరానికి వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

-----------

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: I have received four adjournment motion notices. The first notice given by Sri T. Devender Goud and others regarding remunerative prices for agriculture produce in general and cotton, mirchi, tobacco and sugarcane in particular has been disallowed.

The second adjournment motion notice given by Sri Nomula Narasimhaiah and others to encourage the Girijan Cooperative Corporation by providing necessary funds to purchase forest produce from Girijans so as to prevent exploitation by private traders has been disallowed.

The adjournment motion notice given by Sri Chada Venkat Reddy and others regarding the severe drought conditions prevailing in the state and the problems faced by the farmers and agriculture labour has been disallowed.

The fourth adjournment motion notice given by Sri Komireddi Ramulu regarding sending a delegation to Delhi to get clearance for the Karimnagar to Nizamabad railway line via. Metpalli and Khammarpalli has also been disallowed.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు "రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి", "గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం", "ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి", "అమ్మబోతే అడవి -కొనబోతే కొరివి", "రైతులపై దళారుల దోపిడీ" అని రాసివున్న ప్లకార్డులను, సి పి యం పార్టీ సభ్యులు "గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను జి సి సి ల ద్వారా సేకరించాలి" అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

SRI KOMIREDDI RAMULU(METPALLY): Speaker sir, atleast this has to be taken up, please.

MR. SPEAKER: All these issues are important and you can take it up while discussing the Motion of Thanks on Governor's Address that would be taken up immediately after the question hour. The Government will give reply to it.

{Interruptions from Members belonging to T.D.L.P., C.P.I(M), C.P.I. & B.J.L.P}

All these issues are important, I am not disputing it. Today, we have Motion of Thanks on Governor's Address and you can raise these matters in it. మీకు ఈ విషయాలపై మాట్లాడడానికి తప్పకుండా అవకాశం వుంటుంది.

I am not disputing the spirit of the issues but there is a mode of raising any matter in the House. What I am suggesting is that ....... క్వశ్చన్ అవర్ అయిన తరువాత గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చలో పాల్గొన్నప్పుడు మీరు ఈ అంశాలు లేవనెత్తవచ్చు. The Government will reply to it. Please take your seats now.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, సమస్యల తీవ్రతను ప్రభుత్వం గుర్తించింది. ఈ సభ గుర్తించింది. అందరం ఒకే అభిప్రాయంతో వున్నాము. ఈ రోజు రైతులకు గిట్టుబాటు ధరల గురించి,దానికి కనెక్ట్ అయివున్న కరువు పరిస్థితుల గురించి మరియు గిరిజనులకు గిరిజన కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా లభించవలసిన ఇతోధిక మద్దతుకు సంబంధించిన అంశాలన్నీ మామూలుగా గవర్నర్ గారి ప్రసంగం పై ధన్యవాదాలు తెలిపేతీర్మానంపై జరిగే చర్చలో ప్రస్తావన చేయవచ్చు. లేదా బడ్జెట్‌పై జరిగే చర్చలో ప్రస్తావన చేయవచ్చు. కొన్ని విషయాలపై చర్చ మాత్రమే కాకుండా ఏదైనా ప్రకటన చేయవలసి వస్తే లేదా గవర్నమెంట్ ఒక స్టేట్‌మెంట్ ఇస్తే మరల దానిపైన చర్చ అంటేకాదు.

అందువల్ల బి ఎ సి లో కూర్చొని ప్రభుత్వం వీటిపైన తీసుకోవలసిన చర్యల గురించి, చేయవలసిన ఇతోధిక సహాయం గురించి వివరించేందుకు, అందరంఒక పద్ధతిలో ఆలోచిద్దాం. అందులో మీరు ఇచ్చే సలహాలు స్వీకరించేందుకు, ఆ రకమైన మార్పులు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. దీనిలో వివాదం లేదు. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ల ద్వారా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే ఈ సమస్యలను అవగతం చేసుకొని తగు చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: There are two options before the House. The Government said that one -- గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చ సందర్భంగా లేవనెత్తవచ్చు. Secondly, the Government has said that we will sit in the B.A.C. and finalize the agenda. So kindly take your seats now.

(తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం )

ఉ.8.40

MR. SPEAKER: We cannot allow a discussion. మీకు తెలుసు, మనకు ప్రొసీజర్స్ ఉన్నాయి. Kindly take your seats. మీరు మీ ఆవేదనను వ్యక్తం చేశారు. You have made your point very clear. We will work a way out.

(అంతరాయం)

అవునండీ! అందుకే బి.ఎ.సిలో మాట్లాడుదామని చెప్పాను. How can that be possible? బి.ఎ.సిలో మనం ఫైనలైజ్ చేద్దాము. The option is there. మనం అజెండాలోకి వెళ్లాలి కదా! Kindly understand. That is enough now. Kindly co-operate with the chair.

(అంతరాయం)

నాలుగు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. నాలుగింటిని కూడా, the Government said that they will take it up in B.A.C., and finalize it. బి.ఎ.సిలో నిర్ణయం తీసుకుందాము. అందరం కూర్చొని దేనికి ప్రాధాన్యత ఉందో, ఆ అంశాన్ని ఏ విధంగా చర్చించాలో, మనం కూర్చొని మాట్లాడుకుందాము.

(అంతరాయం)

I am not disputing it. దానికి ప్రాధాన్యత లేదని నేను అనడం లేదు. How to take it up that issue అనేది చెప్పాను కదా!

(అంతరాయం)

జనార్ధన రెడ్డి గారు, సమస్యకు ప్రాధాన్యత ఉంది కాబట్టి దానిని చర్చించడానికి, బి.ఎ.సిలో మాట్లాడదామని చెప్పాను.

(అంతరాయం)

Ramulu garu, we will take it up in BAC, దయచేసి కూర్చోండి. Now, Question No. 2296.

(అంతరాయం)

మీరు కూర్చోండి. Please take your seats.

డా.ఎన్. జనార్ధన రెడ్డి ( నాగర్‌కర్నూల్): సార్, ప్రభుత్వం ...........

మిస్టర్ స్పీకర్: మీ సమస్యను మీరు లేవనెత్తారు, బి.ఎ.సిలో మాట్లాడదామని చెప్పాను. మనందరం కూర్చొని మాట్లాడుదాము.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): ఇది రైతుల ప్రభుత్వం.

శ్రీ ఇ. దయాకర్ రావు(వర్ధన్నపేట): అధ్యక్షా, రోజురోజుకి వంద కోట్ల నష్టపోతున్నారు.

మిస్టర్ స్పీకర్: ఈరోజు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. దాని ప్రాధాన్యతను బట్టి ప్రభుత్వం స్పందించి చెప్పారు. బి.ఎ.సిలో కూర్చొని మనం మాట్లాడదాము.

(అంతరాయం)

I am not disputing it. అది ముఖ్యం కాదని నేను అనడం లేదు. తప్పనిసరిగా చర్చిద్దాము. I will take up the discussion once B.A.C., finalizes it. బి.ఎ.సిలో ఫైనలైజ్ చేసిన తరువాత I will take up the discussion. ఇశ్యూస్ అన్నింటిని టేకప్ చేద్దాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అధ్యక్షా, .................

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను మరొక్కసారి ప్రభుత్వం తరపున ....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రాములు గారు, ప్లీజ్ కూర్చొండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను మరొక పర్యాయం సభ ద్వారా సభ్యులందరికి మనవి చేస్తున్నాను. సమస్య తీవ్రతను ప్రభుత్వం అర్థం చేసుకుంది. కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది, ఇంకా తీసుకోవలసిన చర్యల గురించి కూడా తగు సమయంలో మనందరం కూడా చర్చించుకొని, వారి సలహాలేమైనా ఉంటే తీసుకొని ఒక సంపూర్ణమైన పరిష్కారం కల్పించడానికి ప్రయత్నం చేద్దాము. అలా కాకుండా, ఊరికే స్టేట్‌మెంటే చెయ్యండి అంటే, డిస్కషన్ లేకుండా స్టేట్‌మెంట్ చేయడానికి మాకేమి అభ్యంతరం లేదు. ప్రభుత్వం కోరుతుందేమిటంటే, వారి అమూల్యమైన సలహాలు కూడా వినాలని. ఆ సలహాలు ఎప్పుడు వస్తాయి! సభా సమయాన్ని వృధా కాకుండా, అందరూ కూడా జాగ్రత్త పడి, ఒక సమస్యను లేవనెత్తితే , దానికి తగు విధంగా సమాధానం చెప్పడానికి ఆస్కారం ఉంది. నా రిక్వస్ట్ ఏమిటంటే, వారు ఇప్పటికే సభ దృష్టికి తీసుకొచ్చారు. చాలా సక్సెస్‌ఫుల్‌గా ......

(తెలుగుదేశం పార్టీకి చెందిని శ్రీ ఇ. దయాకర్ రావుచే అంతరాయం)

అధ్యక్షా, నేను పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. సభలో మనం సమయాన్ని ప్రిజర్వ్ చేసుకొని ప్రజా సమస్యలను చర్చించుకుందాము. ఇప్పటికే పదిహేను నిమిషాలు పోయింది. ఈవిధంగా సమయాన్ని వృధా చేసుకుంటే, ఏ సమస్యను చర్చించుకోడానికి ఆస్కారం ఉండదు. బి.ఎ.సిలో మనం మాట్లాడుకుందాము. తప్పనిసరిగా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉంది. చర్చ అక్కరలేదని వారి వాదనైతే, దానికి కూడా ప్రభుత్వం తయారుగానే ఉంది.

MR. SPEAKER: One minute, the issue is very important, the Government reaction is that ... మీరు ఒక స్టేట్‌మెంట్ అన్నారు. స్టేటమెంట్ ఇస్తే, రూల్ ప్రొవిజన్‌లో స్టేట్‌మెంట్ పైన చర్చించడానికి వీలు ఉండదు. I am quoting the rule provisions. These are the provisions under rule. You have to understand. దాని కొరకు ఒక సొల్యూషన్ ఇచ్చారు. Instead of Statement, if you want a discussion also, we will take it up in B.A.C. and finalize it. బి.ఎ.సిలో కూర్చొని ఫైనలైజ్ చేద్దామని అంటున్నారు.

(అంతరాయం)

అవునండీ, షార్ట్ డిస్కషన్‌కి బి.ఎ.సిలో ఫైనలైజ్ చేద్దామంటున్నారు. స్టేట్‌మెంట్‌తో చర్చించడానికి వీలు ఉండదు. ఇది రూల్స్ ప్రొవిజన్.

(అంతరాయం)

బి.ఎ.సిలో కూర్చొని మనం ఫైనలైజ్ చేద్దాము. B.A.C., is competent to decide it. That is how, rules laid down the procedure. Please take your seats now. We will convene B.A.C., again after completing the Motion on Thanks on Governor's Address. జనార్ధనరెడ్డి గారు, మీరు గవర్నమెంట్‌ని రియాక్ట్ అవ్వమన్నారు. గవర్నమెంట్ రియాక్ట్ అయ్యింది. మళ్లీ మేము మాట్లాడతామంటే ఎట్లా అండి? I am sorry, you cannot go on like this. We have to go by certain rules. You have to close this. ఈ అంశాన్ని చర్చించడానికి మార్గాలు చూపించాము. We will take it up accordingly. We have to find the way out.

(అంతరాయం)

అవునండీ, దానికి పరిష్కారం చెప్పాము కదా! There is a solution and the same is suggested now. సమస్యను చర్చించడానికి బి.ఎ.సి ఉంది. దాంట్లో మాట్లాడదాము. ఇప్పటికే ఇరవై నిమిషాలు అయ్యింది. అన్నీ టెక్నికాలిటీస్‌తో పోతే ఎట్లా? ఎంత సేపు మనం, మీరు వాళ్లు, మీరు వాళ్లు అంటే ఎట్లా ? క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాము.

ఉ.8.50

మిస్టర్ స్పీకర్ః అవును అర్థం చేసుకోండి. We called the BAC and discussed about this in length. I had asked the Government to react and they have reacted. So,బిఏసిలో ఈ అంశాన్ని ఎలా టేకప్ చేయాలో చర్చించి నిర్ణయించుదాము. బిఏసిలో కూర్చుని ఫైనల్ చేద్దాము. ఈ రోజు నాలుగు అడ్జర్న్‌మెంట్ మోషన్సు వచ్చాయి. వాటన్నింటిని చర్చించాలంటే సమయం కేటాయించాలి. అయామ్ సారీ ... let us stick to the agenda. మీరు ఇంతవరకు గవ ర్నర్ ప్రసంగంపై ప్రధాన ప్రతిపక్షం మాట్లాడలేదు. Today, we have four adjournement motions. మీరు లేవనెత్తిన

అంశం అతి ముఖ్యమైనదన్నారు. మీరు చెప్పినవనీన ఇంపార్టెంట్ సబ్జెక్ట్ కాదనడం లేదు. దీనిని చర్చించడానికి రూల్ ప్రొవిజన్ చూడాలి. రూల్ ప్రొవిజన్ కొరకు బిఎసిలో చర్చించుదాము. కూర్చుని మాట్లాడుదాము. గవర్నర్ గారికి ధన్యవాదాలు చెప్పడానికి అవకాశం వస్తుంది. దానిలో లేవనెత్తండి. This is how the House functions. ఇన్ని ఆప్షన్సు మీ ముందున్నాయి. అన్నిటికి కొన్ని రూల్సు పరిమితులుంటాయి. ప్రతి దానికి మాట్లాడాలి, మీ మీ అభిప్రాయాలు చెప్పాలంటే ఎలా? అందరూ చర్చ కావాలని అంటున్నారు. బిఎసిలో చర్చించుదాము.

(Repeated interruptions from Teleugu Desam Party Benches)

I also agree with you. I also have sympathy. ప్రతి రోజు పది మంది మాట్లాడాలంటే ఎలా? అందరికీ మైకు అంటే ఎలా? I am sorry. You have to cooperate with the Chair. చెప్పిన తరువాత ఏమిటి? What more do you want ? ఇప్పటికే 25 నిమిషాలు అయిపోయింది. At least, now start the Question Hour. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి మాట్లాడుతామంటే ఎలా? అయామ్ సారీ .... I will call BAC. Kindly resume your seats. అందుకే చెప్పాను. మీ మీ ప్రాధాన్యతలు ఏమిటో మీటింగులో చెప్పండి. మీ భావాలతో ఏకీభవిస్తాను. క్వశ్చన్ అవర్ టేకప్ చేయాలి.

(Interruptions)

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రేకల్)ః మేము ప్రొటెస్ట్ చేస్తాము. అవకాశం ఇవ్వండి.

( Interruptions)

MR. SPEAKER ః Kindly hear me first. దానిలో ఏ రూపంలో డిస్కషన్ కావాలంటే అలా ఫైనల్ చేద్దాము. There is no controversy with regard to this. We have BAC. దానిలో అందరూ గౌరవ సభ్యులుంటారు. There we can sort out out these things. నాలుగు అడ్జర్న్‌మెంట్ మోషన్సు వచ్చాయి. మీరు ఇచ్చారు, వారు ఇచ్చారు. Every political party has given. వీటి యొక్క ప్రాధాన్యత మీరు చెప్పారు. బిఎసి లో కూర్చుని ఫైనల్ చేద్దాము. దానిలో అందరు గౌరవ సభ్యులుంటారు.

/తెలుగుదేశం సభ్యులు సలహా ఇస్తామని అవకాశం ఇవ్వమని అడిగారు./

I am sorry. I can not allow this for too long. I have to take appropriate decision. Kindly co-operate. మినిస్టరుగారు మాట్లాడగానే మేము మాట్లాడుతాము అని అంటారు. బిఎసిలో కూర్చుని చర్చించి దానిలో ఫైనల్ చేద్దాము. ప్రతిసారీ ఇలా అంటే ఎలా? ఇలాగే చేస్తామంటే ఎలా?

/ తెలుగు దేశం పార్టీకి సంబంధించిన శ్రీఇ.దయాకర్ రావు, శ్రీ బి.సి.గోవిందప్ప, శ్రీ డి. నరేంద్ర కుమార్, శ్రీ డి. ఉమా మహేశ్వర రావు, శ్రీమతి లలిత కుమారి, శ్రీమతి శ్రీదేవి మొదలైనసభ్యులు ప్లే కార్డులు పట్టుకొని అంతరాయం కలిగించసాగారు./

/ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి, గిట్టుబాటు ధరలు ఇవ్వడంలో ప్రభుత్వ వైఫల్యం అనే సమాచారంతో ఉన్న ప్లే కార్డులను తెలుగు దేశం సభ్యులు సభలో ప్రదర్శిస్తూ అంతరాయం కలిగించసాగారు./

MR. SPEAKER : Kindly resume your seats. The issue is very clear. We wanted the Government to react and Government have reacted. We will sit in the BAC and finalize the thing. Let us now take up the Question Hour. Later, we can find a way out.
ఉ 9.00

'' గిట్టుబాటు ధరలివ్వడంలో ప్రభుత్వ వైఫల్యం '' ప్రత్తి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి ''
'' రైతులపై దళారుల దోపిడీ అరికట్టాలి '' మిర్చి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి ''
'' అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి '' '' గిట్టుబాటు ధరలివ్వడంలో ప్రభుత్వ వైఫల్యం ''
'' పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి ''

(పై విధంగా రాసిన ప్లకార్డులను పట్టుకొని తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మా అభిప్రాయమును కూడా చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు హౌస్‌లో గొడవకు సంబంధించి ప్రతిపక్ష నాయకులకు గాని, మిగతా పక్ష నాయకులకు గాని . నేను చెప్పేది ఏమిటంటే every time houseìZ అడ్జెర్న్‌మెంట్ మోషన్స్ వచ్చినప్పుడు మీరు ఎప్పుడు అయితే ఇస్తారో సాధారణంగా డిమాండ్ ఏమి వస్తుందంటే గవర్నమెంట్ ఏమైనా స్టేట్‌మెంట్ చేస్తుంది లేదా చర్చ ఎలా చేస్తారా అనేది ఒక సాంప్రదాయంగా అడుగుతారు. గవర్నమెంట్ అడిగినప్పుడు నార్మల్‌గా అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ ఎలా అయితే ఫర్దర్‌గా చర్చ వుండనే వున్నది. But going by the mood of the house . రెండు ఆప్షన్స్ ఇచ్చాను. గవర్నర్స్ ప్రసంగములో మీరు లేవనెత్తవచ్చు, దాని పైన మాట్లాడవచ్చు. లేదా స్టేట్‌మెంట్ ఇస్తే , స్టేట్‌మెంట్ ప్రొసీజర్స్, రెగ్యులేషన్స్ తెలుసు. లేదా షార్ట్ డిస్కషన్ ఇవన్నీ కూడా మనం బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మనం కూర్చొని దానిలో ఫైనలైజ్ చేద్దాము. బిజినెస్ అడ్వజరీ కమిటీలో ఎజెండా నిర్ణయం అవుతుంది కాబట్టి ఆరోజు దానిలో ఫైనలైజ్ చేద్దామని నేను చెప్పాను. So, we have to close the issue. ఈ విధంగా టేకప్ చేస్తే సబ్జెక్ట్ ప్రాధాన్యతను బట్టి మీరు సబ్జెక్ట్ రావాలని లేవనెత్తారు.

( అంతరాయం )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, మేము సజెషన్ ఇస్తాము, వద్దా?

MR. SPEAKER : Please take your seat.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చెల్) : అధ్యక్షా, మైకు తీసుకోవడం కూడా పెద్ద ఆర్ట్ అని మీరే చెప్పారు. ఈ ఆర్ట్ మాకు కూడా తొందరగా రాదు. ఈ రోజున ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం. ఈ విధంగా మేము ఎందుకు చెబుతున్నామంటే ఒక్క రోజు ఆలస్యం చేసినా వంద కోట్లను రైతులు నష్టపోతున్నారు. That

is the situation. మార్కెట్‌లో వందల మంది రైతులు నష్టపోతున్నారు. కనుక మనం ఈ రోజు, రెండు రోజుల తరువాత తీరికగా చర్చించుకొనే అంశం అయితే మేము ఇంతగా ఈ అంశాన్ని తీసుకురావలసిన అవసరం లేకుండా వుంది. ఒక్క రోజు ఆలస్యం చేసినా వంద కోట్ల రూపాయలను రైతులు నష్టపోతున్నారు. దళారీలు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వం తరపు నుండి రియాక్షన్ ఇంతవరకు ఏమీ లేదు. ఏమి యాక్షన్ తీసుకుంటున్నారో తెలియదు. వెంటనే యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. కావలసిన స్టేట్‌మెంట్ ఇస్తామని వారు చెప్పారు. క్వొశ్చన్ అవర్ పూర్తికాగానే ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఎక్కువ మంది కాకుండా పార్టీకి ఒకరు చొప్పున మాత్రమే మాట్లాడనిద్దాము. you put a time limit. ఇమ్మెడియట్‌గా మా అభిప్రాయమును మేము తెలియజేస్తాము. ఈనాడు రైతాంగము అంతా ఎంతగా ఆందోళన చెందుతున్నారో మొన్న మేము వరంగల్ వరకు వెళ్లినప్పుడు అక్కడి ప్రత్తి రైతులు, మిర్చి రైతులు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో చూశాము. కాని ప్రభుత్వం తరపు నుండి ఎటువంటి చర్యలు లేకపోవడం వలన ఈ విషయాలను మీ దృష్టికి తీసుకొని వస్తాము. దయచేసి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వండి. సభ్యులు మాట్లాడడానికి టైం లిమిట్ కూడా పెట్టండి. దాని పైన ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోదలచిందో చెప్పినట్లయితే స్పష్టతగా వుంటుంది. దాని తరువాత కూడా సంతృప్తి చెందకపోతే కావాలంటే లాంగ్ డిబేట్‌ను కూడా మనం పెడదాము. మీరు ఏమి చేశారో, మేము ఏమి చేశారో .....

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌కి సంబంధించి చాలా సార్లు తమరితో చర్చించాము. ఈ రోజు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ప్రత్యేకంగా తెలుగుదేశం నుండి వచ్చినా, సిపిఐ(యం)., ఇతర ప్రతిపక్ష పార్టీ నాయకుల నుండి వచ్చినా చాలా ప్రధానమైనది. మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ గిరిజన కార్పోరేషన్‌కి సంబంధించి ఇచ్చినది. గిరిజనుల నుండి ఖరీదు చేస్తున్న అటవీ ఉత్పత్తులు అడ్డగోలు ధరలకు ఇస్తున్నారు. ఈ విషయాలను మేము వైజాగ్ వెళ్లినప్పుడు చూశాము కాబట్టి చెప్పాము. కిలో చింతపండును గిరిజనుల నుండి ఐదు రూపాయలకు కొనుగోలు చేస్తుంటే, హైదరాబాద్‌లో అరవై రూపాయలకు ఖరీదు చేస్తున్నారు. గవర్నమెంట్ నుండి మద్దతు లేదు. గిరిజనులకు సంబంధించి చాలా ప్రధానమైన సమస్య ఇది. రైతాంగానికి సంబంధించిన సమస్య కూడా ఒక్క రోజు వచ్చింది కాదు, ఒక్క రోజులో పోయింది కాదు. ప్రభుత్వానికి ఎటెన్షన్ కావాలని పదే,పదే చెబుతున్నాను. తల్లిని, తండ్రిని చావగొట్టినవాడే వారి మీద ప్రేమ చూపించినట్లుగా, మాకు ఏదో ప్రేమ లేనట్లుగా మాట్లాడడం న్యాయం కాదు. మేము కోరేది ఒక్కటే. ఈ రోజు వున్న పరిస్థితులలో మీరు వెంటనే షార్ట్ డిస్కషన్ పెడతామన్నా, మీరు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఏ రకంగా నిర్ణయం చేసినా దానికి మేము సిద్ధముగా వున్నాము. ఒక్కటే మేము చెప్పదలచుకున్నాము. మేము కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇస్తున్నాము. సమయాన్ని ఎవరు వృథా చేసినా అది సరియైనది కాదు. అంతకుముందు అనుకున్నాము. మీరు చేయదలచుకుంటే చెప్పండి. మేము ప్రొటెస్ట్ చేస్తాము. మా అభిప్రాయమును కూడా మేము చెబుతాము, బయట కూర్చుంటాము. ఇక్కడ అడ్డు ఏమిటి ఇది? ఒక్క మాటలో చెప్పాలంటే రైతులు మతిస్థిమితం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఒకరు చెప్పారు. ఇంకొకరేమో తిన్నది అరగక చనిపోతున్నారని చెప్పారు. ఈ విధంగా మాట్లాడితే ఏమిటి సర్.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌కు సంబంధించి తెలుగుదేశం పార్టీ వారు మిర్చి రైతులకు సంబంధించి, గిరిజనులకు సంబంధించి సిపిఐ(యం).,వారు ఇచ్చారు. రాష్ట్రంలో తీవ్రమైన కరువు వుంది. 795 మండలాలలో త్రాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు.

ఉపాధి లేక కూలీలు వలసలు పోతున్నారు. దీనిని తీవ్రమైన సమస్యగానే ప్రభుత్వం గమనించినది. కొన్ని సమస్యల పైన చర్చించినది, ఇంకా కొన్ని సమస్యల పైన చర్చించవలసిన అవసరమున్నది. దానికి సంబంధించి ఇది ప్రాధాన్యత కలిగిన అంశము. దీని పైన ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి, దాని పైన చర్చ చేస్తే బాగుంటుంది. మేము కోరేది ఏమిటంటే ప్రధాన ప్రతిపక్షం గాని, ఎవరైనా గాని కొంచెము బాధ్యతగా వ్యవహరిస్తే మంచిది. సభా సమయం వృథా అవుతుంది. మొన్న పోయింది, నిన్న పోయింది. ఈ రోజు గవర్నర్ ప్రసంగము పైన మాట్లాడే అవకాశం లేకుండా పోతుందని మా బాధ. అందరు కూడా ఈ విధంగా అరగంట, గంట సమయం వృథా చేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించడానికి మేము సిద్ధముగా లేము. సభా సమయాన్ని కాపాడడానికి అందరూ ప్రయత్నం చేయాలి. గతంలో వారు అధికారంలో వున్నారు. అనుభవం వుంది. అందువలన ఇలాంటి సమస్యల పైన ఏ విధంగా చర్చిస్తే బాగుంటుంది అనేది ఆలోచిస్తే మంచిదని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAIS I (CHANDRAYANAGUTTA) : Sir, any issue related to the people of Andhra Pradesh is always an important thing. But we have a Committee represented by all the political parties, by name Business Advisory Committee to decide as to which issue is more important among all the important issues. I agree that farmers suicides is a very important issue. Prior to the coming up of these adjournemnt motions, we have convened a BAC meeting, wherein we want to discuss issues which are far more important to the State and which should be taken up in the form of short discussions. But Sir, it is unfortunate, that after two and half hours of meeting in BAC, the only thing that we have discussed was with regard to live telecasting of the Assembly Proceedings So, the purpose of BAC has not been served. Sir, that is not fair. Out party's stand is that.

Sir, my opinion is, in the Tea-Break, you may please call a BAC meeting and in the BAC meeting the suggetions given by all the parties may taken up and an agenda may be finalized deciding as to which item may be taken under 304 or Short Discussio etc. So, that should be decided in BAC. I also request the Telugu Desam Party to get committed to the decisions taken in BAC.

Sir, we are also serious about wasting the time in the House. Here, we should have a healthy discussion. Let us have that healthy discussion. The Criiticism should also be constructive. Sir, the criticism should not be distructive The time of the House should not be wasted.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మేము రైల్వే లైనుకు సంబంధించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మెట్‌పల్లి, కమ్మరపల్లి, నిజామాబాద్, కరీంనగర్ రైల్వే లైను గురించి మాట్లాడడానికి పోయినసారి ముఖ్యమంత్రి గారి ఆదేశాల పైన రోశయ్య గారు మమ్మలను తీసుకొని వెళ్లి ప్రధానమంత్రికి చెప్పించారు. నిన్న ఒక రూలింగ్ ఇచ్చారు. సపరేట్ డి.డి. ఛానెల్ కోసం ముఖ్యమంత్రి గారిని కేంద్ర ప్రభుత్వానికి ఒక తీర్మానమును వ్రాయమన్నారు. దయచేసి ఆ మాటను మీరు ఎప్పుడైనా రాసినట్లయితే, ఉత్తరం వ్రాసినట్లయితే ఈ రైల్వే లైను వస్తుంది, లేకుంటే రాదు. సంతోష్ రెడ్డి గారు బస్సులను ఇవ్వమంటే ఇవ్వరు. ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ పైన సమయాన్ని వృథా చేయవద్దని చెప్పి కోరుతున్నాను.

ఉ.9.10

శ్రీ జి. కిషన్ రెడ్డి ( హిమాయత్‌నగర్) : అధ్యక్షా, గత శీతాకాల సమావేశాలు పదిరోజుల పైగా జరిగాయి. రైతుల సమస్యల మీద చర్చ జరగాలని వరుసగా మేము అనేకసార్లు వాయిదాతీర్మానాలు ఇచ్చాం,

మీరు ఒకసారి రికార్డు చూడండి. చివరికి ఆరోజు తప్పకుండా చర్చ జరిపిస్తామని హామీ ఇస్తూ మమ్ములను సముదాయించారు. అయినా కూడా శీతాకాల సమావేశాలలో రైతుల సమస్యల మీద చర్చ జరుగలేదు. ఈరోజు కూడా రైతుల సమస్యలు చాలా తీవ్రంగా వున్నాయి. రైతుల సమస్యలకు సంబంధించి ప్రభుత్వం యొక్క మాటలు కోటలు దాటుతున్నాయి గాని చేతలు సచివాలయం కూడా దాటడం లేదు . కాబట్టి ఈరోజు రైతుల సమస్యల మీద తప్పకుండా చర్చించడానికి వాయిదా తీర్మానాన్ని అనుమతించ వలసిన అవసరం వుంది. రాష్ట్రంలో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ఈ అంశంపై చర్చించడా నికి దయచేసి సమయాన్ని కేటాయించండి. రైతులకు ఇవ్వవలసిన ఉచిత విద్యుచ్ఛక్తి హామీకి ప్రభుత్వం ఏవిధంగా తూట్లు పొడుస్తోందో సభా దృష్టికి, మీ దృష్టికి తీసుకొస్తాం . దయచేసి రైతుల సమస్యల మీద ఎప్పుడు చర్చిస్తారు, ఏ రకంగా చర్చిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు) : అధ్యక్షా, హౌస్ బిజినెస్ గురించి డిస్కస్ చేయడానికి మీరు రెండు సార్లు బిఏసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు, కాని బిజినెస్ డిస్కస్ చేయలేదు. వాళ్లు(తెలు గుదేశం పార్టీ సభ్యులు) ఇక్కడకు వచ్చి హౌస్ బిజినెస్‌ను డిస్టర్బ్ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. మీరు వాళ్ల మీద ఫర్మ్‌గా యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. హౌస్ బిజినెస్‌కు సంబంధించి క్వశ్చన్‌అవర్ చాలా ముఖ్యమైనది. The First Hour every day in the Session starts from the Question Hour. The Question Hour belongs to all the Members of the House.ఎంతో ప్రాధాన్యత గల క్వశ్చన్ అవర్‌ను వాళ్లు డిస్టర్బ్ చేస్తున్నారు. వాళ్ల బిజినెస్ కేవలం డిస్టర్బ్ చేయడమే . ఇది మంచి పద్ధతి కాదు. So, I request you to take firm action against them. We can't run the House like this.

MR. SPEAKER : Now, the issue is closed. Members have expressed their opinion. One Member wanted a Statement and some other Members wanted Short Discussion. After the House breaks for tea, BAC will be called for and in the BAC, all these issues will be taken up.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## వాహనాలకు ఎలక్ట్రానిక్ నెంబరు ప్లేట్లు

ప్రశ్న నెం. **21 (2296)**

సర్వశ్రీ కె. వెంకటరెడ్డి (నల్గొండ), గాలి ముద్దుకృష్ణమ నాయుడు(పుత్తూరు), కె. రామభూపాల రెడ్డి(పాణ్యం), ఎస్. ఉదయభాను(జగ్గయ్యపేట), బి. సారయ్య(వరంగల్), ఆర్. సూర్యప్రకాశరావు(రాజమండ్రి) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలోని వాహనాలకు హై-టెక్ సెక్యూరిటీ నంబర్ ప్లేట్లను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా?
ఆ. అయితే ఆ వివరాలేమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి)**

అ. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లను ప్రవేశ పెట్టే ప్రతిపాదన ఒకటి పరిశీలనలో ఉంది.
ఆ. ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడానికి విధి విధానాలను రూపొందించడమవుతుంది.

శ్రీ కె. వెంకటరెడ్డి : స్పీకర్ సార్, మీద్వారా గౌరవ ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగు దేశం పార్టీ వాళ్లకు రైతుల గురించి, గిట్టుబాటు ధరల గురించి మాట్లాడే అర్హతే లేదు. ఈరోజు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటే అది మీ నిర్లక్ష్యం వల్లేననే విషయం మరచిపోకండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

MR. SPEAKER : Now, we are in Question Hour. Members are requested to put Supplementaries only.

శ్రీ కె. వెంకటరెడ్డి : అధ్యక్షా, వాహనాలకు హైటెక్ సెక్యూరిటీ ఎలక్ట్రానిక్ నంబర్ ప్లేట్లు కావాలని రీసెంటుగా సెంట్రల్ గవర్నమెంటు డిసైడ్ చేయడం జరిగింది. సుప్రీంకోర్టు కూడా దాన్ని సపోర్టు చేసింది. ప్రతిరోజూ హైదరాబాదులో 20, 30 వాహనాలు దొంగతనానికి గురికావడం, అలాగే యాక్సిడెంట్స్ జరడం వల్ల క్రైమ్ రేటు పెరిపోయింది. డూప్లికేట్ నంబర్ ప్లేట్స్ పెట్టుకోవడం వల్ల ఈరోజు నేరస్తులను పట్టుకోవడం కష్టమైంది. కావున ఎప్పటిలోగా మన రాష్ట్రంలో ఈ హైటెక్ సెక్యూరిటీ ఎలక్ట్రానిక్ నంబర్ పేట్ల వాడకాన్ని అమలులోకి తెస్తారు? ఈ హైటెక్ సెక్యూరిటీ ఎలక్ట్రానిక్ నంబర్ పేట్లకు సంబంధించి కర్ణాటక ఇంకా కొన్ని రాష్ట్రాలలో టెండర్స్ పిలిచి ప్రాసెస్ చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రాము పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని వీలైనంత త్వరగా రాష్ట్రంలో పూర్తి చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఉదయభాను : అధ్యక్షా, మన దేశంలో లైట్ మరియు హెవీ వెహికిల్స్ సుమారుగా 8కోట్లున్నాయి. హైటెక్ సెక్యూరిటీ ఎలక్ట్రానికి నెంబర్ ప్లేట్లను ఏర్పాటు చేయాలని ఈ మధ్యనే సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధంచి కేంద్ర ఉపరితల రవాణా శాఖా వాళ్లు మన రాష్ట్ర అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ ప్లేట్లను వాడడం వల్ల అనేక ప్రయోగాలున్నాయని వారు తెలియజేశారు. ఈ హైటెక్ సెక్యూరిటీ ఎలక్ట్రానిక్ నంబర్ ప్లేట్లను వాడడం వల్ల మాఫియా నేరాలను, వాళ్లు ఉపయోగించే దొంగ వాహనాలను నిరోధించడానికి అవశం ఉంటుంది. మన రాష్ట్రంలో ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు వారు ఈ ప్లేట్ల వాడకాన్ని ఎప్పటిలోగా వినియోగంలోకి తెస్తారు? దీనికి ఒక యాక్షన్ ప్లాన్ పెట్టుకుని చేస్తారా? దయచేసి గౌరవ మంత్రిగారు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. సారయ్య : అధ్యక్షా, అమెరికాలో జైళ్లలో ఖైదీలు ఈ హైటెక్ సెక్యూరిటీ నంబర్ ప్లేట్లను తయారు చేస్తున్నారు. మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా జైళ్లలో వుండే ఖైదీలకు ఈ ప్లేట్లను తయారుచేసే అవ

కాశం కల్పిస్తే వారికి ఏదో విధంగా కొంత ఉపాధి కల్పించిన వాళ్లం అవుతాం . ఈ కార్యక్రమాన్ని చేపట్టవలసిం దిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. పార్థసారథి (ఉయ్యూరు): అధ్యక్షా, ఏదైనా కొత్త స్కీమును ప్రవేశపెట్టినపుడు వినియోగదా రులను దోచుకునే అవకాశం వుంటుంది. ప్రైవేటు ఉత్పత్తిదారులు ఈ ప్లేట్లకు సంబంధించి తమకు ఇష్టమొ చ్చినట్లుగా రేట్స్ ఫిక్స్ చేసి అమ్మకుండా ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఇన్వాల్వ్ అయి జాగ్రత్త వహించవల సిందిగా కోరుతున్నాను.

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు కూడా తీర్పు నిచ్చింది. ఈ హైటెక్ సెక్యూరిటీ నంబర్ ప్లేట్లను వివిధ రాష్ట్రాలలో ఇప్పటికే వాడుతున్నారు. మన రాష్ట్రంలో కొన్ని ప్రైవేటు ఏజన్సీలు ఒకే నెంబర్‌తో పలు బస్సులను తిప్పుతూ ప్రభుత్వానికి రావలసిన పన్నును ఎగవేస్తున్నారు. ఇటువంటి ఎగవేతను, అనధికారికంగా నడిపే వాహనాలను నిరోధించడానికి ఈ హైటెక్ సెక్యూరిటీ నంబర్ ప్లేట్ల సిస్టం బాగా ఉపయోగపడుతుంది. ఇప్పటికే వివిధ రాష్ట్రాలలో ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు కాబట్టి మన రాష్ట్రంలో కూడా దీన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వానికి రావలసిన పన్నును రాబట్టడానికి, చోరీ లను నిరోధించడానికి త్వరితగతిన అమలులోకి తీసుకరాడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నా ను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ కూడా ఒకే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. దీని ప్రయోజనాల గురించి, వివిరాల గురించి నేను చెప్పకముందే వారి అభిప్రాయాలు చెప్పారు. అందరూ కూడా అడిగిందేమంటే, ఎప్పటిలోగా మన రాష్ట్రంలో దీన్ని ఇంప్లిమెంటు చేస్తారని మాత్రమే అడిగారు. వాస్తవంగా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఇది మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం కూడా కాదు . ఇది సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కేంద్ర ప్రభుత్వం రూల్ ప్రకారంగా దీన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదే శాలు రావడం జరిగింది.

ఉ. 9.20

దాని మేరకు విధి విధానాలు రూపొందించి గడువు పెట్టి, 31.2.05 లోగా అమలు చెయ్యాలని ఆదేశాలిచ్చాము. విధి విధానాలను రూపొందించి, గడువు లోగా అమలు చేసే ప్రయత్నం చేస్తాము. హైపవర్ కమిటీ వంటివి నియమించి, దాని తరువాత కార్యక్రమాలను చేపడతాము.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 22 (1924 ) సభ్యుని కోరిక మేరకు వాయిదా వేస్తున్నాను.

## దేవాలయాల ఆస్తుల పరిరక్షణ

ప్రశ్న నెం.23(2558)

Sri Challa Ramakrishna Reddy ( KOILKUNLTA)
- Will the MINISTER FOR ENDOWMENTS be pleased to state:

(a) Whether it is a fact that minimum sevas could not be performed in several temples due to lack of revenue and for various other reasons; and
(b) If so, the steps proposed to be taken by the Government to protect the properties of temples and to improve the revenues of temples in the State?

**MINISTER FOR ENDOWMENTS (SRI M.SATYANARAYANA RAO):**

(a) It is a fact that several temples are suffering due to lack of revenue. However, to the extent possible minimum sevas to the Lord are being performed. As there are thousands of temples in the State, it is difficult to give a general reply.
(b) The Commissioner of Endowments and the departmental officers have been directed from time to time to protect the properties of the temple and to improve the viability of various institutions. Their work is being reviewed from time to time.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో అనేక వేల దేవాలయాలు ఉన్నాయి, ఏ దేవాలయంలో ఎట్లా జరుగుతోందనే దానికి తగిన ఆధారాలు లేవు, చెప్పడం కష్టం అని మంత్రిగారు చెబుతున్నారు.అది కరెక్ట్ కాదని నేను అంటున్నాను. 34 వేల దేవాలయాల ఆస్థులు సుమారుగా 3 లక్షల 76 వేల ఎకరాల భూములు ఉన్నాయి. ఒక డెఫినిషన్‌గా చెబుతున్నాను. అధికారుల అక్రమాలు, భూకబ్జాదారులు, ప్రజాప్రతినిధుల అవినీతి = దేవాలయాల సొమ్ము వందల కోట్ల రూపాయలు స్వాహా. ఇది వాస్తవం. దేవస్థానాలకు తగిన ఆదాయ వనరులు లేవు, అన్నిటినీ సక్రమంగా నడిపేందుకు వనరులు ఉన్నాయో లేదో తెలీదు, చెప్పలేకపోతున్నాము అంటున్నారు. మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. 3, 46,000 ఎకరాలు దేవస్థానానికి ఉంటే, దేవస్థానాల ఆధీనంలో ఎన్ని ఎకరాలు ఉన్నాయో దేవునికి తెలియదు కానీ మంత్రిగారయినా చెబుతారేమో చెప్పమనండి. కొన్ని వేల దేవాలయాలలోరాష్ట్రంలో ధూప దీప నైవేద్యాలు లేకుండా, పూజారులు లేకుండా, ఆస్థులన్నీ ఆక్రమణల క్రిందకు పోయి .......

శ్రీ జి. దేముడు (చింతపల్లి)ః ఎంత సమయం ఇస్తున్నారు?

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః కమ్యూనిస్టులకు దేవుడంటే భక్తి లేక ఇబ్బంది పడుతున్నారు. వారి మాట పట్టించుకోకండి అధ్యక్షా. అనేక వేల దేవాలయాలలో పూజా పునస్కారాలు లేకపోవడం దేవాలయాలకు ఆదాయం లేక కాదు. భూములను రెగ్యులరైజ్ చెయ్యండి, ఆక్షన్ వెయ్యండి, వచ్చిన డబ్బు జమ చెయ్యండి. పూజలు జరపండి. 5 వేల ఎకరాలలో పండ్ల తోటలు ఉన్నాయి. కొన్ని కోట్ల రూపాయలు దేవస్థానాలకు వస్తాయి. కానీ కొన్ని వేల రూపాయలు మాత్రమే దేవస్థానాలకు జమ అవుతున్నాయి. నిజం కాదా?

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ ఇది.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః కేవలం భూకబ్జాదారులు, ప్రజాప్రతినిధులే కాదు దేవాదాయ శాఖలోకూడా అవినీతికి పాల్పడుతున్నారు. విజిలెన్స్ దాడులలో దొరికిన అధికారులు 159 మంది ఉన్నారు. ఇది నిజం కాదా? రీజనల్ జాయింట్ కమీషనర్స్ 4, డెప్యూటీ కమీషనర్స్ 2, అసిస్టెంట్ కమీషనర్స్ 8 మంది ఉన్నారు. వీరే కాక

ఇంకా అనేక మంది అధికారులు కూడా ఉన్నారు. 159 మంది విజిలెన్స్ దాడులలో పట్టుబడిన వారున్నారు. ఎ.సి.బి దాడులలో కూడా రెడ్‌హ్యాండెడ్‌గా కొందరిని పట్టుకున్నారు. బయట వారిని నిందించడం కాదు. డిపార్ట్‌మెంటల్ పీపులే ఎ.సి.బి దాడులలో, విజిలెన్స్ దాడులలో చిక్కుకున్నారు కనుక ఇంత వరకూ అటువంటి వారిపై ఏం చర్యలు తీసుకున్నారని అడుగుతున్నాను. దేవస్థానాలకు ఎటువంటి దౌర్భాగ్య పరిస్థితులు వచ్చాయంటే, సిటీలోనే ఒక దేవాలయం ఉంది. దాని హుండీ నుండి వాక్యూమ్ క్లీనర్ ద్వారా డబ్బు బయటకు తీసుకున్నారు. ఇది నిజం కాదా? హైటెక్ పద్ధతిలో చేశారు. ఆలోచించండి. ఇది నగరంలోనే జరిగింది. ఇక్కడ మంత్రిగారు, కమీషనర్ వంటి పెద్ద వారు ఉన్నారు. పాలనా యంత్రాంగం ఉంది. ఈ నగరంలోనే జరిగింది. రాష్ట్రంలో నాలుగు ప్రధాన దేవాలయాలు ఉన్నాయి. వాటిలో హుండీ డబ్బు లెక్కింపులో రెడ్ హ్యాండెడ్‌గా ఎ.సి.బి వారు అధికారులను పట్టుకున్నారు. వారి మీద ఏం చర్య తీసుకున్నారు?

మిస్టర్ స్పీకర్ః ఎండోమెంట్స్ డిమాండ్‌లో మాట్లాడండి.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః 4 సెప్టెంబరున ఎండోమెంట్స్ మినిస్టర్ గారు ఆల్ పార్టీ మీటింగ్ ఒకటి కండక్ట్ చేశారు. ఆ మీటింగ్ నాలుగు గంటల పాటు జరిగింది. ఎండోమెంట్స్ లెజిస్లేషన్ యాక్ట్‌కు సవరణ గురించి పెట్టారు. సవరణలు చేశారా? చేసి ఉంటే ఏం చేశారు? ఎప్పటి నుంచీ అమలు చేస్తారు? ఒక సజెషన్ ఇస్తున్నాను. కబ్జాదారులు ఆక్రమణ చేసిన భూములను రెగ్యులరైజ్ చేసి, కొన్ని భూములను ఆక్షన్ వేస్తే, ఆ డబ్బు చాలా వస్తుంది. కొన్ని వేల కోట్ల రూపాయలు ఎండోమెంట్స్‌కు వస్తాయి. ఇది నిజం కాదా? నెలకు ఒక అయిదు వేల రూపాయలు ఒక్కొక్క దేవాలయానికి ఇస్తే సరిపోతుంది. రు. 3 వేలం పూజారి జీతం క్రింద, రు. 2 వేలు ధూప, దీప, నైవేద్యాలకు ఇస్తే సరిపోతుంది. అన్ని దేవాలయాలలో పూజలు జరుగుతాయి. ఈ విధంగా ఏమయినా చేస్తారా?

శ్రీ జి. దేముడుః అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. దేవాలయాల భూములు మొన్నటి వరకూ ఎంతో కొంత ఇచ్చి ఉన్నారు. సాగు చేసుకున్నారు. ఈ మధ్యనే భూములకు వేలం పెట్టారు. బీద వారికి భూములు లేకుండా చెయ్యడానికి ఎక్కువ రేటుకు పాడారు. వారిలో ఒకటి, రెండు ఎకరాలు గల ఎస్.సి, ఎస్.టి, బి.సిల వారు పాడుకున్నారు. కానీ డబ్బు కట్టలేకపోతున్నారు. ఎం.ఆర్.వొ నుంచి తమకు ఏమీ లేదని సర్టిఫికేట్ తెచ్చారు. వారికిచ్చేది 2 ఎకరాలే కనుక కట్టవలసిన డబ్బు మినహాయిస్తారా?

శ్రీ ఎం. సత్యనారాయణ రావుః అధ్యక్షా, ఏం చెయ్యాలో నాకు అర్థం కావడం లేదు. రామకృష్ణా రెడ్డి గారు చెప్పిన విషయాలపైన నేను నో అని చెప్పలేము. అయితే ఎస్ అంటే నాకు అవస్థ. ఉన్న విషయమే. అందరికీ తెలుసు. నేను స్టేట్‌మెంట్స్ దాచకుండా ఇస్తున్నాను. నా చేతికి ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ ఇవ్వక ముందు నాకు చాలా గౌరవం ఉండేది. కనీసం ఈ డిపార్ట్‌మెంట్‌లో అయినా నిజాయితీ గల పర్సన్స్ ఉంటారనుకున్నాను. ఆ దేవుడే రక్షించాలి.

ఉ.9.30

కావున వారితో నేను ఏకీభవిస్తున్నాను. దేవాలయాల్లో ఎంత కరప్షన్ ఉందో చెప్పలేము. కాబట్టి ఈ విషయంలో మీరు నాతో సహకరించండి. రామకృష్ణారెడ్డిగారితో కూడా చెపుతున్నాను--అయ్యా, మీరు కూడా సహకరించినట్లయితే, ఇప్పుడు మీరు చెప్పిన సమస్యలు పరిష్కారం అవుతాయి. దేవాలయాలకు చెందిన

భూములను ఆక్రమిస్తే చేసుకుని కూర్చొన్నారు. మహానుభావులు ఎంతో మంది లక్షల ఎకరాలను దేవాలయాలకు విరాళంగా ఇచ్చారు. కాని నాకు చెప్పడానికి సిగ్గుగా ఉంది--అందులో కేవలం 15 వేల ఎకరాలు మాత్రమే మిగిలి ఉంది. లక్షల ఎకరాలను మొత్తం ఆక్రమిస్తే చేసుకున్నారు. అందుకే ఈ రోజు ఈ అవస్థ అంతా. ఈ మధ్యనే ఒక కమిటీని వేయడం జరిగింది. దాని ద్వారా ఈ సమస్యను పరిష్కరిస్తే, కనీసం నాలుగు పైసలు అయినా వస్తాయనే ప్రయత్నం చేస్తున్నాను. వారితో అగ్రీ అవుతున్నాను. 27 వేల దేవాలయాలు ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోకుండా ఉన్నాయి. నేను చాలా టెంపుల్స్ చూశాను. పుష్కరాల సందర్భంగా నేను గ్రామాలకు వెళ్లినపుడు,అక్కడి దేవాలయాలను చూసి, అక్కడి అర్చకుల పరిస్థితి చూసి నాకు ఏడ్పు వచ్చిందని మీకు చెపుతున్నాను. ఇప్పుడు ఈ 27 వేల దేవాలయాలకు రిసోర్సెస్ లేని మాట వాస్తవమే. ల్యాండ్స్ లేవు. కాని ఇతర టెంపుల్స్ ఏవయితే ఉన్నాయో, పాపం ఆ దాతలు పుణ్యం కట్టుకుని వాటికి భూములను ఇచ్చారు, వాటికి అన్ని సదుపాయాలు సమకూర్చారు. అయితే అవి ఈనాడు ఆక్రమణకు గురయ్యాయి. వాటిని తిరిగి తీసుకోవాలని చెప్పి నేను మినిస్టర్ అయినప్పటి నుండి ప్రయత్నం చేస్తున్నాను. అయితే మీకు తెలుసు ఇందులో లీగల్ ఇంప్లికేషన్స్ ఉండటంతో కోర్టులో ఉన్నాయి. ఈమధ్యనే ఒక ఫంక్షన్‌లో ఛీఫ్ జస్టిస్‌ను కలిసిన సందర్భంగా నేను రిక్వెస్టు చేశాను--మీరు కూడా భక్తులు, మాకు కాస్త సహాయం చేయమని. నా తరఫున ఎంత చేయాలో అంత చేస్తున్నాను, ఎంత బాధ పడాలో అంత బాధ పడుతున్నాను. నేను రోశయ్యగారిని కూడా రిక్వెస్టు చేస్తున్నాను, ఈ డిపార్టుమెంట్ మీద మీకు దృష్టి లేకుండా పోయింది. బడ్జెట్‌లో నయాపైస లేదు. ఇంతకు ముందు పరవాలేదు. కనీసం ఇప్పుడైనా కొంత చేస్తే, అవినీతి ఏదయితే ఉందో, సభ్యులు చెప్పిన విషయాలు ఏవయితే ఉన్నాయో అవన్నీ పరిష్కారం అవుతాయి. లేకపోతే దీనికి మోక్షం లేదు. కమ్యూనిస్టులు కూడా చెపుతున్నారు. వారు మన కన్నా ఎక్కువ భక్తులయిపోయారు. వారు కూడా దేవాలయాలను రక్షించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. వారితోపాటు, ప్రతీ వారు సహకరించడానికి తయారుగా ఉన్నారు. ఈమధ్యనే ఆల్ పార్టీ మీటింగ్ కూడా పిలిచాను. వాళ్లు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. వారు చెప్పినట్లుగా అమెండ్‌మెంట్ తీసుకొని రావాలనే ప్రయత్నంలో ఉన్నాము. అయితే సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వంటి అవస్థలు వస్తున్నాయి. కాబట్టి ఈ విషయంలో ఏమి చేయాలో తప్పకుండా చేస్తాము. సభ్యులు చెప్పిన దాంతో నేను డిఫర్ కావడం లేదు. దీనికి తప్పకుండా ఒక సొల్యూషన్ వచ్చే ఏర్పాటు చేయాలని చెప్పి నేను ప్రయత్నిస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని కూడా రిక్వెస్టు చేసాను, ఆర్థిక మంత్రిని రిక్వెస్టు చేసాను. ప్రపంచంలోనే ఆదాయంలో అతి పెద్ద గొప్ప వాటికన్ సిటీనే మించిపోయింది తిరుమల తిరుపతి దేవస్థానము. కాబట్టి మీరు కాస్త కరుణించి, పర్మిషన్ ఇస్తే, రోశయ్యగారి బడ్జెట్ నుండి నయాపైస రావలసిన అవసరం లేదు, దయచేసి టిటిడిను రక్షించండి, ఆ దేవస్థానం డబ్బును ఏ మాత్రం ఇతర విషయాలకు మీరు ఉపయోగించుకోకుండా, కేవలం ఇతర దేవాలయాల నిర్వహణకు ఖర్చు పెట్టండి, దాని కొరకు మీరందరూ సహకరించండి.

## హ్యాండ్లింగ్ వర్కర్లకు ఒకే విధమైన వేతనాల చెల్లింపు

ప్రశ్న నెం. 24 (2217)

సర్వశ్రీ జె. రంగారెడ్డి(మిర్యాలగూడ), ఎం.ఎ.గఫూర్(కర్నూలు), నోముల నరసింహయ్య, టి. వీరభద్రం(ఖమ్మం), పి. రామయ్య (గిద్దలూరు), సున్నం రాజయ్య(భద్రాచలం), ఎం.నర్సింహ(ఇబ్రహీంపట్నం), కె. వెంకట నర్సయ్య(మధిర), కె. లక్ష్మణ మూర్తి(నాగూరు) – గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో హ్యాడ్లింగు పనివారుల (దడ్వాయి పనివారులు) కోసం ఒకే విధమైన చెల్లింపు చేయడానికి ప్రతిపాదన ఏదైనా ఉందా?
(ఆ)మరణించిన, అంగవైకల్యం పొందిన పనివారలపై ఆధారపడిన వారికి ఎక్స్‌గ్రేషియాను చెల్లించడమవుతుందా?
(ఇ)లేనట్లయితే, ప్రభుత్వం వారికి జి.ఓ.ఎం.ఎస్. నంబరు 158ని వర్తింపచేసే విషయాన్ని పరిశీలిస్తుందా?

**పంచాయితీరాజ్ శాఖ మంత్రి (ముఖ్యమంత్రి తరఫున)(శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి ):**

(అ) లేదండీ
(ఆ)లేదండీ
(ఇ)ఈ పథకాన్ని వారికి ఇప్పటికే వర్తింప చేయడమయింది.

శ్రీ జె. రంగారెడ్డి : మేము అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నుండి సమాధానం ఏమీ రాలేదు. ఎ ప్రశ్నకు లేదండీ అన్నారు, బి కు లేదన్నారు, సి ప్రశ్నకు అమలవుతున్నదన్నారు. సార్ సి కూడా అమలుకావడం లేదు. ఎందుకంటే దేవరకద్ర మార్కెట్‌యార్డ్‌లో ఒక దాడ్వాయి కార్మికుడు చనిపోతే, జి.ఓ. నంబరు 158ని అతనికి వర్తింప చేసి, ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని అడిగితే, ఇది కేవలం రైతులకు మాత్రమే వర్తిస్తుంది, కార్మికులకు వర్తించదని చెప్పారు. కాబట్టి ప్రభుత్వం దీనిని జాగ్రత్తగా స్టడీ చేయాలి. రాష్ట్ర మొత్తం మీద 5 వేల మంది దాడ్వాయి కార్మికులు మార్కెట్ యార్డుల్లో పనిచేస్తున్నారు. వీరందరికీ ఒకే యూనిఫామ్ రేటు కాకుండా, ఒక్కొక్క మార్కెట్ యార్డ్‌లో ఒక్కొక్క రేటు ఇవ్వడం జరుగుతున్నది. అట్లా కాకుండా రాష్ట్ర మొత్తం ఉన్న మార్కెట్ యార్డుల్లో పనిచేసే దాడ్వాయి కార్మికులందరికీ కూడా ఒకే యూనిఫామ్ రేటు నిర్ణయించవలసిందిగా కోరుతున్నాను. కనీసం రూ.1.50గా నిర్ణయించి, అది కూడా కమీషన్‌దార్ల ద్వారా కాకుండా, మార్కెట్ యార్డ్‌ల ద్వారా ఇచ్చే ఏర్పాటు చేయాలి. అట్లానే, మన ప్రక్క రాష్ట్రాల్లో వీరిని నాల్గవ తరగతి ఉద్యోగస్తులుగా గుర్తించి,వేతనాలు చెల్లిస్తున్నారు. కాబట్టి మన రాష్ట్రంలో కూడా వారిని ఆ విధంగా గుర్తించి వేతనాలు ఏర్పాటు చేయాలి. వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా లేవు. వారు పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారు. కనీస సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీళ్లలో చదువుకున్న వారు కూడా ఉన్నారు. అటువంటి వారిని ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించే ఏర్పాటు చేయాలి. అట్లాగే ఈ కార్మికుల యొక్క లైసెన్సులను ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేసుకోవలసి ఉంటుంది. అలా కాకుండా, శాశ్వత ప్రాతిపదిక మీద ఒకేసారి లైసెన్సులు జారీచేసినట్లయితే, ఉపయుక్తంగా ఉంటుంది.

అంతేకాకుండా, దాడ్వాయి కార్మికులకు సంవత్సరంలో కేవలం అయిదు మాసాలు మాత్రమే పనులుంటాయి. మిగతా కాలంలో పనులు లేక వారు చాలా ఇబ్బందులపాలవుతున్నారు. కాబట్టి ఆ మిగతా కాలంలో కూడా వారికి పనులు కల్పించే ఏర్పాటు చేయాలి.

అట్లానే, ఈ కార్మికులకు ప్రస్తుతం పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. సౌకర్యాలు లేవు. వాటిని కల్పించవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా, దాడ్వాయి కార్మికులకు కూడా జి.ఓ. నంబరు 158 వర్తింప చేయాలి. అదే విధంగా వీరికి కావలసిన ఇండ్ల స్థలాలు, పక్కా గృహాలను మంజూరు చేయాలి.

వీటన్నింటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని వారి సమస్యల పరిష్కారం కొరకు తీసుకోవలసిన చర్యలు చేపట్టవలసిందిగా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము. సి ప్రశ్నకు మంత్రిగారు చెప్పినట్లుగా అమలు కావడం లేదు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, జి.ఓ. నంబరు 158 కింద దాడ్వాయి కార్మికులు కూడా కవర్ అవుతున్నారు. అయితే సభ్యులు స్పెసిఫిక్‌గా ఒక సంఘటన గురించి చెప్పారు. దాని గురించి ఈరోజే పూర్వాపరాలు పరిశీలించి, ఆదేశాలివ్వడం జరుగుతుంది. అతనికి ఇవ్వవలసిన డబ్బును ఇవ్వడం జరుగుతుంది. తరువాత దాడ్వాయి కార్మికులందరికీ ఒకే యూనిఫామ్ రేటు చెల్లించవలసిందిగా కోరారు. ఒక్కొక్క ప్రాంతంలో, ఒక్కొక్క పట్టణంలోని ఒక్కొక్క మార్కెట్ యార్డ్‌లో అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి కొన్ని చోట్ల 75 పైసలు, కొన్ని చోట్ల 85 పైసలు, కొన్ని చోట్ల రూపాయి చెల్లిస్తున్నారు. ఒకే యూనిఫామ్ రేటు ఫిక్స్ చేయడానికి వీలు లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆయా మార్కెట్ యార్డుల్లోకి వచ్చే సరుకును బట్టి అది ఆధారపడి ఉంది. అయితే గౌ.సభ్యులు చెప్పినట్లుగా దాడ్వాయి కార్మికులకు ఎక్కడెక్కడ అన్యాయం జరుగుతున్నదో ప్రభుత్వానికి తెలియచేస్తే, తప్పకుండా వారి విషయంలో ఈ స్కీమ్ అమలు చేయడం జరుగుతుంది.

ఉ.9.40

## మహిళా, శిశు సంక్షేమ కార్యకలాపాలకు మండల పరిషత్ నిధులు

ప్రశ్న నెం.25(2458)

Sri E.Prathap Reddy (ATMAKUR) - Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that the 15% of the Mandal Parishad General Funds are allocated for Women and Child Welfare activities;

b) Whether it is also a fact that, there is no provision for taking income generating activities with the above said funds as per the orders issued by the Government; and

c) If so, whether the Government could consider to issue amendment to the said orders in the interest of welfare of women.

**MINISTER FOR TOURISM (ON BEHALF OF CHIEF MINISTER)DR.(SMT.J.GEETA REDDY):**

a) Yes, Sir. The G.O. for sanction of funds was issued in G.O.Ms.No.27, WDCW&DW (Prog) Department dt.20-6-2003.

b) Yes, Sir. The present G.O. does not provide funds towards Income Generating Activity Schemes.

c) No, Sir. An amendment to the said orders is not under consideration for inclusion of Income Generating Activity Schemes for the present.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా స్ట్రేట్‌గా రెండు ప్రశ్నలు అడుగుతున్నాను. మండల పరిషత్ జనరల్ ఫండ్స్ నుండి 15 శాతం నిధులను మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించడం జరుగుతుంది. అయితే గతంలో జి.ఓ. నంబరు 38, తేది 29-5-1998 ప్రకారం, ఆ విధంగా రిలీజ్ చేసిన మొత్తం నుండి ఇన్‌కమ్ జనరేషన్ స్కీమ్‌ల కోసం సెపరేట్‌గా యూజ్ చేసుకోవడానికి అవకాశం ఉండేది. కాని ఈమధ్యనే జి.ఓ. నంబరు 27, తేది 26-2-2003 తీసుకుని వచ్చారు. దీని ప్రకారం ఈ 15 శాతం నిధులను ఇన్‌కమ్ జనరేషన్ స్కీమ్‌ల కొరకు ఖర్చు పెట్టడానికి వీల్లేదు. ఏదైనా ఒక లేటెస్ట్ జి.ఓ.నూ జారీ చేసినపుడు, అంతకు ముందు గల జి.ఓ. కన్నా మెరుగుదలగా ఉండాలి కాని, ఇక్కడ పరిస్థితి తారుమారు అయింది. కొత్త జి.ఓ. ప్రకారం మండల పరిషత్ జనరల్ ఫండ్స్‌ను sanction of borewells to Anganwadi Centre, construction of building for Anganwadi Centre, construction of additional class room for Anganwadi Centres. ఈ విధంగా మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలకే ఖర్చు పెట్టాలి. ఈ రోజున అనేక గ్రామాల్లో నిరుపేద మహిళలు పొద్దునే బుట్టలు నెత్తిన పెట్టుకుని, పండ్లు, ఆకులు, కాయగూరలు అమ్ముకుంటూ పొట్ట పోసుకుంటున్నారు. వీరు పొదుపు లక్ష్మి వంటి ఏ స్కీమ్‌ల్లోనూ లేరు. ఇటువంటి వారికి మండలపరిషత్ జనరల్ ఫండ్స్ ద్వారా ఆర్థిక సహాయం చేయడానికి మీరు అవకాశం కల్పిస్తారా? ఈరోజున కొంతమంది ఎం.డి.ఓ.ల నిర్లక్ష్యం వల్ల, సమయానికి జనరల్ ఫండ్స్‌ను వాడుకోనందు వల్ల ల్యాప్స్ అయిపోతున్నాయి. మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను--నా నియోజకవర్గంలోని ఆత్మకూరు, వెలుగోడు, కొత్తపల్లి మండలాల్లో 5 లక్షల 30 వేల రూ.లు, 2 లక్షలు, లక్షా ఏభై వేలు అంటే సుమారు 10 లక్షల రూ.లు ఈ రోజు ల్యాప్స్ అయిపోయాయి. వాటిని ఈ సంవత్సరం వాడుకునే అవకాశం కల్పిస్తారా? 15 శాతం ఎస్.సి., 6 శాతం ఎస్.టి. జనరల్ ఫండ్స్ ల్యాప్స్ అయినపుడు, వాటిని వచ్చే సంవత్సరంలో వాడుకోవడానికి అవకాశం ఉంది. కాని మహిళల సంక్షేమ కొరకు ఖర్చు పెట్టే 15 శాతం నిధులను వచ్చే సంవత్సరంలో వాడుకోవడానికి ప్రస్తుతం అవకాశం లేదు. కాబట్టి మీ ద్వారా కోరుతున్నాను--(1) మండల పరిషత్ జనరల్ ఫండ్స్‌ను మహిళల కొరకు ఇన్‌కమ్ జనరేషన్ స్కీమ్‌లకు కూడా ఖర్చు పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలి (2)ల్యాప్స్ అయ్యే ఫండ్స్‌ను నెక్స్ట్ ఇయర్‌లో వాడుకునే అవకాశం ఇవ్వాలి (3)ఇళ్లల్లో ఉండే చదువుకునే మహిళలకు కుట్టు మిషన్లు, గ్రైండర్లు ఇచ్చేందుకు అయిదు వేల రూ.లు మించకుండా ఆర్థిక సహాయం చేసేందుకు అవకాశం ఇవ్వాలి.

డా.జె. గీతారెడ్డి : సార్, సభ్యులు జి.ఓ. నంబర్లు 38, 27 కోట్ చేస్తూ చెప్పారు. వారు చెప్పింది కరెక్టే. 38 ప్రకారం ఇన్‌కమ్ జనరేటింగ్ స్కీమ్ కొరకు ఖర్చు పెట్టుకోవడానికి అవకాశం ఉంది. అయితే 27 ప్రకారం లేదు. కాని మనం రాష్ట్రంలోని మహిళలకు డ్వాక్రా, స్టెప్, వెలుగు వంటి స్కీమ్‌ల ద్వారా ఇన్‌కమ్ జనరేషన్ స్కీమ్‌లను అందుబాటులో తెస్తున్నాము. కాని ఇండివిడ్యుయల్స్‌కు ఈ స్కీమ్‌లు సరిపోవు. అంతేకాకుండా వారు ఒక సూచన చేశారు. ఇన్‌కమ్ జనరేటింగ్ స్కీమ్‌లకు కూడా మండల పరిషత్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు పెట్టమని. తప్పకుండా దానిని పరిశీలిస్తామని వారికి సభాముఖంగా తెలియచేస్తున్నాను. అట్లాగే unspent amounts గురించి చెప్పారు. నిజంగానే ఎం.డి.ఓ., ఎం.పి.డి.ఓ.లకు అవగాహన లేక ఫండ్స్ ల్యాప్స్ అవుతున్నాయి. అయితే ఆ విధంగా ల్యాప్స్ అయిన ఫండ్స్ వేస్ట్ కావడం లేదు. వాటిని తరువాతి ఆర్థిక

సంవత్సరంలో ఖర్చు పెడుతున్నారు. ఆ విధంగా ల్యాప్స్ అయిన ఫండ్స్‌ను A.P.Women's Finance Corporation కి అడ్జస్టు అయిపోతున్నాయి. అక్కడి నుండి ఆ ఫండ్స్‌ను తిరిగి రాబట్టుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి, They can write to A.P.Women's Finance Corporation and get those funds back into the same Mandal Praja Parishad.
ఎక్కడా ఫండ్స్ ల్యాప్స్ కావడం లేదు. Definitely, they can re- utilise those funds.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి : అంతకుముందు ఉన్న జి.ఓ. 38 ప్రకారం ఇన్‌కమ్ జనరేషన్ స్కీమ్స్‌కు వాడుకోవడానికి అవకాశం ఉంది. కొత్త జి.ఓ. ప్రకారం అలా లేదు. అదే విధంగా మా దగ్గర ఈ సంవత్సరం ల్యాప్స్ అయిపోయిన ఫండ్స్‌ను ఇన్‌కమ్ జనరేషన్ స్కీమ్స్ అమలుకు ఖర్చు పెట్టుకోవడానికి అవకాశం ఇవ్వండి.

DR.(SMT.) J.GEETA REDDY: Sir, that requires an amendment to the G.O. as I told earlier. Definitely, I will get it examined and it is a good suggestion.

## చట్ట విరుద్ధంగా గ్రానైటు త్రవ్వకం

ప్రశ్న నెం. 26(2117)

శ్రీ కొమిరెడ్డి రాములు – గౌ.గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారా:

(అ) కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో కంట్రాక్టర్లు గ్రానైట్ గనుల అక్రమ త్రవ్వకాలకు పాల్పడుతున్న విషయం విషయమేనా?
(ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ):**

(అ) లేదండీ
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మైనింగ్ లీజుకు సంబంధించి యాక్ట్ ఉంది. అయితే దీని ప్రకారం, ముందు ఎవరయితే అప్లికేషన్ పెట్టుకుంటారో వారికే ఇస్తున్నారు. అయితే తరువాత పెట్టుకుంటున్న అనేక మంది సామాన్య ప్రజలకు లీజు లైసెన్సు దొరకడం లేదు. మెరిట్ బేసిస్‌లో లైసెన్సు ఇవ్వడం లేదు. ఏవో కొంత మంది ఆధిపత్యంలోనే మొత్తం మైనింగ్ జరుగుతున్నది. కొంత మంది ఎం.ఆర్.ఓ.లను అడ్డు పెట్టుకుని సామాన్యులకు కనీసం అప్లికేషన్స్ కూడా దొరక్కుండా చేస్తున్నారు. కాబట్టి చట్టానికి ఏదైనా అమెండ్‌మెంట్ తీసుకుని వస్తే బాగుంటుంది.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్న ఇల్లీగల్ మైనింగ్‌కు సంబంధించినది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో ఏ విధంగా గ్రనైట్ ఇల్లీగల్‌గా మైనింగ్ జరుగుతున్నదని అడిగారు. ఈ మూడు జిల్లాల్లో మల్టీకలర్ గ్రనైట్ లభిస్తుంది. ఈ గ్రనైట్ చెన్నై, విశాఖపట్టణం ఓడరేవుల ద్వారా చైనా, అమెరికా వంటి ఇతర దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుంది. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 172

ఎకరాలకు 21 లీజులు, కరీంనగర్ జిల్లాలో 640 ఎకరాలకు గాను 111 లీజులు, ఆదిలాబాద్ జిల్లాలో 5 ఎకరాలకు గాను రెండు లీజులివ్వడం జరిగింది. ఈ మూడు జిల్లాల్లో అక్రమంగా గ్రనైట్ త్రవ్వకాలు జరిగినట్లుగా గాని, జరుగుతున్నట్లుగా గాని ఎటువంటి దాఖలాలు లేవు. సాధారణంగా గ్రనైట్‌కు సంబంధించినంతవరకు అక్రమ మైనింగ్ జరపడం సాధ్యం కాదు. ఎందుకంటే దీనికి సాంకేతికపరమైన భారీ మెషినరీ అవసరం ఏర్పడుతుంది. కాబట్టి మైనింగ్ జరిగేటప్పుడు కాని, రవాణ చేసేటప్పుడు కాని పర్మిట్లు చెక్ చేయడం ద్వారా తనిఖీ చేయడానికి వీలుంది. లీజుకు ఇచ్చిన ప్రదేశంలో కాకుండా, ప్రక్కన మైనింగ్ చేసినా జరిమానా విధించడం జరుగుతుంది. ఆ విధంగా గ్రనైట్ త్రవ్వకంలో కాని, రవాణాలో కాని ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా గనుల శాఖ తరచూ తనిఖీ మరియు పటిష్టమైన నిఘాతో వ్యవహరిస్తున్నది. మైనింగ్ యాక్ట్ ప్రకారం ఎవరయితే ముందుగా లీజు కొరకు అప్లయ్ చేసుకుంటారో వారికే ఇవ్వడం జరుగుతుంది.

## పి.సి.బి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

ప్రశ్న నెం.27(2001)

సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల ), ఆర్.సూర్యప్రకాశరావు , మల్‌రెడ్డి రంగారెడ్డి(మలక్‌పేట) – గౌ.అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) రాష్ట్రంలో పరిశ్రమలు వల్ల ఏర్పడే కాలుష్యంను నివారించడానికి, నియంత్రించడానికి ప్రభుత్వం పి.సి.బి. టాస్క్‌ఫోర్స్‌ను నెలకొల్పిన విషయం వాస్తవమేనా?

(ఆ)అధికారులు అవినీతి పద్ధతులకు పాల్పడుతూ, తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదన్న విషయం వాస్తవమేనా?

(ఇ) అయినచో, ఆ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

**అటవీ, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ ఎస్. విజయరామరాజు ):**

(అ)అవునండీ

(ఆ)లేదండీ

(ఇ)టాస్క్‌ఫోర్స్ విభాగాల పనితీరును ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి క్షుణ్ణంగా పర్యవేక్షిస్తున్నది. టాస్క్‌ఫోర్స్ విభాగాల పనితీరు పారదర్శకంగా వుండటానికి కమిటీ సిస్టమ్‌ను అమలు చేయడమయింది.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు : అధ్యక్షా, రాష్ట్రంలోని వివిధ పరిశ్రమలు వెదజల్లే వ్యర్థపదార్థాలు మరియు మాలిన్యాలను కంట్రోలు చేయడానికి ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ సక్రమంగా పనిచేయడం లేదు అనడానికి రాష్ట్రంలో అనేక తార్కాణాలున్నాయి. ప్రజలకు అతి ముఖ్యమైనటువంటి గాలి, నీరు రెండూ కూడా కలుషితమైన సంఘటనలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. దేశ చరిత్రలోనే అతి దారుణమైనటువంటి భోపాల్ గ్యాస్ దుర్ఘటన మీ దృష్టికి వచ్చే ఉంటుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న ఒక ఫ్యాక్టరీ కాలుష్యాన్ని వెదజల్లడం వల్ల అక్కడి ప్రజలకు ప్రమాదం జరిగిన సంఘటన వాస్తవమా కాదా? అట్లాగే తూర్పు గోదావరిజిల్లాలో రాజమండ్రి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్ నుండి విడుదలయ్యే కలుషిత నీరు గోదావరి జలాల్లో కలుస్తున్న మాట వాస్తవమా కాదా? ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ సిస్టమ్ ప్రకారం ఉదయం ఆరు నుండి సాయంత్రం ఆరు గంటల వరకు టాస్క్‌ఫోర్స్ విధిగా పనిచేయాలి. కాని అది సవ్యంగా జరగని విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? పై

సంఘటనల వల్ల ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అతి ముఖ్యమైన మంచి నీటి జలాలు కలుషితమై ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నది. ఫ్యాక్టరీల నుండి వెదజల్లే కాలుష్యం, కలుషితమైన పదార్థాల వల్ల మరియు కలుషిత నీరు వల్ల ప్రజల ఆరోగ్యం కూడా క్షీణిస్తున్న మాట వాస్తవమా కాదా?

ఉ.9.50

అందుకోసం వివిధ ఫ్యాక్టరీల నుండి వచ్చే వ్యర్థ పదార్థాలను , కలుషిత జలాలను వదలడం కోసం తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్యేకంగా ఒక కెనాల్‌ను కేటాయించి, ప్రజలను కలుషిత జలాలనుండి, వ్యర్థ పదార్థాల నుండి రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. అందుకోసం సంబంధిత మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ యస్. విజయరామరాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను.టాస్క్ ఫోర్స్ వారు కూడా వారితాలూకు పనితీరును మెరుగుపరచుకునేందుకు, ఎక్కడ కంప్లయింట్స్ వస్తే అక్కడకు పోయి వాటిని అదుపు చేయడం, క్లోజర్‌కు నోటీస్‌లు, డైరెక్షన్స్ యివ్వడం జరుగుతోంది. తూర్పుగోదావరి జిల్లాలో కోస్టల్ పేపర్ మిల్లు క్లోజర్‌కు ఆదేశాలు యిచ్చారు. They have given notice to close that paper mill.తూర్పుగోదావరి జిల్లాలోని 30 యిండస్ట్రీస్‌కు సంబంధించి They have given direction to improve the standards in controlling the pollution. టాస్క్ ఫోర్స్ యిప్పుడు జిల్లాలో మూడు చోట్ల వుంది. అదనంగా మరొక ఐదు చోట్ల యిచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. సంబంధిత అధికారులను ముఖ్యమంత్రిగారు పిలిచి ఒక మీటింగ్ పిలిచి స్ట్రిక్ట్‌గా యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు పొల్యూషన్ వున్న చోట్ల స్ట్రిక్ట్‌గా యాక్షన్ తీసుకోవలసిందిగా. మేము ఆ దిశలో వున్నాము.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు: సాయంత్రం ఆరు గంటల నుండి ఉదయం ఆరు గంటలవరకువుందని మంత్రిగారు చెబుతున్నారు. అర్థరాత్రి పన్నెండు, ఒంటి గంట ప్రాంతంలో ఫ్యాక్టరీల నుండి దుర్గంధపూరితమైన వ్యర్థ పదార్థాంలను వొదు ఎతున్న దుస్థితి మంత్రిగారి దృష్టికి వచ్చిందా?

శ్రీ యస్. విజయరామరాజు: వారు చెప్పినట్లు చర్యలు తీసుకుంటున్నాము. స్పెసిఫిక్‌గా చెప్పారు కాబట్టి ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకుంటాము.

## నియోజకవర్గాల వారీగా చిన్నతరహానీటి పారుదల నిధుల కేటాయింపు

ప్రశ్న నెం . 28(2111)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ) - గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) నియోజకవర్గాల వారీ ప్రాతిపదికన చిన్న తరహా సాగునీటి శాఖ నిధులను కేటాయించేందుకు ఏదయినా ప్రతిపాదన వుందా?

(ఆ) అయితే, నిధులు ఏ ప్రమాణం మేరకు కేటాయిస్తారు?

(ఇ) ఈ నిధులను ఎప్పుడు విడుదల చేస్తారు?

చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ ఎ. చంద్రశేఖర్):
అధ్యక్షా,

(అ) లేదండీ.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, చిన్ననీటి వనరుల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో ఎంత కేటాయించారు? ఏ ప్రాతిపదికన జిల్లాలవారీగా మంజూరు యిచ్చారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా చెరువుల క్రింద ఎంత ఆయకట్ వుంది? ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎంత సాగులోకి వచ్చింది? అంతే కాకుండా మైనర్ యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ క్రింద రాష్ట్రవ్యాప్తంగా 81 లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ వున్నాయి. మొన్న క్యాబినెట్ సమావేశంలో 81 లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్‌ను ఎపియస్ఐడిసికి అప్పగించండని చెప్పినట్లు పత్రికల్లో వచ్చింది. ఇప్పటివరకు నిర్వహణ వ్యయాన్నంతటిని మైనర్ యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ భరిస్తోంది. ఇప్పుడు ఎపియస్ఐడిసికి యిచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారు. దయచేసి ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. రాష్ట్రంలో లిఫ్ట్స్ క్రింద వ్యవసాయం చేసుకుంటున్న రైతులు అయోమయంలో వున్నారు. లిఫ్ట్ యిరిగేషన్ క్రింద వున్న రైతులకు మీరు వుచిత విద్యుత్తును యిస్తారా? ఈ వేదిక ద్వారా స్పష్టంగా తెలియజేయవలసిందిగా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా బడ్జెట్‌లో కేటాయించిన నిధులను మీరు ఖర్చు చేయలేకపోవడానికి కారణం ఏమిటి? ఈనాడు హడావిడిగా నెల రోజుల ముందు జీవోలు యిచ్చి జిల్లాలవారీగా మీ యిష్టారాజ్యంగా మీ ఎంఎల్ఏలకు యిచ్చుకుంటూ జీవోలు యిచ్చారు. ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యస్. విజయరామరాజు: అధ్యక్షా, మొన్న జరిగిన 'రాజీవ్ పల్లె బాట' కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు నందిగామ నియోజకవర్గంలోని కాక్రేనిపల్లి పంపింగ్ స్కీమ్ రు. 37 లక్షలతో ఎనౌన్స్ చేసి వచ్చారు. శాంక్షన్ కూడా యిచ్చాము. రెండవది పోబోరు పంపింగ్ స్కీమ్ రు. 15 లక్షలతో శాంక్షన్ చేయబడింది. ఇమీడియేట్‌గా టేకప్ చేస్తాము. ఈ సంవత్సరం సుమారు 2 లక్షల 10 వేల 231 ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావాలని, రాష్ట్రంమొత్తం మీద యిదే సమయంలో రు. 292 కోట్లతో 207 స్కీమ్స్ శాంక్షన్ యివ్వడం జరిగింది. అవన్నీ యితరత్రా పనుల మీద వున్నాయి. ఈ సంవత్సరానికి పూర్తిగా కంప్లీట్ చేయాలనే ఆలోచనతో పనిచేస్తున్నాము.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, ఎపియస్ఐడిసి నిర్వహించే లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ , మైనర్ యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ నుండి ఎపియస్ఐడిసికి యిచ్చే లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్‌కు సంబంధించి కరెంట్ విషయంలో కరెంట్ బిల్స్ ఎవరు కడతారు?

శ్రీ యస్. విజయరామరాజు: మైనర్ యిరిగేషన్ క్రిందం వున్న లిఫ్ట్ యిరిగేషన్, మేజర్ యిరిగేషన్ క్రింద వున్న లిఫ్ట్ యిరిగేషన్‌ను టోటల్‌గా ఎపియస్ఐడిసికి యివ్వాలని ముఖ్యమంత్రిగారు మొన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి సరిపోయే కరెంట్‌ను ఉచితంగా పొందడానికి ఎలిజిబిలిటీ వున్న రైతులకు

యిస్తున్న విధంగా దానికి కూడా యిస్తామని ప్రకటన చేశారు. వారు చూసుకోనట్లు వుంది. ఉచిత కరెంట్ దానికి కూడా వర్తిస్తుంది. అంతే కాకుండా ఏయే నియోజకవర్గాలకు ఏ రకంగా యిస్తారని వారు అడిగారు. రాష్ట్రం లోని చిన్న నీటి వనరులు, ప్రాజెక్టులు ప్రకృతిమీద ఆధారపడి వున్న పరిస్థితుల్లో ఎక్కడ నీటి లభ్యత, నీటి వనరులు వుంటాయో అక్కడ ప్రాజెక్టులు తీసుకుంటారు తప్ప ఎక్కడబడితే అక్కడ తీసుకోవడానికి వీలులేదు. మొన్న జరిగిన శాసనసభ సమావేశాల్లో గౌరవసభ్యులందరినీ జిల్లాలవారీగా కూర్చోబెట్టి వారి ప్రతిపాదనలను తీసుకోవడం జరిగింది. ఆ ప్రతిపాదనల మేరకు ఎక్కడ అవకాశం వుంటే అక్కడ శాంక్షన్స్ యిస్తున్నాము.

## మహబూబ్ నగర్ జిల్లాలో చెట్లుగల ప్రాంత విస్తీర్ణత

ప్రశ్న నెం.29(2231)

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి), శ్రీమతి యస్. స్వర్ణ సుధాకర్(అమరచింత), శ్రీ వంశీకృష్ణ(అచ్చంపేట), శ్రీ సి. లక్ష్మారెడ్డి (జడ్చెర్ల)- గౌరవనీయులైన అటవీ శాఖ మంత్రిగారు ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలో చెట్లు వున్న విస్తీర్ణత శాతం ప్రమాణాల ప్రకారం లేదన్న విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే దీనిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**అటవీశాఖా మంత్రి ( శ్రీ ఎ. చంద్రశేఖర్ ): అధ్యక్షా,**

(అ) లేదండి, దేశంలోను, రాష్ట్రంలోను వరుసగా భౌగోళిక విస్తీర్ణంలో 33 శాతం లక్ష్యాన్ని వచ్చే దశాబ్దంలో సాధించవలసి వుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్థుతం వున్న 23 శాతం వర్తింపు సదరు లక్ష్యం దిశగా పురోగమిస్తున్నది.

(ఆ) (1) రిజర్వ్ అడవుల వెలుపల అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలన్నిటికి, ప్రజలకు ప్రమేయం కల్పిస్తూ ముమ్మర నర్సరీ, మొక్కల పెంపకం కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం చేపట్టింది. అటవీయేతర ప్రాంతాలలో మొక్కలను పెంచడానికి గాను ప్రజలు ప్రతి సంవత్సరం సుమారు 25 కోట్ల మొక్కలను నాటుతున్నారు.

(2) అటవీ విస్తీర్ణాన్ని మెరుగుపర్చడం కోసం మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రపంచబ్యాంక్ నిధులు సమకూర్చే ఆంధ్రప్రదేశ్ సామాజిక అటవీ యాజమాన్య ప్రాజెక్ట్ (ఎపిసియఫ్యం) క్రింద 233 వన సంరక్షణ సమితుల క్రిందకు 71,108 హెక్టార్ల అటవీ విస్తీర్ణాన్ని తీసుకురావడం జరిగింది. ఇదేవిధంగా , 44 పర్యావరణ అభివృద్ధి కమిటీల క్రిందకు 19,443 హెక్టార్ల అటవీ విస్తీర్ణాన్ని తీసుకురావడమయింది.

(3) ఆంధ్రప్రదేశ్‌లోని దుర్భిక్ష జిల్లాలు,తదితర జిల్లాలు మొత్తం 15 జిల్లాలలో 15,000 హెక్టార్ల విస్తీర్ణంలో బయో-డీజిల్ మొక్కలను పెంచేందుకు ప్రాజెక్టు ప్రతిపాదనలను రు. 39.83 కోట్ల వ్యయంతో రూపొందించి, నాబార్డ్‌కు సమర్పించడం జరిగింది. నాబార్డ్ ఈ ప్రతిపాదనలను చురుగ్గా పరిశీలిస్తున్నది. ఈ ప్రాజెక్టు క్రింద , మహబూబ్‌నగర్ జిల్లాలో 1,786 హెక్టార్ల విస్తీర్ణంలో బయో -డీజిల్ మొక్కలను పెంచాలని ప్రతిపాదించడం అయింది.

ఉ.10.00

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఈనాటి ప్రశ్నల జాబితాలో తెలుగులో ఉండే ప్రశ్నను ఒకసారి గమనించాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు సర్క్యులేట్ చేసిన దానిలో ప్రశ్నలకు జవాబులిచ్చిన దానిలో ప్రశ్నల జాబితాను ఒకసారి చదివి వినిపిస్తాను.

'' అ. మహబూబునగర్ జిల్లాలో చెట్లుగల ప్రాంత విస్తీర్ణత శాతం ప్రమాణాలకు అనుగుణంగా లేదను విషయం వాస్తవమేనా? బి. అయితే, దానిని పెంచుటకు ప్రభుత్వం తీసుకున్న చర్య లెవ్వి? '' అని ప్రశ్నల జాబితాలో వుంటే, సమాధానాలిచ్చిన దానిలో '' మహబూబు నగరు జిల్లాలో చెట్లు గల ప్రాంత విస్తీర్ణ శాతం, ప్రమాణాల ప్రకారంగా లేదన్న విషయం వాస్తవమేనా? అయితే, దీనిని మెరుగు పరచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?'' అని వుంది. ఒకచోట '' పెంచుటకు చర్యలు'' అని ఉంటే, మరొక చోట '' మెరుగు పరచేందుకు చర్యలు''అని రాశారు.

దీనిలో ఈ విధంగా ఎందుకు భేదం వస్తోంది? గత సమావేశాలలో కూడా చూశాము. ఇంగ్లీషు ట్రాన్స్‌లేషన్ చేయడంలో తప్పులు వస్తునాయి. సర్క్యులేట్ చేసిన ప్రశ్నల జాబితాలో ఒక విధంగా ఆన్సర్సు ఇచ్చిన దానిలో మరొక విధంగా తయారు చేసి ఇచ్చారు. కాబట్టి దయచేసి, మీ సెక్రటేరియట్‌లో ఈ విధంగా తప్పులు జరగకుండా చూడాలని మనవి చేస్తున్నాను.

గౌరవ మంత్రి గారు చెప్పినట్లు, ఈ రోజు వాతావరణ సమతౌల్యం ఉండాలంటే భూభాగంలో చెట్లు, అడవుల శాతం కనీసం 33 శాతం ఉండాలి. ఆ విధంగా 33 శాతంతో కప్పబడి ఉన్నప్పటికీ వాతావరణ సమతౌల్యం ఉంటేనే వర్షాలు సక్రమంగా కురుస్తాయి. గౌరవ మంత్రి గారు తమ సమాధానంలో ఈ రాష్ట్రంలో 33 శాతం ఉండాల్సిన అడవులు కేవలం 23 శాతమే ఉన్నాయని, వాటిని పెంచడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కాని మహబూబు నగరు జిల్లాకు వచ్చేసరికి రాష్ట్ర స్థాయిలో 23 శాతం ఉండాల్సినది కేవలం 16.5 శాతం మాత్రమే ఉందని వారు ఒప్పుకున్నారు. వాస్తవంగా ఈ 16.5 శాతం కూడా పేపరు మీదనే ఉంది తప్ప భూమి మీద లేదు. నాతో ఉన్న సమాచారం ప్రకారం కేవలం 13 శాతం మాత్రమే అడవులతో కప్పబడి ఉంది. ఈ అడవుల శాతం దినదినమూ తగ్గుతూ పోతోంది. వాతావరణం వేడెక్కుతూ పోతోంది. అందువల్ల ప్రతి ఏడూ వర్షాలు తగ్గుతున్నాయి. నేను కోరేది, గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున నీటిపారుదల ప్రాజెక్టుల పైన దృష్టి పెట్టి రూ.46 వేల కోట్లతో 26 ప్రాజెక్టులను రాబోయే 5 సంవత్సరాలలో పూర్తి చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒక పక్క ప్రాజెక్టులు కడుతూ చెట్ల శాతం పెంచకపోతే, చెట్లు తగ్గుతూ పోయి, అడవుల శాతం తగ్గుతూ పోతే, వర్షాలు లేక నదులలో నీళ్ల ఉండవు. ప్రాజెక్టులు కట్టి కూడా వృధా అవుతుంది. ప్రాజెక్టులకు ఎంత ప్రాధాన్యత నిస్తున్నారో అడవులు, చెట్లుకి కూడా అంత ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఉంది. మరీ ముఖ్యంగా అతి కరువు పీడిత ప్రాంతం మహబూబు నగరు జిల్లాలో మీరిచ్చిన లెక్కల ప్రకారం , ఆ జిల్లా జియోగ్రాఫికల్ ఏరియా 18,43,200 హెక్టార్సు అయితే ఫారెస్టు ఏరియా 3,05,045 హెక్టార్లు అన్నారు. ఇది దాదాపు 16 శాతం అన్నారు. ఈ 16 శాతం నుంచి 33 శాతానికి పెంచడానికి ఈ అడవుల విస్తీర్ణం 3,05,045 హెక్టార్లను రాబోయే రోజులలో 6,10,090 హెక్టార్లకు పెంచడానికి ప్రభుత్వం ఏ మాదిరిగా ప్రయత్నం చేస్తుంది? ప్రభుత్వం పొలాలు, బంజరు భూములను పేద వాళ్లకు దున్నడానికి సిద్ధంగా ఉండే వారికి పట్టాలను ఇస్తున్నాము. కొండలు, గుట్టలు ప్రభుత్వ అధీనంలో ఉంటున్నాయి. వాటిపై చెట్లు పెంచడానికి, చెట్ల విస్తీర్ణం పెంచడానికి అవకాశం ఉంటుంది. అప్పుడు వాతావరణ సమతౌల్యం ఏర్పడుతుంది. మహబూబునగరు జిల్లాను ఒక పైలట్ ప్రాజెక్టుగా చేయాలి. ఈ

జిల్లాలో అతి తక్కువ ఫారెస్టు ఏరియా 13 శాతం ఉంది. దీనిని 33 శాతానికి పెంచడానికి రాబోయే రోజులలో ప్రభుత్వం దృష్టి పెట్టాలి. అడవుల శాతం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే వర్షాలు పడే అవకాశం ఉంటుంది. సాగునీటికే కాక త్రాగు నీటికి కూడా కరువుగా ఉన్న ఈ జిల్లాలో వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయ రామ రాజు : అధ్యక్షా, ట్రాన్స్‌లేషన్‌లో కొంచెం గడబిడ జరిగింది. ఆ విషయం వారికి చెప్పాను. ఇంగ్లీషులో డబల్ నెగిటివ్ ఉండి, తెలుగులో సింగిల్ నెగిటివ్ ఉండి అలా జరిగింది. అది కరక్టే. దేశంలో 33 శాతం ల్యాండులో ఫారెస్టు ఉండాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో కేవలం 23 శాతం మాత్రమే ఉంది. మహబూబునగరు జిల్లాలో 16.5 శాతం మాత్రమే ఉంది. 16.5 మాత్రమే ఉంటే దీనికి సంబంధించి, నేషనల్ ఫారెస్టు పోలసీ ప్రకారం రాబోయే 10 సంవత్సరాలలో 33 శాతం సాధించడానికి ప్రయత్నం చేస్తున్నాము. మైదాన ప్రాంతాలలో తక్కువ, కొండ ప్రాంతాలలో ఎక్కువ ఉండవచ్చు. I will take special interest and I will ask our Departmental people to take necessary measures to improve the area under forest in Mahabubnagar district.

## హౌసింగు బోర్డు ఉద్యోగులకు ప్రత్యేక ప్యాకేజి

ప్రశ్న నెం.30(2160)

శ్రీ పి. రంగనాయకులు (హిందూపూర్), శ్రీ బి.సి. గోవిందప్ప (కళ్యాణదుర్గ్), శ్రీమతి ఎల్. లలిత కుమారి(పలమనేరు) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ మండలిలో పని చేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు సందేహాస్పదంగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ. ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడం ద్వారా భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్) :**

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. రంగనాయకులు : అధ్యక్షా, మంత్రి గారు మేము అడిగిన ప్రశ్నలకు లేదని, ఉత్పన్నం కాదని జవాబిచ్చారు. అయితే డిసెంబరులో ఈ విషయం గురించి పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. జాయింట్ యాక్షన్ కమిటీ వాళ్లు హైదరాబాదు నగరంలో తమ డిపార్టుమెంటులో ఉద్యోగులను తీసివేస్తున్నారని, మాకు రిహేబిలిటేషను లేదని, మా పరిస్థితి ఏమిటని ఆందోళన చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ తరపున

ఆందోళన చేశారు. అయితే మినిస్టరు గారిని అడిగితే ఏ ఏ కమిషన్ రికమెండేషన్సు ప్రకారం డిపార్టుమెంటులో 663 మందిని తీసివేయాలని రికమెండ్ చేస్తే, ప్రభుత్వం ఒక మంత్రి గారి ఆధ్వర్యంలో సబ్ కమిటీని వేసిన విషయం వాస్తవం కాదా? ఎందుకంటే ఒక సబ్ కమిటీ వేశారు. ప్రభుత్వం తరపున ఒక సబ్ కమిటీ వేసి ఈ హౌసింగ్ బోర్డులో ఉన్న 663 మందిని తీసివేయాలని జీఓ ఇచ్చారంటున్నారు. 1956లో హౌసింగ్‌బోర్డులో అల్పాదాయ వర్గాలకు, మధ్య తరగతి వర్గాలకు ఇళ్లు కట్టడానికి దీనిని స్థాపిస్తే, ఇది స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా ఉంటోంది. ఇది నష్టాలలో ఉన్న పరిస్థితిలో ఈ విధంగా 663 మందిని తొలగిస్తే వారి పరిస్థితి ఏమిటి? అంతేకాకుండా ముఖ్యమంత్రి గారు 'రాజీవ్ పల్లెబాట' లో వెడుతూ ఈ అల్పాదాయ వర్గాలకు మేము జీఓ నెం.1114 ప్రకారం ఇళ్లు కట్టిస్తామని, లక్ష ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. అయితే ఈ విధంగా స్వయంగా వారికి అధికారం ఇవ్వకుండా ఈ రోజు జాయింట్ వెంచర్ ప్రకారం హౌసింగ్ బోర్డు అర్బన్ డిపార్టుమెంటుకు ఎందుకు అధికారాలు ఇచ్చారు? అంతే కాకుండా ఈ రోజు హౌసింగ్ బోర్డుకు చెందిన గవర్నమెంటు ల్యాండ్స్, ఎండోమెంటు ల్యాండ్సు, ఇళ్లు కట్టించడానికి ఎక్వయిర్ చేస్తే హౌసింగ్ బోర్డు ఎం.డి . ఈ సంస్థకు సంబంధించిన భూములను అన్నీ అమ్ముకోడానికి ప్రయత్నం చేస్తున్నారా లేదా? దీనికి ప్రభుత్వ ఆమోదం ఉందా?

గవర్నమెంటు ఈ రోజు ఎన్నికల వాగ్దానాలలో ఉద్యోగస్తులకు భద్రత కల్పిస్తామని చెప్పారు. కాంట్రాక్టు లేబరును రెగ్యులర్ చేస్తామని అన్నారు. అటువంటి పరిస్థితులలో ఏదో కమిటీ రికమెండేషన్సు ఉన్నాయని జీఓ తీసి, హౌసింగ్ బోర్డు ఎంప్లాయీస్‌ను 663 మందిని తీసి వేస్తే వారి పరిస్థితి ఏమిటి?

ఉ 10 .10

ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటారా అని మంత్రిగారిని డైరెక్ట్‌గా అడుగుతున్నాను .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ : అధ్యక్షా, హౌసింగ్ బోర్డు గృహనిర్మాణం చేపట్టడానికి ఏర్పడిన సంస్థ . ఈ విషయం సభ్యులకు తెలుసు . దీనికి ఎ ఎఫ్ ఫణిభూషణ్ కంపెనీని నియమించి ప్రభుత్వరంగ సంస్థలలో మార్పు కోసం గానీ అవసరమయిన ఉద్యోగాల సంఖ్య పరిమితం చేయడానికి గానీ ఈ నిర్ణయం తీసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు . గౌరవ సభ్యులు చెప్పిన విషయం మటుకు వాస్తవం . ఎ ఎఫ్ ఫణిభూణ్ కంపెనీని 2001 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ ఉద్యోగస్థుల సంఖ్య, ఆర్థిక పరిస్థితి విషయంలో గానీ, కుదించాలని ఆలోచించింది గత ప్రభుత్వం . ఈ ప్రభుత్వం కాదు . 2001 ఆ కంపెనీని నియమించింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే . కాంగ్రెస్ ప్రభుత్వం కాదు . ఆ కంపెనీ 653 మందిని తీసివేయమని రికమండ్ చేసింది. అది మీ తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం . అయినప్పటికీ కూడా ఈ ప్రభుత్వం ఇంతవరకు ఎవరినీ తొలగించలేదు . వారంతా ఉద్యోగాలలో కొనసాగుతున్నారు . 2001 లో ఈ కంపెనీ 653 మందిని తీసివేయమని రికమండ్ చేయడమే కాకుండా 1999 లో అప్పుడు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం 404 మందిని తీసివేయడం జరిగింది . ఉద్యోగ నియామకాలు కూడా లేకుండా చేయడం జరిగింది . తిరిగి అది సరిపోవడంలేదని 2001 లో నియమించారు . ఈ ప్రభుత్వం ఇంతవరకు ఎ ఎఫ్ ఫణిభూషణ్ రికమండేషన్ ప్రకారం ఎవరినీ తొలగించలేదు . భూముల విషయానికి సంబంధించి వేరే ఫాంలో వస్తే జవాబు చెబుతాను .

శ్రీ పి రంగనాయకులుః అధ్యక్షా, మంత్రిగారు తెలుగుదేశం ప్రభుత్వంలో చేశామని చెప్పారు . The Government has appointed a group of Ministers vide a G.O.Ms.No.235, G.A.D., dated 17.8.2004. అంటే 2004 లో మీ గవర్నమెంట్ వచ్చిన తరువాత కమిటీ ఏర్పాటుచేశారు . అందులో మీ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీ 653 మందిని రిమూవ్ చేయాలని రికమండ్ చేశారు . మీరు ఉద్యోగ భద్రత, లేబర్ కంట్రాక్టులకు వ్యతిరేకం చేస్తామని చెప్పారు . గత ప్రభుత్వంలో జరిగిన విషయం విడిచిపెట్టి మీ గవర్నమెంట్ ఉద్యోగ భద్రత కల్పిస్తారా లేదా ? కంట్రాక్టు లేబర్‌ను రెగ్యులేట్ చేస్తారా లేదా అని మంత్రిగారిని నేరుగా అడుగుతున్నాను .

శ్రీ డి ఎస్ రెడ్యా నాయక్ ః అధ్యక్షా, ఎ ఎఫ్ ఫణిభూషణ్ 653 మంది ఉద్యోగులను తీసివేయమని రికమండ్ చేసిన విషయం వాస్తవం . మీ ప్రభుత్వమే ఆ కంపెనీని నియమించింది . ఆ రిపోర్టు 2004, మేలో వచ్చింది . దీనిపై క్యాబినెట్ సబ్ కమిటీని నియమించడం వాస్తవం . క్యాబినెట్ ఎ ఎఫ్ ఫణిభూషణ్ చెప్పిన విషయం యథాతథంగా ఆమోదించింది . అందులో 166 మంది రెగ్యులర్ ఉద్యోగులు ఇంకా 5 సంవత్సరాలలో రిటైర్ అవుతున్నారు కాబట్టి కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు . ఆమోదించినా ఇంతవరకు వారిని తీసివేయలేదు . అందరూ కొనసాగుతున్నారు . కంపెనీని నియమించింది మీ ప్రభుత్వం, మేము కాదు . మీరు నియమించిన కంపెనీ అందరినీ తొలగించమని చెప్పినా ఆ నిర్ణయం మా ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదు .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కండొలెన్స్ మోషన్ ఉంది . కూర్చోండి . కూర్చోండి . రంగనాయకులు గారూ, గవర్నమెంట్ మీరు అడిగిన సప్లిమెంటరీకి జవాబు చెప్పింది . కూర్చోండి . సింగిల్ సప్లిమెంటరీ ............

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ ః అధ్యక్షా, 2001 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎ ఎఫ్ ఫణిభూషణ్ కంపెనీని నియమించి హౌసింగ్, ఇతర అవసరమైన ఉద్యోగాల సంఖ్య పరిమితం చేయడానికి నియమించారు . ఈ కంపెనీ 2004 లో తమ నివేదికను సమర్పించింది . ఈ నివేదిక ప్రకారం 653 మంది, ఇందులో రెగ్యులర్ 166, వర్క్ చార్జ్‌డ్ 391, ఎన్ఎంఆర్ 96 మిగులు సిబ్బందిగా గుర్తించారు . వారిని రెండు సంవత్సరాలలో తొలగించాలని కంపెనీ సూచించింది . ఈ రాష్ట్రప్రభుత్వం ఆ కంపెనీ ఫైండింగ్స్ అధ్యయనం చేయడానికి సబ్ కమిటీని నియమించింది . గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఆ నివేదికను పరిశీలించి యథాతథంగా ఆమోదించారు . ఇందులో 166 మంది 5 సంవత్సరాలలో రిటైర్ అవుతున్నారు కాబట్టి వారిని కొసాగించాలని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం తీసుకున్నారు . మిగతా ఉద్యోగాలు వర్క్ చార్జ్‌డ్, ఎన్ఎంఆర్ ఉద్యోగాలు మిగులుగా గుర్తించడం జరిగింది . ఇంకా వారిని తొలగించలేదు . ఇంతవరకు ప్రభుత్వం దీనిపై ఏ నిర్ణయం తీసుకోలేదు . వారంతా కొనసాగుతున్నారు . ఇది మీ ప్రభుత్వం చేసిన నిర్వాకం . మీ ప్రభుత్వం వారిని తొలగించాలనే ఉద్దేశ్యంతో చేశారు . మీరు అర్థం చేసుకోకుండా మాట్లాడుతున్నారు .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్, సంతాప తీర్మానం ఉంది . దయచేసి కూర్చోండి . ఇప్పటికి రెండుసార్లు సమాధానం చెప్పారు . వారి స్టాండ్ చెప్పారు . దయచేసి కూర్చోండి . .కూర్చోండి మీరు . సింగిల్ సప్లిమెంటరీ రెండుసార్లు అడిగారు . వారు జవాబు చెప్పారు . I am going on to Condition Motions.

## సంతాప ప్రతిపాదనలు

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సి.పి. తిమ్మారెడ్డి గారి మృతి పట్ల

MR.SPEAKER: This House places on record its deep sense of sorrow at the demise of Sri C.P.Thimma Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly an conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri C.P.Thimma Reddy was a Member of Andhra Pradesh Legislative Assembly from 1957 to 1962 representing Sirvel Assembly Constituency in Kurnool District. He served as a Cooptive Member of Kurnool Zilla Parishad from 1965 to 1970 and M.V.Nagar Samithi President, Allagadda from 1970 to 1977.

He was 90 years. He died on 3rd July, 2003.

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వెన్నా లింగారెడ్డి గారి మృతి పట్ల

This House places on record its deep sense of sorrow at the demise of Sri Venna Linga Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Venna Linga Reddy represented Macherla Assembly Constituency from 1967-1972. He was from an agricultural family and he endeavored for the development of farmers in his Constituency.

He expired on 11th November, 2004. He was 78 years old.

Let us observe two minutes silence as a mark of respect to the departed souls.

(The House then observed silence nem con for two minutes)

MR.SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచబడిన పత్రము

A copy of the amendment to Andhra Pradesh Minor Mineral Concession Rues, 1966 issued in G.O.Ms.No.217, Industries and Commerce (MI) Department, dated 29.9.2004, as required under Section 28(3) of the Mines and Minerals (Development and Regulation) Act, 1957.

ఉ.10.20

## గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

డా. కె.రవిబాబు (శృంగవరపుకోట) : అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు అర్పించే తీర్మానంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రపంచ రాజకీయ వ్యవస్థలో జరిగిన పరిణామాలను కనుక మనం చూసుకుంటూ పోతే, ఆ రోజు నుంచి ఈ రోజుకు ఈ దశకు రావడానికి, రాజకీయ వ్యవస్థ, ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా ఈవాళ పరిణతి చెంది, ప్రజలే ఈ వ్యవస్థలో అంతిమ న్యాయ నిర్ణేతలుగా వున్న దశలో మనం వున్నాము. ప్రపంచ చరిత్రలోనే ఇది చాలా సంతోషించదగ్గ శుభ పరిణామం.

ఈ పరిస్థితులలో, ప్రజాస్వామ్యంలో ప్రజల ఆలోచల మేరకు, ప్రజల ఆశల మేరకు ప్రభుత్వాలను నిర్మించుకుంటున్నాము. ఆ ప్రజలు ప్రతి క్షణమూ మనలను గమనిస్తూనే వున్నారు. మనం ఎన్నుకున్న ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి, మన ఆలోచల మేరకు ప్రవర్తిస్తున్నాయా లేదా అనే ఆలోచనతో ప్రతి క్షణమూ మనల్ని ప్రజలు గమనిస్తూనే వున్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ, 1956లో మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచీ ఇప్పటిదాకా అనేక రకాలైన పరిణామాలు ఈ రాష్ట్రంలో ఏర్పడ్డాయి.

ఈ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచీ ఆనాడు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఈ రాష్ట్రం అనేక రకాలైన ఒడిదుడుకులకు లోనైందని ఈ సందర్భంగా సభ్యులందరికీ గుర్తు చేస్తున్నాను. ఆనాడు వున్న పరిస్థితుల నుంచి నేటి పరిస్థితులకు రావడానికి రాష్ట్రంలో అనేక రకాలైన రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సామాజిక పరిణామాలు ఏర్పడ్డాయనే వాస్తవ విషయాలని గమనించాలని ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ గుర్తు చేస్తున్నాను.

ముఖ్యంగా మన రాష్ట్రంలో 1980-90 కాలంలో ఆర్థిక వృద్ధి రేటు జాతీయ సగటు కంటే అధికంగా వుందన్న విషయాన్ని ఇక్కడ ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను. మానవ వృద్ధి సూచిక విషయంలో, 1991లో ఆంధ్ర ప్రదేశ్ 9వ స్థానంలో వుంటే, అది 2001 నాటికి 10వ స్థానానికి పడిపోయింది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి, దాదాపు 40 సంవత్సరాల పాటు చేసిన సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ మూలంగా, 1990 నాటికి రు.128.44 కోట్ల రెవిన్యూ మిగులును కలిగి, ఆ కాలంలో సేకరించిన రుణాలతోపాటు ఈ మిగులును కూడా ఉపాధి కల్పనా రంగాలలో పెట్టుబడిగా పెట్టడం వల్ల 1994 నాటికి ఆస్తులు, చెల్లింపుల నిష్పత్తి సరిసమానంగా 100 : 100గా వున్న విషయాన్ని కూడా గమనించాలని కోరుతున్నాను.

అట్లాగే గత 10 సంవత్సరాల కాలంలో జి.డి.పి. రేటు గణనీయంగా పడిపోయింది. ఈ మధ్య కాలంలో జి.డి.పి. రేటు విషయానికి సంబంధించి, జాతీయ స్థాయిలో వున్న రేటుకూ, మన రాష్ట్ర స్థాయిలో వున్న రేటుకూ తేడా ఎల్లప్పుడూ పెరుగుతూ వచ్చిన విషయాన్ని కూడా మనం గమనించాలి. రాష్ట్ర ఆర్థిక రంగంలో అస్థిరత్వం వల్ల, అసంబద్ధమైన, ఆర్థిక ప్రతికూల పరిస్థితులు ఏర్పడి, ఆస్తులు, అప్పుల నిష్పత్తి 63 : 100 గా వుండి, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని అందరూ గమనించాలని కోరుతున్నాను. ఈ దుస్థితికి కారణం ఉత్పాదక రంగాలను నిర్లక్ష్యం చేయడమే.

ముఖ్యంగా మన రాష్ట్రంలో 80 శాతం మంది ప్రజలు పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న పరిస్థితులు మనకు తెలుసు. వ్యవసాయాన్ని ప్రధాన జీవనాధారంగా చేసుకుని బ్రతుకుతున్న దశలో, ఆ రంగానికి సంబంధించిన మౌలిక వనరులను కల్పించడంలో గత ప్రభుత్వాలు పూర్తిగా

వైఫల్యం చెందిన విషయాన్ని గుర్తించాలి. ముఖ్యంగా వ్యవసాయ రంగం దేని మీదైతే ఆధారపడి వుందో, ఆ నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడంలో వారు వైఫల్యం చెందడం వల్ల, వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురైంది. రాష్ట్రంలో ఉత్పాదకత కల్పనలో సగటు వార్షిక రేటు 1983-84 కాలంలో 2.4 శాతం వుండగా, అది 1994-2000 మధ్య కాలంలో 1.1 శాతానికి పడిపోయింది. అట్లాగే మహిళలకు సంబంధించిన రాష్ట్రంలో ఉపాధి కల్పన వార్షిక అభివృద్ధి రేటు 1983-84 కాలంలో 2.7 శాతం వుండగా, అది 1999-2000 కాలంలో 0.3 శాతానికి పడిపోయిన విషయాన్ని జాగ్రత్తగా గమనించాలి.

అట్లాగే రాష్ట్రంలో అప్పులు, చెల్లింపుల నిష్పత్తి 1994లో 101 : 100 వుండగా, 2003 నాటికి అది 63 : 100 స్థాయికి పడిపోయిందనే విషయాన్ని జాగ్రత్తగా గమనించాలి. 1984-94 మధ్య కాలంలో వార్షిక వ్యవసాయ అభివృద్ధి రేటు 3.19 శాతం కాగా 1994-2004 మధ్య కాలంలో అది 1.07 శాతానికి పడిపోయింది. ముఖ్యంగా రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న ప్రజలు సుమారుగా 80 శాతం మంది వున్నారు. అందులో కొద్దిగా భూమి కలిగిన వ్యవసాయదారులు గానూ, కౌలుదారులుగానూ, వ్యవసాయ కూలీలుగాను బ్రతుకుతున్న వారు ఎక్కువ మంది వున్నారు. అటువంటి 80 శాతానికి పైగా ప్రజలు ఆధారపడి జీవిస్తున్నటు వంటి వ్యవసాయ రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచాలనే ఆలోచన గత ప్రభుత్వానికి రాకపోవడం చాలా దురదృష్టకరం.

ఆ రంగాన్ని బాగు చేయాలనే ఉద్దేశ్యంతో నీటి పారుదల రంగంపై సంపూర్ణంగా ప్రత్యేకమైన దృష్టిని గత ప్రభుత్వం పెట్టకపోవడం చాలా దురదృష్టకరమైన పరిణామం. అట్లాగే, గత 4 సంవత్సరాల నుంచీ ప్రతికూలమైన ఋతుపవనాల ప్రభావాన్ని చూసాము. నైరుతి రుతుపవనాల కాలంలో 23 శాతం తక్కువగాను, ఈశాన్యఋతు పవనాల కాలంలో 40 శాతం తక్కువగానూ వర్షపాతం వుండడం వల్ల, ఆ ప్రాంతాలలో వున్న సన్న, చిన్న కారు రైతాంగం మీద ఆ ప్రభావం పడుతున్న పరిస్థితిని దృష్టిలో వుంచుకుని, ఈ ప్రభుత్వం మొత్తం 23 జిల్లాలలోని 795 మండలాలను అనావృష్టి మండలాలంగా ప్రకటించింది. ఈ మండలాలలో కరువు నివారణకు సహాయం కోసం ప్రత్యేకంగా రు.254 కోట్లను ఖర్చు పెట్టి ఆ ప్రాంతంలో వున్న పేద ప్రజలకు చేయూతనిచ్చి, ఆ ప్రాంతాలను సమృద్ధిగా అభివృద్ధి చెందించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మనమందరం ఈ ప్రభుత్వాన్ని అభినందించాలి.

ఈ ప్రాంతాలలో వున్న ప్రజానీకానికి సంపూర్ణ ఉపాధి కల్పన పనులను చేపట్టడానికి సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన క్రింద 2.20 కోట్ల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని విడుదల చేయడం తోపాటు దానిని జాతీయ విపత్తు క్రింద గుర్తించి రు.141.4 కోట్ల సహాయాన్ని కూడా అందించడం జరుగుతోంది. ఈ విధంగా రాష్ట్రంలో వున్న అనావృష్టికి గురైన ప్రాంతాలలో వుండే పేద ప్రజానీకాన్ని ఆదుకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ప్యాకేజ్‌లను ఏర్పాటు చేసి, అనేక రంగాలలో కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని కూడా అందరూ గమనించాలని కోరుతున్నాను.

( శ్రీ ఎ.గోవింద నాయక్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

మన రాష్ట్రంలో దాదాపు 362.40 లక్షల ఎకరాల సేద్యం చేయడానికి అనువైన భూమి వుంది. అందులో సాగు చేస్తున్న భూమి ప్రస్తుతం 125.65 లక్షల ఎకరాలు మాత్రమే. ఈ రాష్ట్రంలో వుండే ప్రజానీకాన్ని, వారి పరిస్థితులని దృష్టిలో పెట్టుకోవలసిన నైతిక బాధ్యత ఈ సభ మీద వుంది. ఇది చాలా ఇంపార్టెంట్ అయిన

విషయం. ఉదాహరణకు ఇక్కడ మనం ఏమి చేస్తున్నాము, ఏమి మాట్లాడుతున్నామనే విషయాన్ని ప్రజానీకం ప్రత్యేకంగా గమనిస్తున్నారు. ఈ వాళ రాష్ట్రంలో దాదాపు 2,741 టి.ఎం.సి.ల నీటి వినియోగ సామర్ధ్యం వున్నా, కేవలం మనం 1700 టి.ఎం.సి.ల నీటిని మాత్రమే సద్వినియోగం చేసుకుంటున్నాము, మిగిలిన నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతోంది. గత ప్రభుత్వాలకు ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన రాకపోవడం చాలా దురదృష్టకరమైన సంఘటన.

ఉ.10.30

అందుకు భిన్నంగా ఒక విషయం తమ ముందు ప్రస్తావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా గతంలో ప్రసిద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్‌లో గతంలోఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు విపరీతంగా పెరగడానికి ప్రధాన కారణం వ్యవసాయం. వ్యవసాయం ప్రధానంగా ఉన్న ఈ రాష్ట్రం లో రైతులు అన్ని రంగాలలో వెనకబడిన పరిస్థితి సంపూర్ణంగా గుర్తించాలి. సాగు చేయడానికి అనువైన భూములన్నింటికి సరైన నీరు అందించలేని దౌర్భాగ్య పరిస్థితిలో గత ప్రభుత్వాలు కొనసాగించాయంటే అది సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి ఉంది. అందుకు భిన్నంగా ఈ రోజు రాష్ట్రంలో ప్రజానీకమంతా గమనిస్తున్నారు. ఇక్కడ మనం మాట్లాడే తప్పొప్పులన్నీ ప్రజలు తెలుసుకుంటున్నారు. ఏ మాత్రం అందులో సందేహం లేదు. వ్యవసాయ రంగాన్ని గత ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందన్న విషయం చాలా స్పష్టంగా ప్రజలు గుర్తించారు. దాని వల్ల ఈ రోజు రాష్ట్రంలో ఉన్న గ్రామీణ ఆర్ధిక వ్యవస్థ చిన్నాభిన్నమయింది. దానికి అనుగుణంగా, ఈ రోజు ప్రభుత్వం సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం, ఎత్తిపోతలు మొదలైన పథకాల ద్వారా చిన్నతరహా, పెద్ద తరహా నీటిపారుదల రంగాన్ని గట్టిగా అభివృ ద్ధి చేయాలనే ఆలోచనతో రు.46,000 కోట్ల పెట్టుబడి పెడుతూ, 43 భారీ ప్రాజెక్టులు నిర్మించాలనే బ్రహ్మాండమైన ఆలోచన చేసిన ఈ ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందించాలి.

దీనికిగాను ఒక విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించాలి. ఈనాడు రాష్ట్రంలో ఉన్న సాగు భూమి కాకుండా అదనంగా 65 లక్షల ఎకరాలను సాగులో తీసుకురావడానికి అవకాశం కలుగుతుంది. అంతేకాకుండా, 36 లక్షల ఎకరాలను స్థిరీకరించడానికి అవకాశం కలుగుతుంది. 1 కోటి 2 లక్షల జనాభాకు త్రాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించడానకి బ్రహ్మాండమైన అవకాశం ఉంది. 27,000 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి రాష్ట్రంలో ఉన్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించడానికి అవకాశం వచ్చింది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిని అందుకుగాను మనఃస్ఫూర్తిగా అభినందించవలసిన అవసరం ఉంది.

ఈఆర్థిక సంవత్సరంలో 26,952 కోట్ల వరకూ పనులు అమలుపరచాలని కోరుతూ అందుకు అనుగుణంగా ఈ పనులు సంపూర్ణంగా చేపట్టాలని ఆలోచన చేయడం జరిగింది. ఆ విధంగా ఈ ప్రభుత్వం రైతాంగానికి సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయాలనే దృక్పథంతో ముందుకు పోతోంది. సాగునీటి పనులకు 2003-04 సం వత్సరానికి రు.2,178.92 కోట్లు కేటాయించగా, 2004-05 సంవత్సరంలో రు.4,245.7 కోట్లు అంటే దాదాపు రు.2 కోట్లు పెంచడం జరిగింది. దీని వల్ల రైతాంగం మీద ప్రభుత్వ చిత్తశుద్ధి తేటతెల్లమవుతుంది. సాగునీటి రంగాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంవల్ల ఈ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితి ఏ విధంగా దివాళాకోరుగా మారిందో, అప్పుల ఊబిలో రాష్ట్రం ఉందో తెలిసినదే.

ఆ పరిస్థితి నుండి బయటకు తీసుకురావాలని రాష్ట్రంలో ఉన్న చిన్న, పెద్ద రైతాంగం, రైతు కూలీలు, సంపూర్ణంగా అన్ని రంగాలలో అబివృద్ధి చెందాలంటే ఈ రాష్ట్రంలో ఉన్న భూములను సస్యశ్యామలం చేయాలి.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకోవాలనే బ్రహ్మాండమైన ఆలోచనతో ఉన్న ఈ ప్రభుత్వాన్ని మనఃస్ఫూర్తిగా అభినందించవలసిన అవసరం ఉంది. గతంలో యువతరం అన్ని రంగాలలోనూ నిర్వీర్యమయింది. వారి ఆలోచనలకు పదును పెట్టే పరిస్థితి గతంలో లేదు. కానీ అలా జరగడానికి వీలు లేదు. యువతరాన్ని ఆదుకోవాలి. వారిని సన్మార్గంలో నడిపించి, వారి ఆలోచనకు పదునుపట్టాలి. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మాండమైన ఆలోచనతో రు.321 కోట్లతో లక్ష మంది యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే పద్ధతిలో రాజీవ్ యువశక్తిఅనే బ్రహ్మాండమైన పథకాన్ని ప్రవేశపెట్టింది.

2005-06లో దాదాపు రు.654 కోట్లతో 1,50,000 మంది యువకులను అన్ని రంగాలలో ఆదుకుని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే బ్రహ్మాండమైన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ రోజు ' ఇందిర ప్రభ ' పేరుతో భూ పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఏదైనా కూడా విజయవంతంగా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. 1969 నుండి 2000 సంవత్సరం వరకు రాష్ట్రంలో ఈ పంచిన భూములలో దాదాపు 10 లక్షల ఎకరాలలో ఇప్పటికే 5 లక్షల ఎకరాలకు ఎక్కువగానే మిగిలిన భూమి ఉంది. ఆ మిగిలిన 5 లక్షల ఎకరాలు నిర్వీర్యమయ్యాయి. ఇతరుల చేతుల్లోకి వెళ్లాయి. ఇదంతా కూడా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు పగడ్బందీగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో పేద ప్రజానీకాన్ని, దళితులను, వెనకబడిన ప్రజానీకాన్ని ఆదుకోవాలనే బ్రహత్తరమైన కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసోంది. బ్రహ్మాండంగా ఈ ప్రభుత్వం జనవరి 24వ తేదీ నుండి దాదాపు 1,55,217 ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగింది. ఇది బ్రహ్మాండమైన కార్యక్రమం.

భూమి లేని పేదవారికి భూమి కేటాయించి ఉన్న భూములను సంపూర్ణంగా సస్యశ్యామలం చేసుకోవాలనే బ్రహత్తర కార్యక్రమాన్ని ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. దీనిలో భాగంగానే ఉన్న భూములను కూడా సస్యశ్యామలం చేసుకోవాలి, ఎవరయితే సమాజంలో పేద రైతులు ఉన్నారో వారికి సంబంధించిన భూములను మొత్తం సాగు చేసుకోవడానికి మౌలిక సౌకర్యాలు కల్పించాలనే సదుద్దేశ్యంతో, నాబార్డ్ క్రింద దాదాపు రు.200 కోట్లు ఖర్చు పెట్టి 848 ప్రాజెక్టులను కల్పించడం కోసం ఈ రాష్ట్రంలో ఉన్న భూములన్నింటిని సస్యశ్యామలం చేసే భాగంగా పేద ప్రజలను ఆదుకోవడానికి 'ఇందిర ప్రభ' కార్యక్రమం విజయవంతంగా ముందుకు పోతుందని చాలా స్పష్టంగా లెక్కలు తెలుపుతున్నాయి. 1969 నుండి ఈ పేద ప్రజానీకానికి పంపిణీ చేసిన భూములు, అన్యాక్రాంతమయి సాగు చేసుకోడానికి వీలు లేని భూములు మొత్తం స్థిరీకరించడం, పేద ప్రజానీకానికి ఇచ్చిన భూములు ఇతరుల చేతుల్లోకి పోకుండా ఆ భూముల్లో పండించుకోవడానికి మౌలిక సౌకర్యాలు అన్నీ కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పని చేస్తోంది. ఇది రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే సంఘటనగా గుర్తుచేస్తున్నాను.

( కాంగ్రెస్ పార్టీ వైపు నుండి బల్లలు చరిచారు )

బలహీనవర్గాలకు సంబంధించి గృహనిర్మాణం గడచిన 20 సంవత్సరాల కాలంలో చూసినట్లయితే , ఈ కార్యక్రమం ప్రారంభించినప్పటి నుండి మొత్తం 49.64 లక్షల గృహాలను నిర్మించగా, రాబోయే 5 సంవత్సరాలలోనే ఈ 40 లక్షల ఇళ్లు నిర్మించడానికి ఈ ప్రభుత్వం బృహత్తరమైన పథకం రూపొందించింది. ఇందులో ఏ మాత్రము ఆలోచించాల్సినది లేదు. ఇది గర్వించదగ్గ విషయం. 2004-05 సంవత్సరంలో 2,27,530 గృహాలను పూర్తి చేసుకుంటూ ముందుకు వెళ్లగలము. ఒక్కో గృహం నిర్మించడానికి గ్రామీణ

ప్రాంతంలో రు.22,500 అయితే, దానిని రు.25,000లకు పెంచడం జరిగింది. పట్టణ ప్రాంణాలలో రు.30,000 యూనిట్ కాస్ట్ ఉంటే, దానిని రు.40,000లకు పెంచడం జరిగింది.
ఉ.10.40

అలాగే, ఈ కార్యక్రమంలో పెట్టుకొన్న వార్షిక ఆదాయాలను పెంచడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో రూ.13వేల నుండి 20 వేల వరకు, పట్టణ ప్రాంతాల్లో రూ.20వేల నుండి రూ. 28 వేలకు పెంచడం జరిగింది. భూమి కొనుగోలు విషయంలో రెండు వేల రూపాయలను ఉచితంగా ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలియజేస్తున్నాను.

గత 20 సంవత్సరాల కాలంలో 49లక్షల64వేల ఇళ్లను ప్రభుత్వం నిర్మించి ఇస్తే, ఈ ప్రభుత్వం 40లక్షల గృహాలను నిర్మిమించి ఇవ్వడమన్నది రాష్ట్ర చరిత్రలో మరో అధ్యాయంగా మిగిలి పోతుందని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో పొడవైన కోస్తా తీరం ఉంది. దాని వెంబడి మత్స్యకార కుటుంబాలు నివశిస్తున్నాయి. వీరు అనేక రకాలైన ఆటుపోట్లకు గురౌతున్నారు. వీరు అత్యంత బాధాకరమైన పేదరికాన్ని అనుభవిస్తున్నారు. వీరిని ఆదుకోని, అండగా ఉండడానికి ప్రభుత్వం అనేక రకాలైన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. వీరికి గృహాలు నిర్మించి ఇవ్వాలన్న సంకల్పంతో, రూ. 25 వేల యునిట్ వ్యయంతో 40వేల ఇళ్లను నిర్మించే ఆలోచనను ప్రభుత్వం చేసిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేద వారిని ఆదుకోడానికి 'రాజీవ్ గృహ నిర్మాణ' కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఏ ప్రజానీకాన్నైనా, ఏ సమాజాన్నైనా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలంటే ముఖ్యమైంది అక్షరాశ్యత అనే విషయాన్ని ఈ ప్రభుత్వం గుర్తించింది. దీనికి అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేకమైన పథకాలను అమలు చేస్తున్నది. అందరికీ చదువు నేర్పించాలన్న ప్రాథమిక లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్య కార్పోరేటు రంగానికే పరిమితమైన విషయం అందరికీ తెలిసిందే. రాజ్యాంగం నిర్ధేశించిన ప్రాథమిక హక్కు ద్వారా ఉచిత ప్రాథమిక విద్యను అందించాలన్న ఉద్ధేశ్యంతో ఆరు నుండి 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లల గురించి అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాలలకు వెళ్లని, కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తించి, వారు పాఠశాలలకు వెళ్లి చదువుకొనే విధంగా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. బాల కార్మికులను గుర్తించి, వీరికి సబంధించిన ఒక ప్రాజెక్టును 2004 నవంబరు 28వ తేదీన ప్రారంభించడం జరిగింది. సంపూర్ణ అక్షరాశ్యతను సాధించినప్పుడే, సంపూర్ణమైన అభివృద్ధి చెందుతుందని మనందరకు తెలుసు. అక్షరాశ్యత శాతం పెంచడంలో రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. సగటున రాష్ట్రంలో ఉన్న అక్షరాశ్యత 60.11 శాతం. దీనిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వయోజన అక్షరాశ్యతను పెంచే ఉద్ధేశ్యంతో రాష్ట్రంలో అక్టోబర్ 2న 'అక్షర భారతి' కార్యక్రమాన్ని రూపొందించిందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో 246 బాపుజీ విద్యాకేంద్రాలను నెలకొల్పి, వీటిద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించి, సంపూర్ణ అక్షరాశ్యులుగా చేసే విధాన ప్రక్రియలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

రాష్ట్ర జనాభాలో సగం వరకు ఉన్న మహిళలను సంపూర్ణ అక్షరాశ్యులుగా చేయడానికి 2004-05వ సంవత్సరంలో బాలికల కోసం, వెనుకబడినవ ప్రాంతాల బాలబాలికల కోసం 94 పాఠశాలలను నెలకొల్పడం సంతోషకరమైన విషయమని తెలియజేస్తున్నాను. ఇంటర్మీడియట్ విద్య విషయానికి వస్తే, 2004-05 సంవత్సరంలో కళాశాలలు లేని మండలాల్లో 28 కొత్త జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడం మంచి

పరిణామం అని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న పేద ప్రజానీకానికి, వెనుకబడిన ప్రాంతాల బాల బాలికలు చదువుకొనే విధంగాను, బయటి ప్రపంచ పరిజ్ఞానాన్ని నేర్చుకొనే విధంగా అనేక కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. 2004-05వ సంవత్సరంలో 15 ప్రొఫెషనల్ జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ఏర్పాటు చేయడం జరిగింది. 13 పోస్టు గ్రాడ్యుయేట్ కాలేజీలను, 15 డిగ్రీ కాలేజీలను ప్రారంభించడం జరిగింది.

గత 15 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పెంచి పోషించింది. ఇది చాలా జాగ్రత్తగా గమనించాల్సిన విషయం. గత ప్రభుత్వం అన్ని రంగాల్లో ఉద్యోగులను నియమించకుండా, కేవలం కాంట్రాక్ట్ బేసిస్‌పై నియమించి ప్రైవేటీకరణ వైపు మార్గాన్ని సిద్ధం చేసింది. రూలాఫ్ రిజర్వేషన్‌ని కూడా సక్రమంగా యింప్లిమెంట్ చేయకుండా రాష్ట్రంలో ఉన్న యువత యొక్క ఆగ్రహానికి గురైన విషయం మీకుదరకు గుర్తుచేస్తున్నాను. వేలాది ఉద్యోగాలను కాంట్రాక్ట్ బేసిస్‌పై నియమించి, ప్రైవేటీకరణ చేయాలన్న వారి ఉద్ధేశ్యాన్ని రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు, యువత, గుర్తించి సరైన సమయంలో సరైన గుణపాఠాన్ని ఆనాటి ప్రభుత్వంకి నేర్పారని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్న విషయాన్ని ప్రజలు గుర్తించి నిరాశ నిస్పృహలకు గురైయ్యారు. బ్రహ్మాండమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు తగిన నిర్ణయాన్ని తీసుకొని తీర్పు ఇచ్చారని తెలియజేస్తున్నాను. ప్రస్తుత ప్రభుత్వం, నిరాశ, నిస్పృహలో ఉన్న యువకులకు చేయూత నివ్వడానికి గాను అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, 2504 ఉద్యోగాల భర్తీకి ప్రకటనను విడుదల చేసింది. సాధ్యమైనంత త్వరలో పోస్టులను భర్తీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నదని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులను, లెక్చరర్ పోస్టులను వీలైనంత త్వరలో భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తోందని తెలియజేస్తున్నాను. యువతరాన్ని ఆదుకోవాలని, యువశక్తి నిర్వీర్యం కాకుండా, వారి ఆలోచనలకు పదునుపెట్టి, సక్రమమైన రీతిలో నడిపించే బాధ్యతను ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వరంగంలో ఉన్న అన్ని ఉద్యోగాలను నిరుద్యోగులతో భర్తీ చేయాలన్న బ్రహ్మాండమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోతోందని తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వం యూజర్ ఛార్జీల పేరుతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలను వసూలు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే యూజర్ ఛార్జీలను రద్దు చేసింది. రూ.472.50లక్షల ను ప్రభుత్వం ఆసుపత్రులకు గ్రాంటుగా విడుదల చేసిందని గుర్తు చేస్తున్నాను. దీనిని సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రోగాలబారిన పడ్డ పేద ప్రజానీకానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందజేస్తోంది. ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగుల నుండి, ఒక్క రూపాయి కూడా ఫీజు రూపంలో వసూలు చేయరాదని ప్రభుత్వం నిర్ణయం తీసుకొందని తెలియజేస్తున్నాను.

ఉ.10.50

దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం మొత్తం చాలా సంతోషంగా ఈ కార్యక్రమం దిగ్విజయం చేసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేగాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి పేద ప్రజానీకానికి సంబంధించిన పిల్లలు అనేక మంది , వేలాది మంది గుండె జబ్బుల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ విధంగా గుండె జబ్బుల బారిన పడిన వారిని మనం రక్షించాలి. వారిని ఆదుకోవాలి. వారికి ఆర్థిక సహాయం అందించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టాలన్న ఉద్దేశ్యంతో దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పరంగా వైద్య శిబిరాలను నిర్వహించి 5, 500 మంది చిన్నారులను గుర్తించడం

జరిగింది. అందులో 590 మందికి ఉచిత గుండె చికిత్సలు కూడా చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మిగిలిన గుండెజబ్బుల బారిన పడిన పిల్లలందరికీ కూడా ఉచితంగా మందులు ఇచ్చి వారిని సంరక్షించాలి. భావి భారత పౌరులను సంరక్షించుకోవాలన్న ఆలోచనతో ఈ రోజు ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని తెలియజేస్తున్నాను.

ఇక సంక్షేమం విషయానికి వచ్చినట్లయితే గత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల పేరిట వేలాది కోట్ల రూపాయలను ఏ విధంగా దుర్వినియోగం చేసిందో ఈ సభ ద్వారా అందరికీ తెలియ జేయవలసిన బాధ్యత మనకు ఉంది. గత 10 సంవత్సరాలలో షెడ్యూల్డు కులాలకు సంబంధించి ప్రభుత్వం ం 1997-98 వ సంవత్సరపు బడ్జెట్‌లో రూ. 426.11 కోట్లు కేటాయిస్తే ఖర్చు పెట్టింది కేవలం రూ. 318.55 కోట్లు మాత్రమేనని మనం గమనించాలి. అలాగే 1998-99 సంవత్సరంలో ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది రూ. 442.63 కోట్లు అయితే ఖర్చు చేసింది కేవలం రూ. 435.82 మాత్రమేనని కూడా ఈ సందర్భంగా మనం గమనించాలి. అలాగే 1999-2000 సంవత్సరంలో రూ. 471.11 కోట్లను ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయిస్తే ఖర్చు చేసింది రూ. 364.09 కోట్లు మాత్రమే . అలాగే 2000-01 సంవత్సరంలో బడ్జెటులో రూ. 532 కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది కేవలం రూ. 474.88 కోట్లు మాత్రమే . అదే విధంగా 2001-02 సంవత్సరంలో బడ్జెట్‌లో రూ. 645.58 కోట్లు కేటాయిస్తే ఖర్చు పెట్టింది రూ. 402 కోట్లు మాత్రమేనని మనం గుర్తించావలసి ఉందని కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

షెడ్యూల్డు కులాలకు సంబంధించిన స్పెషల్ కాంపొనెంట్ ఫండును ఏర్పాటు చేయడం జరిగింది. దానిని పేద ప్రజానీకానికి, షెడ్యూల్డు కులాలు, గిరిజన ప్రజానీకానికి ఇవ్వాల్సి ఉంది. ఆ ప్రజానీకం అంతా అత్యంత దయనీయమైన పరిస్థితిలో తినడానికి ఒక పూట తిండి కూడా లేకుండా, కట్టుకునేందుకు బట్ట లేని స్థితిలో, నివశించేందుకు గూడు లేని దౌర్భాగ్యమైన పరిస్థితిలో ఉంది. అటువంటి వారిని ఆదుకునేందుకుగాను ఈ స్పెషల్ కాంపొనెంట్ పండు ఏర్పాటు చేసి దానిని బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అయినప్పటికి ఆ బడ్జెటును వారికి చెందకుండా ఘోరమైన మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే చెందిందని , దానిని మనం గుర్తించాలని తెలియజేస్తున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

దయచేసి వినండి. సభ్యులంతా వినాలి. నేను చెబుతున్నది వాస్తవాలు. గణాంక వివరాలు మాత్రమే. నా సొంతగా చెబుతున్నది కాదు. నేను గణాంక వివరాలనే చెబుతున్నాను. ప్రభుత్వం సంక్షేమం పేరుతో బడ్జెటులో కేటాయించిన డబ్బును పేద ప్రజానీకానికి చెందకుండా దోపిడీ చేసింది. పేద ప్రజానీకాన్ని నిర్లక్ష్యం చేసిందని ఈ గణాంక వివరాలు చెబుతున్నాయి. 1997-98 వ సంవత్సరంలో రూ. 339.02 కోట్ల బడ్జెట్‌లో కేటాయించబడితే, వారు రూ. 213.09 కోట్లను మాత్రమే ఖర్చు పెట్టారు. 1998-99 వ సంవత్సరంలో రూ. 532.61 కోట్లను కేటాయిస్తే, 510.82 కోట్లను ఖర్చు చేశారని తెలియజేస్తున్నాను. 1999-2000 సంవత్సరంలో రూ. 545.21 కోట్లు కేటాయిస్తే రూ. 189.43 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. 2000-01 సంవత్సరంలో రూ. 344.38 కోట్లు కేటాయిస్తే ఖర్చు పెట్టింది రూ. 106.12 కోట్లు మాత్రమే. అలాగే 2001-02 సంవత్సరంలో కేటాయించిన మొత్తం రూ. 424.52 కోట్లు ఐతే ఖర్చు పెట్టింది రూ. 200 కోట్లు మాత్రమే. ఈ విధంగా ప్రజానీకాన్ని అన్ని రకాలుగా దోపిడీ చేసి, కేవలం అంకెల గారడీతో ప్రజానీకాన్ని

మభ్యపెట్టాలని గత ప్రభుత్వం చేసింది. దానిని ప్రజలు గుర్తించారు. అందుచేత వారిని ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారని తెలియజేస్తున్నాను.

అలాగే మరొక ముఖ్యమైన విషయం ఈ రాష్ట్రంలో షెడ్యూల్డు తరగతులకు సంబంధించిన ప్రజానీకం దాదాపు 60 లక్షల మంది ఉన్నారు. వారిని అన్ని రంగాలలో కూడా గత ప్రభుత్వం వివక్షతకు గురి చేసి దారుణంగా అన్యాయం చేశారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వారికై గత ప్రభుత్వంలో కేటాయించిన బడ్జెట్‌లో కూడా కనీసం 30 శాతం బడ్జెటును వేరే దారికి మళ్లించారన్న విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. 1995 -96 సంవత్సరంలో రూ. 170.82 కోట్లు కేటాయిస్తే రూ. 139.79 కోట్లను మాత్రమే ఖర్చు పెట్టారు. అలాగే 1996-97 సంవత్సరంలో రూ. 190.09 కోట్లు కేటాయిస్తే ఖర్చు పెట్టింది రూ. 163.41 కోట్లు ఖర్చు పెట్టారు. 1997-98 సవత్సరంలో కేటాయించింది రూ. 233.34 కోట్లు . ఖర్చు పెట్టింది రూ. 207.41 కోట్లు మాత్రమే నని తెలియజేస్తున్నాను. 1998-99 సంవత్సరంలో రూ. 240.97 కోట్లు ఖర్చు పెట్టారు. కేటాయించింది రూ. 248.12 కోట్లని తెలియజేస్తున్నాను. అలాగే 1999-00 సంవత్సరంలో రూ. 274.79 కోట్లు కేటాయిస్తే, ఖర్చు రూ. 189 కోట్లు మాత్రమే చేశారు. 2000-01 సంవత్సరంలో రూ. 412.70 కోట్లు కేటాయిస్తే ఖర్చు చేసింది కేవలం రూ. 292.88 మాత్రమేనని తెలియజేస్తున్నాను . ఇది ఇంత క్లియర్‌గా ఉంది. ఇంత క్లియర్‌గా వారు ఈ ప్రజానీకాన్ని మోసం చేశారు. ప్రజానీకాన్ని మోసం చేసినటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం రూ. 4,700 కోట్లు . దానిని గత ప్రభుత్వం వారు ప్రక్కదారికి మళ్లించారు. ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని ఎవరూ మాటలతో మభ్య పెట్టలేరు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరూ కూడా ఎవరినీ మాటలతో మభ్యపెట్టలేరు. దానికి అంతిమ తీర్పు ఇచ్చేది ప్రజానీకమే. అందువల్ల ఆ ప్రభుత్వం యొక్క తీరును గుర్తించిన ప్రజానీకం వారిని ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచింది.

ఈనాడు , నేటి ఈ ప్రభుత్వం ఈ ప్రజానీకాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవాలని, అణగారిని ప్రజానీకాన్ని ముందుకు తీసుకు పోవాలని, సమాజంలో ఉన్న నిరక్షరాస్యులైన ప్రజానీకాన్ని అక్షరాస్యులుగా చేయాలన్న ఉద్దేశ్యంతో ఉంది. అందువల్ల వందలాది పాఠశాలలు ప్రారంభించాలన్న ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నది. అందుకుగాను వారికి సంబంధించిన ఒక స్పెషల్ కాంపొనెంట్ ఫండును ఏర్పాటు చేసింది. ఎవరయితే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారో వారిని ఆదుకునే సదుద్దేశ్యంతో ముందుకు వెళుతున్నదన్న విషయాన్ని తమద్వారా గుర్తు చేస్తున్నాను.

రాష్ట్రంలోని గిరిజన ప్రజానీకం యొక్క సంక్షేమం కొరకు ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేసి వారందరిని ముందుకు తీసుకు వెళ్లాలన్న బ్రహ్మాండమైన సదుద్దేశ్యంతో , ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. 2003-04 సంవత్సరంలో
ఎస్.సి, ఎస్.టి ప్రజానీకానికి రూ. 1631 కోట్లు కేటాయిస్తే, 2004-05 సంవత్సరంలో రూ. 1860 కేటాయించి ప్రత్యేకంగా కేంటాయించినటువంటి బడ్జెట్‌ను ప్రభుత్వం సంపూర్ణంగా ఉపయోగించింది. రాష్ట్రంలోని ప్రజానీకాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపించాలన్నదే ఈ ప్రభుత్వ ధ్యేయం . దళిత , గిరిజన వాడలలో ఆ ప్రజానీకానికి త్రాగడానికి మంచి నీరు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ఆ విధంగా వారు ఇబ్బందులు పడటానికి వీలులేదన్న ఉద్దేశ్యంతో , అన్ని గ్రామాలకు, అన్ని గూడేలకు మంచి నీటి వసతి కల్పించాలన్న ఆలోచనలతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతున్నది. ఏజెన్సీ ప్రజానీకాన్ని ఆదుకోవడం

కొరకు కోట్లాది రూపాయలను ఖర్చు పెట్టి చెక్ డ్యామ్స్ ఏర్పాటు చేసి , ఆ ప్రాంతాల భూమిని, కొండ ప్రాంత భూమిని సస్యశ్యామలం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో జనాభా సగ భాగం వెనుకబడిన ప్రజానీకం , వెనుకబడిన తరగతుల వారున్నారు. వారిని ఆదుకోవాలన్న సదుద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. ముఖ్యంగా ఈ ప్రజలను అన్ని రంగాలలోను చైతన్యవరచాలంటే సంపూర్ణమైన విద్యావకాశాలు వారికి కల్పించాలి. మంచి శిక్షణా కార్యక్రమాలను వారికి ఏర్పాటు చేయాలి.

ఉ.11.00

అధ్యక్షా, అన్ని రంగాలలో ఉపాధి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశ్యంతో దాదాపు 1,72,826 మంది హాస్టల్ విద్యార్థులను, స్కూల్సులో ఉన్న 11,304 మంది విద్యార్థులకు, స్కాలర్షిప్పు పొందుతున్న 3 లక్షల 20 వేల మంది విద్యార్థులు అన్ని రంగాలలో చైతన్యం చేయాలనే ప్రత్యేకమైన ప్యాకేజితోటిఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఎక్కువ స్థాయిలో మైనారిటీస్ ఉన్నారు. మైనారిటీస్లో పేదరికంలో మగ్గిపోతున్న ప్రజానీకాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతోటి వారికి 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశ్యం తో ప్రభుత్వం కట్టు బడి ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. వారికి సంబంధించిన వక్ఫ్బోర్డు ఆస్థులను పరిరక్షించాలని ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం కట్టుబడి వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దాదాపు జనాభాలో సగభాగం వున్న మహిళా లోకాన్ని ఆదుకోవాలని గతంలో ప్రభుత్వం చెప్పిన మాయమాటలకు మోసపోయి మహిళా శక్తిని నిర్వీర్యం చేసిన ఘనత గత ప్రభుత్వానికి దక్కుతుంది. మాటలు కాకుండా మహిళా శక్తిని ఆదుకోవాలని మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకొని వెళ్లాలని సదుద్దేశ్యంతోటి బ్రహ్మాండమైన కార్యక్రమాలకు రూపకల్పన చేసినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. వీరి సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధతో స్వయం సహాయక బృందాలకు పరపతి సౌకర్యాలను పావలా వడ్డీకే రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకొని వెళుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వం అనేక కార్యక్రమాల పేరిట ప్రజానీకాన్ని ఏ విధంగా మోసం చేసిందో సభ దృష్టికి తీసుకురావలసిన బాధ్యత నా మీద వున్నది. అలాగే ఈ ప్రభుత్వం అనేక రంగాలలో ప్రజానీకాన్ని ఏ విధంగా ముందుకు తీసుకొని వెళ్లాలనే కార్యక్రమాలను రూపకల్పన చేసిందో కూడా ఈ సభ దృ ష్టికి తీసుకురావలసిన నైతిక బాధ్యత వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో అధికంగా ఉన్న మహిళా శక్తి నిర్వీర్యం కావడానికి వీలులేదు. ఈ రాష్ట్రంలో ఉన్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళా శక్తి కూడా ఒక బ్రహ్మాండమైన శక్తిగా పనిచేయాలనే ఉద్దేశ్యంతోటి ఈ సంవత్సరం దాదాపు మూడు లక్షల సహాయక బృ ందాలకి ఈ సౌకర్యాన్ని వినియోగించడం కూడా జరుగుతుందని ఈ సందర్భంగా మనివిచేస్తున్నాను. దానికి అనుగుణంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి మండలానికి కోటి రూపాయలు చొప్పున వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుంది అంటే ఈప్రభుత్వానికి మహిళా సంక్షేమం పట్ల ఎంతో చిత్త శుద్ధితో పనిచేస్తున్న విషయాన్ని మనస్ఫూర్తిగా అభినందించవలసిన అవసరం వున్నది. బాలికా శిశుసంరక్షణ పథకాన్ని మరింత పటిష్టం చేసేందుకు 12 పట్టణ ఐసిడిఎస్ ప్రాజెక్టులను ప్రారంభిస్తూ దాదాపు 2,385 అంగన్వాడీ కేంద్రాల ద్వారా దాదాపు 1,38,330 మంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చడం జరుగుతుంది. మహిళలే కాదు ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజానీకాన్ని బాలబాలికలను కూడా ఆదుకొనితీరాలి అది మన కర్తవ్యం

అనే ఉద్దేశ్యంతోటి ఇంత బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకొని వెళ్లడం చాలా సంతోషించతగ్గ పరిణామంగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దురదృష్టవశాత్తు వికలాంగులుగా జన్మించినటువంటి వాళ్లను ఆదుకోవాలనే సదుదేశ్యంతో టి బ్రహ్మాండమైన కార్యక్రమాలు కూడా వారికి ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు అన్ని ప్రభుత్వ రంగాలలో ఇప్పటికే గుర్తించినటువంటి 2 వేల పోస్టులు భర్తీ చేసే ప్రక్రియలో దాదాపు 1617 పోస్టులను ఆల్‌రెడీ భర్తీ చేయడం జరిగింది. గతంలో కేవలం 50 వేల పెన్షన్సును మాత్రమే వికలాంగులకు ఇచ్చే వారని అలాంటి ఈ ప్రజానీకానికి ఆదుకోవాలని అదనంగా మరో లక్ష పెన్షన్సు వీరికి అందించాలని సదుద్దేశ్యంతోటి ఉన్న ఈ ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వికలాంగులకు సంబంధించిన బడ్జెటును దాదాపు 7 కోట్ల 55 లక్షల రూపాయలు ఖర్చు చేయడానికి సన్నహాలు చేసినటువంటి ఈ ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చాలా చక్కని వాగ్దానాలు రాష్ట్ర ప్రజానీకానికి చేసింది. ప్రతి వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకొన్నటువంటి ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారైన రాజశేఖరరెడ్డిగారికే దక్కుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇందులో ఉచిత విద్యుత్ ఒకటి. ప్రతిపక్షాలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ వారు దీనిని ఒక భూతద్దంలో ప్రజానీకానికి చూపించే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రజానీకం కూడా దీనిని సమర్ధించే ఆలోచనలో లేరని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచి రాష్ట్రంలో ఉన్న రైతాంగం మొత్తానికి కూడా ఉచిత విద్యుత్ అందించేటటువంటి కార్యక్రమం మనందరికి తెలిసిందే. రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం మొత్తానికి కూడా ఉచిత విద్యుత్ అందిస్తే ఇది సరైన విధానమేనా కార్పొరేట్ రంగంలో వందలవందల ఎకరాల్ని సేద్యం చేసే రైతాంగం ఉన్నారు, కోట్ల రూపాయలు ఇన్‌కం ట్యాక్స్ కట్టే రైతాంగం ఉన్నా రు. మూడు విద్యుత్ కనక్షన్సు పైన 30 కనక్షన్సు తీసుకొని వ్యవసాయానికి ఉచిత విద్యుత్ తీసుకొనే రైతాంగం కూడా ఈ రాష్ట్రంలో ఉన్నారు. ఇది మనం సీరియస్‌గా చర్చించ వలసిన అవసరం కాబట్టి 10 నిముషాలు టైము ఇవ్వమని నేను మిమ్ములను కోరుతున్నాను. మన రాష్ట్రంలో ఉన్న పేదరైతాంగానికి ఉచిత విద్యుత్ అందించే ఈ కార్యక్రమం కోట్ల రూపాయలు ఇన్‌కం ట్యాక్సి కట్టే వారికి కూడా ఉచిత విద్యుత్ ఇస్తే ఇది సరైన విధానమేనా అని ఈ రాష్ట్రంలో ఉన్న మేధావులు, పండితులు, ప్రజానీకం ప్రశ్నించే పరిస్థితి ఇవాళ వచ్చింది. ప్రజానీకం నుంచి వచ్చిన అనేక రకాలైన సూచనలు, సలహాలు ఇవాళ ప్రభుత్వం స్వీకరించింది. సమాజంలో నిజమైన అర్హులైన పేద ప్రజానీకం,. కేవలం భూమిని ఆధారం చేసుకొని బ్రతుకు జీవనం కొనసాగించే పేద రైతాంగానికి మాత్రమే ఉచిత విద్యుత్ అందించవలసిందని ప్రజానీకం నుంచి వచ్చిన సలహాలు సూచనల మేరకు ప్రభుత్వం ఒక ప్రత్యేక మైన విధానాన్ని ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. దీనివల్ల ఇవాళ రాష్ట్రంలో ఇప్పటి దాకా ఎవరు అయితే ఉచిత విద్యుత్ పొందుతున్నారో, ఈ కార్పోరేట్ రైతులు, ఇన్‌కం ట్యాక్సి కట్టే రైతులు, మెట్ట ప్రాంతాలలో 2 1/2ఎకరాలు పైగా రైతులు వీరు కేవలం 10 శాతం మాత్రమే ప్రక్కకు వెళుతున్నారు. 40 శాతం ప్రజానీకం కూడా ఉచిత విద్యుత్ పొందుతున్న వంటి రైతాంగం అందరు కూడా ఇందులో ప్రయోజనం పొందుతారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దీనిలో రాష్ట్ర ప్రజానీకానికి ఒక క్లారిటి రావలసిన అవసరం వుంది. రాష్ట్ర ప్రజానీకానికి నుంచి వచ్చిన సూచనల మేరకు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం కూడా జరిగింది. కార్పొరేటు రంగంలో ఇన్‌కం ట్యాక్సి రంగంలో వారు అందరు కూడా ఈ కనక్షన్సు ద్వారా దాదాపు 46,994 మంది ఉచిత విద్యుత్ పొందుతున్నారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అలాగే 2 1/2 ఎకరాలు పైగా మెట్ట భూములు కల్గిన రైతాంగం 3 కనక్షన్సు పైగా ఉన్న రైతాంగం దాదాపు 12,07,775 మంది ఉన్నారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఉ.11.10

అదేవిధంగా మెట్టప్రాంతాల్లో 3 కనెక్షన్స్‌కంటే ఎక్కువ కనెక్షన్స్ ఉన్నవారు దాదాపు 55,512 మంది ఉన్నారు. మొత్తం 2,30,251 మంది. ఇప్పటివరకు ఉన్నటువంటి కనెక్షన్స్‌లో కేవలం 10% మాత్రమే ప్రక్కకు వెళుతున్నాయి. సమాజంలో ఉన్నటువంటి పేద రైతాంగం, రెండున్నర ఎకరాలలోపు ఉన్న రైతాంగం 90% వరకు ఉన్నది. అటువంటి రైతాంగానికి ఉచిత విద్యుత్ అందచేయటంద్వారా మేలుచేయాలనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లటం జరిగింది. ప్రభుత్వం ఎటువంటి సబ్సిడి కార్యక్రమం ఏర్పాటుచేసినా అది సమాజంలో ఉన్నటువంటి పేద రైతాంగానికి, పేద ప్రజానీకానికి అందాలనే నిశ్చయంతో చేయటం జరుగుతోంది. ఇన్‌కమ్‌టాక్స్ కట్టే రైతాంగానికి, వ్యక్తులకు, కార్పొరేట్‌రంగంలో వ్యవసాయం చేసుకుంటున్నవారికి అందటంవల్ల రాష్ట్ర గ్రామీణప్రాంతాల ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉన్నది. దీనిద్వారా వచ్చే ఆదాయం కొంతవరకు పేద ప్రజానీకానికి, పేద రైతాంగానికి ఖర్చుచేయాలనే సదుద్దేశ్యంతో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. మరొక్క రెండు విషయాలు చెప్పి ముగిస్తాను.

రాష్ట్రంలో శాంతిభద్రతలు ప్రధానమైన విషయం. దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేపట్టని బ్రహ్మాండమైన చొరవను గౌరవనీయులైన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు చూపించారు. గత ప్రభుత్వం నక్సలైట్స్ సమస్యను కేవలం శాంతిభద్రతల సమస్యగానేచూసి అనేక రకాలైన వివాదాలను ముందుకుతీసుకువచ్చి రాష్ట్రంలో ప్రజానీకాన్ని ఆలోచించే పరిస్థితికి తీసుకెళ్లారు. కాని దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న పేద ప్రజానీకం ముందుకువెళ్లాలి, రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకెళ్లాలి, రాష్ట్ర ప్రజానీకం సుఖసంతోషాలతో, శాంతిసౌఖ్యాలతో జీవితాన్ని కొనసాగించాలి, రాష్ట్రం ఎటువంటి ఒడుదుడుకులకు లోనవ్వటానికి వీలులేదనే సదుద్దేశ్యంతో, దేశ చరిత్రలో నక్సలైట్స్‌తో ఏ రాష్ట్రం చర్చలు జరపకపోయినప్పటికీ ఆ దిశలో ఒక బ్రహ్మాండమైన కార్యక్రమానికి రూపకల్పనచేసిన మన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారికి ధన్యవాదాలు. ఖచ్చితంగా ఇది పురోగమనంలోకి వెళుతుందనే ఆశాభావాన్ని నేను వ్యక్తంచేస్తున్నాను. పేదరికాన్ని పోగొట్టాలి, నిరక్షరాస్యులైన ప్రజానీకాన్ని అక్షరాస్యులుగా చేయాలనే మహత్తరమైన ఆశయాలతో కార్యక్రమాలకు రూపకల్పన చేసుకుంటూ ముందుకువెళుతున్న పరిస్థితులను మరొక్కమారు గుర్తుచేస్తున్నాను.

ఒక విషయం చాలా స్పష్టంగా మనవిచేస్తున్నాను. పరిటాల రవిగారి హత్య జరిగినప్పుడు రాష్ట్రంలో జరిగిన దురదృష్టకర పరిణామాలు గమనించాలి. ఒక వ్యక్తిగా ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను ప్రక్కనపెడితే శాసనసభ్యుడిని, రాష్ట్రంలోని ఒక పౌరుడిని హత్యచేయటం దురదృష్టకర పరిణామం. అటువంటి పరిణామాలు జరగకూడదనే మనందరి ఉద్దేశ్యం. ఆ సందర్భంగా తెలుగుదేశంపార్టీ నాయకులు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి శాంతిభద్రతలను ఏవిధంగానైనా చిన్నాభిన్నం చేయాలనే ఉద్దేశ్యంతో దాదాపు రూ.20 కోట్ల ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించిన విషయాన్ని ఈ రాష్ట్ర ప్రజానీకం ఎప్పుడూ మరచిపోదు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి ప్రభుత్వాన్ని, ప్రజలను జాగ్రత్తగా సరైన మార్గంలో పెట్టటానికి మంచి ఆలోచనలతో సలహాలు ఇవ్వవలసిన ప్రతిపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా ఈ రాష్ట్రంలో రూ.20 కోట్ల ఆస్తుల దుర్వినియోగానికి ప్రత్యక్షంగా కారణమయ్యారంటే దీనిపై ఈ రాష్ట్ర ప్రజానీకం జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. రెండు, మూడు విషయాలు చెప్పి నాయొక్క ప్రసంగాన్ని ముగిస్తాను.

ఎన్నో ఆశలతో, అచంచలమైన విశ్వాసంతో కాంగ్రెస్‌పార్టీకి ఈ రాష్ట్ర ప్రజలు అధికారం ఇచ్చారు. పేదవారిని, యువతరాన్ని, నిరుద్యోగులను ఆదుకుంటుందనే సదుద్దేశ్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవటం జరిగింది. దీనికి ప్రత్యక్ష ంగాను, పరోక్షంగాను ఉద్యోగులు, నిరుద్యోగులు, మేధావులు

మొదలగువారు కారణభూతులయ్యారు. ఇప్పటికే ప్రభుత్వం వేలాది ఉద్యోగాలను గుర్తించింది. ప్రభుత్వంపరంగా తీసుకోవలసిన అన్ని చర్యలను తీసుకుంటోంది. వేలాది బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు ఈ రాష్ట్రంలో ఇంకా ఖాళీగానే ఉన్నాయి. ప్రభుత్వరంగసంస్థలు ప్రభుత్వానికి సరైన సమాచారం ఇవ్వటంలేదు. రాష్ట్ర స్థాయిలో, జిల్లాస్థాయిలో ఉన్న అధికారులు సక్రమమైన మార్గంలో నడవకుండా ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్న ప్రమాదకరమైన పరిస్థితిని మనం గుర్తించాలని తెలియచేస్తున్నాను. గత 10, 15 సంవత్సరాలనుండి భర్తీకాని వేలాది ఉద్యోగాలను భర్తీచేయవలసిన నైతిక బాధ్యత మనందరి మీదా ఉన్నది. ఈనాడు రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలు కరువుకాటకాలతో తల్లడిల్లాడుతున్నాయి. ఆయా ప్రాంతాలలో ఉన్న ప్రజానీకం తినడానికి తిండి, కట్టుకోవటానికి బట్ట, ఉండటానికి గూడు లేక అవస్థలుపడుతున్నారు. వారిని ఆదుకోవలసిన నైతిక బాధ్యత ఈనాడు ప్రభుత్వంమీద ఉన్నది. ముఖ్యంగా ఐ.టి.డి.ఎ.లను సంపూర్ణం ప్రక్షాళనచేసి ప్రభుత్వం అందించే ప్రతి పైసా లబ్దిదారులకు అందించవలసిన నైతిక బాధ్యత మనందరి మీదా ఉన్నది. దానిని సంపూర్ణంగా చేయవలసిన ఆలోచన మనందరం చేయాలి. జి.సి.సి. విషయంలో కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. ఎంతో కష్టపడి రేయనక, వాననక అడవుల్లో తిరిగి అటవీ ఉత్పత్తులను గిరిజన ప్రజానీకం తీసుకువస్తారు. ఆవిధంగా తీసుకువచ్చిన వాటికి, వారు పండించిన పంటకు సరైన గిట్టుబాటుధరలేక గిరిజన ప్రజలు అనేక కష్టనష్టాలకు గురవుతున్నారు. దానిని గురించి ఆలోచనచేయాలి. ఈ చర్చలో నన్ను భాగస్వామిని చేసినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎన్నో ఆలోచనలతో, ఆశలతో ఈ రాష్ట్రంలోని ప్రజానీకం మనలను అధికారంలోకి తీసుకువచ్చారు. ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలే. అటువంటి ప్రజలను ఆదుకోవాలి. రాష్ట్రంలో ఉన్న పేదప్రజలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతివారు, రైతాంగం, మహిళలను ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజానీకానికి చేదోడువాదోడుగా అండదండలు అందిస్తున్నందుకు ఈ ప్రభుత్వాన్ని మరియు రాజశేఖరరెడ్డిగారిని అభినందిస్తూ నాకు ఈ అవకాశం కలిగించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి సంబంధించి ప్రభుత్వం అమలుచేస్తోన్న వివిధ సంక్షేమ పథకాల వివరణతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గత చరిత్రగురించి వివరించటంవల్ల కొంత క్రొత్తదనం కనపడుతోంది. గవర్నర్ ప్రసంగంలో గత 9 మాసాలుగా ఈ ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలకు సంబంధించి, వచ్చే సంవత్సరంలో ఏరకమైన పద్ధతులు, పథకాలు అమలుపరచదలచారో కొంత వివరణ ఇచ్చిన పరిస్థితి కూడా కన్పిస్తోంది. అయితే ఈ పథకాలకు సంబంధించి మా పార్టీ తరపున మేము ప్రధానంగా గమనించింది ఏమంటే ............

శ్రీ ధర్మాన ప్రసాదరావు: స్పీకర్ సర్, ఒక్క నిమిషం నాకు మాట్లాడటానికి అవకాశం కావాలి. ఇది గవర్నర్ ప్రసం గంపై ధన్యవాదాలు తెలియచేసే తీర్మానం. సంప్రదాయం ప్రకారం ప్రధాన ప్రతిపక్షం మాట్లాడవలసి ఉన్నది. ఎందుచేతనో మాట్లాడటంలేదు. నిరసన తెలియచేస్తున్నారో, కాకపోతే శాసనసభా సాంప్రదాయాలపట్ల ఆసక్తి లేకుండా పోయిందేమో. ఏమైనా మార్పు వచ్చిందా? ఎన్నో సమస్యలగురించి మాట్లాడవలసిన సందర్భాన్ని ఉపయోగించుకోకుండా ఉండటంలో ప్రధాన ప్రతిపక్షం కొంత బాధ్యతారహితంగా ఉందేమోనన్న అభిప్రాయం బయట ప్రజలకు వస్తుంది. ఎందుచేత సరిగా స్పందించలేకపోతున్నారో తెలియచేస్తే బాగుంటుంది. సమస్యలు లేవని అనుకుంటున్నారా లేక మా ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టిన గవర్నర్ ప్రసంగాన్ని పూర్తిగా ఆమోదిస్తున్నారా ఏమిటో తెలియచేస్తే బాగుంటుంది.

ఉ.11.20

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, గవర్నర్ ప్రసంగం పైన ప్రధాన ప్రతిపక్షంగా మాకు ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఉంటుందన్నది మీకు తెలియనిది కాదు. అలాంటి సబ్జెక్ట్ పైన మాట్లాడేటప్పుడు కనీసం గంటన్నర సేపైనా మాట్లాడే అవకాశం ఇవ్వాలని మార్నింగ్ స్పీకర్ గారిని రిక్వెస్ట్ చేశాము. ఈరోజు కేవలం అరగంట సమయం మాత్రమే కేటాయించే అవకాశం ఉంది కాబట్టి ఈరోజు ఇతరులకు మాట్లాడే అవకాశం కల్పించి మా పార్టీ సోమవారం రోజు మాట్లాడే విధంగా స్పీకర్ గారి అనుమతి పొందడం జరిగింది. అంతే కాని ఆసక్తి లేకపోవడం వల్ల ఇప్పుడు మాట్లాడ లేదనడం సమంజసం కాదు. ఈ ప్రభుత్వం యొక్క అన్ని కార్యక్రమాలపైన మరియు అనేక విషయాలపైనా మాట్లాడి తగిన విధంగానే జవాబు చెబుతాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంలో గత ప్రభుత్వం అనుసరించిన కొన్ని విషయాలనుఈ ప్రభుత్వం అనుసరిస్తున్న కొన్ని పథకాలకు సంబంధించిన వివరాల గురించి ప్రస్తావించడం జరిగింది. ఇప్పటి ప్రభుత్వం అనుసరిస్తున్న కొన్ని పథకాలకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే ఈ పథకాలలో కొన్నింటికి స్థబ్దత ఉండగా, కొన్నింటికి ముందడుగు మరి కొన్నింటికి నిలకడ ఉన్న పరిస్థితి కనబడుతోంది. గత ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వారిని గద్దె దింపి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారు. అలాంటి పరిస్థితుల్లో కొన్ని పథకాల అమలు విషయంలో ప్రజలు ఆశించిన మేరకు లేకపోవడంతో వారు కొంత నిరాశకు గురియైన పరిస్థితి కనపడుతోంది. ఈ పథకాల అమలులో కొంత ఒడిదుడుకులు, కొంత స్థబ్దత కనబడుతుంది. దాని గురించి పరిశీలన చేసుకుంటే బాగుంటుందని మా అభిప్రాయం. గవర్నర్ గారి

ప్రసంగంలో మొత్తం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? గతంలో ఎలా ఉంది అన్న వివరాలను నొక్కి చెప్పారు. మంచిదే. వీటన్నిటినీ ఒకసారి పరిశీలిస్తే 1994వ సంవత్సరం వరకు 128.44 కోట్ల రెవెన్యూ మిగులు ఉండగా, 1994 తరువాత రెవెన్యూ లోటు బాగా పెరిగిపోయిందన్న పరిస్థితి ఇందులో చూపెట్టారు. 2004 సంవత్సరం నాటికి సంచిత రెవెన్యూ లోటు 21,904.16 కోట్లు ఉందని చెప్పారు. అప్పటికి అంటే 1994 వరకు 16,175.72 కోట్ల అప్పు ఉండగా, ఇప్పుడు అది 2004 నాటికి, అనగా కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 50,925.75 కోట్లు ఉన్నట్లుగా చూపించారు. అయితే, ఈవిధంగా తెచ్చిన అప్పులను ఏ రంగాలకు ఖర్చు పెట్టారు, వాటిలో ఉత్పాదక రంగాలకు ఎంత ఖర్చు పెట్టారు? అనుత్పాదక రంగాలకు ఎంత ఖర్చు పెట్టారు? అన్న విషయాలను తెలపాలని అనేక సంవత్సరాలుగా మా కమ్యూనిస్ట్ పార్టీ తరపున అడుగుతూనే ఉన్నాము. అదేవిధంగా ఏదైనా అప్పు తెస్తే దాన్ని పప్పు కూడు తినడానికి మాత్రం ఖర్చు పెట్టవద్దని, ఉత్పాదక రంగాలకే ఖర్చు పెట్టాలని మా పార్టీ తరపున అనేక ఉద్యమాలు, పోరాటాలు చేయడం జరిగింది. అయితే గత ప్రభుత్వ కాలంలో తెచ్చిన ఈ అప్పులన్నీ ఏ రంగాలకు ఖర్చు పెట్టారు, ఎంత అభివృద్ధి జరిగిందన్న విషయాలను కూడా ఇందులో పొందుపరచి వుంటే బాగుండేది. వారి కాలంలో తెచ్చిన అప్పులు కూడా ఏ రంగాలకు ఎంత ఖర్చుపెట్టారన్న విషయాలను యావన్మంది ప్రజలకు తెలియజేయ వలసిన అవసరముందని మా అభిప్రాయంగా పభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.

రాష్ట్రంలో ఈ అప్పులపైన సంవత్సరానికి ఎంత వడ్డీ కడుతున్నారో, ఏ పర్సెంటేజ్‌తో ఈ అప్పులుతెచ్చారు, ఎటువంటి నియమనిబంధనలతో తెచ్చారు అన్న విషయాలను కూడా ప్రజల దృష్టికి తీసుకొస్తే మంచిదని మొత్తం ఆ అప్పులకు సంబంధించి గతంలో మా పార్టీ తరపున ఒక వైట్ పేపర్‌ను ప్రకటించి ప్రజల ముందు ఉంచాలని కోరడం కూడా జరిగింది. ఇప్పుడు కూడా అదే విషయాన్ని మరొకసారి తమ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ అప్పులను ఏ నిబంధనలకు తెచ్చారు, ఏ ప్రాతిపదికన తీసుకొచ్చారు, ప్రపంచ బ్యాంకు నుండి ఇతర ఆర్థిక సంస్థల నుండి తెచ్చిన అప్పులను ఏ యేరంగాలకు ఖర్చు పెట్టారనే విషయాన్ని ప్రజలందరికీ తెలియజెయ్యాలని మరొకసారి మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. 1983-94 మధ్యకాలంలో వార్షిక ఉపాధి కల్పనఅభివృది రేటు 2.2 శాతం ఉండగా 1994-2000 మధ్యకాలంలో అది 1.1 శాతానికి పడిపోయిందని చెప్పారు. అలాగే 1983 - 94 మధ్యకాలంలో మహిళల ఉపాధి కల్పన అభివృద్ధి రేటు 2. 7 శాతం ఉండగా 1994-2000 మధ్య కాలానికి అది 0.3 శాతానికి పడిపోయిందని చెప్పారు. అయితే ఇవన్నీ గత ప్రభుత్వంలో జరిగిన విషయాలే కావచ్చు. రేపు రాబోయే కాలంలో మీరు వీటికి జవాబుదారీ అయ్యే పరిస్థితి రాకుండా ఉండడం కోసం ఉపాధికల్పన పెరుగుదల శాతాన్ని పెంచే ప్రయత్నాలు చేపట్టకపోవడం అత్యంత బాధాకరం. ఈనాడు ఉపాధి లేక చాలా మంది నిరాశ నిస్పృహలకు లోనయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. ఇక ఆస్తుల నిష్పత్తి విషయానికి వస్తే 1994లో వందకు ఒక శాతం ఉండగా 2000-2002 నాటికి 0.63 శాతం ఉండడం ఆందోళన కలిగిస్తున్న విషయంగా కనబడుతున్నది. ఆస్తులు తగ్గిపోయి, అప్పులు పెరిగిపోయి మన ఆర్థిక పరిస్థితి దిగజారిందనడానికి ఇది నిదర్శంగా కనబడుతుంది. మన ఆర్థిక పరిస్థితి మన అదుపులో లేని పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టంగా తెలుస్తున్నది కాబట్టి తిరోగమనం వైపు కాకుండా మనం పురోగమనం వైపు వెళ్లే ఆలోచన చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం ఉత్పాదక రంగం విషయంలో పురోగమన చర్యలు చేపట్టనందువల్ల సరియైన ఉత్పత్తి జరగనట్లు చెబుతూ స్థూల ఉత్పత్తి విషయంలో 1995-2000 మధ్య కాలంలో అది 5.05 శాతానికి పడిపోయిందని, అదే సందర్భంలోజాతీయ సగటు 6.5 శాతానికి తగ్గిపోయిన పరిస్థితి ఉందని ఇది తెలుగుదేశం పార్టీ కాలంలో జరిగిందని చెప్పారు. అయితే, 2004 నాటికి 4.8 శాతానికి అభివృద్ధి రేటు ఉండగా, జాతీయ సగటు 6.4

శాతం ఉంది. అంటే మన రాష్ట్రం జాతీయ సగటు కంటే చాలా తక్కువగా వుందని తెలుస్తున్నది కాబట్టి దీనికి లోతుగా పరిశీలిస్తే మన ఆర్థిక పరిస్థితి కుప్పకూలిపోయే ప్రమాదం ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టమవుతున్నది. దానికి కారణం వ్యవసాయం, చేతివృత్తుల రంగాలు సంక్షోభం లోకి నెట్టివేయబడిన పరిస్థితి ప్రధానంగా కనిపిస్తుంది. మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల ప్రజల యొక్క జీవన ప్రమాణాలు పడిపోయే పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా గత ప్రభుత్వంలోని వైఫల్యాల వల్ల ఆరంభమైన రైతుల ఆత్మహత్యల పరంపర ఈ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్న విషయాన్ని మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సంక్షేమం కోసం, రైతుల అభివృద్ధి కొరకు కృషి చేస్తామని, అదే తమ ప్రధాన బాధ్యత అని ప్రకటించడం జరిగింది. అందుకు మొదటి మెట్టుగా రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పి ఒకసారి 1250 కోట్లని, ఒకసారి 1300 కోట్లని చెబుతూ పాత బకాయిలు రద్దు చేశారు. మంచిదే. ఇది ప్రజలందరికీ తెలుసు. అదే విధంగా విద్యుత్ కనెక్షన్లు 18 లక్షలని ఒకసారి, 17 లక్షలని ఒకసారి, సరియైన లెక్కలు లేకుండా ప్రకటించారు. అవి కరెక్ట్‌గా ఎన్ని వున్నాయన్న వివరాలు కూడా ఇస్తే బాగుంటుంది. గత ప్రభుత్వ హయాంలో బోగస్ కనెక్షన్స్ ఉన్నాయని, అనేక మంది రైతులకు కనెక్షన్స్ తీసేసి ఇబ్బంది పెట్టిన పరిస్థితి ఏర్పడింది.

ఈ ప్రభుత్వంమాత్రం వాటిని అక్రమ కనెక్షన్స్ అని అంటుంది. గత ప్రభుత్వంలో బోగస్ కనెక్షన్సు, ఈ ప్రభుత్వంలో అక్రమ కనెక్షన్సు. విషయం ఒకటే అయినా నినాదం మారింది. ఈ విధంగా విద్యుత్ శాఖకు సంబంధించిన వ్యవసాయ కనెక్షన్స్ విషయంలో ప్రభుత్వం యొక్క వైఖరి అస్పష్టంగా ఉంది. దీనిని పరిశీలించవలసిన అవసరం ఉంది. గతంలో ఉన్న విద్యుత్ బోర్డు మూడు ముక్కలైన విషయం మనందరికీ తెలుసు.

ఉ.11.30

జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కం ఈ మూడు ముక్కలను ఒకే వేదిక మీదకు, ఒకే గొడుగు క్రిందకు తీసుకరావడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా అని అడుగుతున్నాను. ఆవిషయాన్ని పరిశీలించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈరోజు 21.5 లక్షల కనెక్షన్ ఉంటే అందులో 18 లక్షలు అసలివి, 3.5లక్షలు అక్రమ కనెక్షన్స్ అని అంటున్నారు. ఇవన్నీ కూడా సరైన లెక్కలు కావని మేము అభిప్రాయపడుతున్నాం . ఈరోజు మన రాష్ట్రంలో 795 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. బావులన్నీ ఎండిపోయాయి, గ్రామీణ ప్రాంతాలలో వున్న బావులలో గడ్డి మొలుస్తున్న పరిస్థితి వుంది. మరి ఎక్కడి నుంచి ఈ అక్రమ కనెక్షన్లు వచ్చాయని మేము ప్రశ్నిస్తున్నాం . ఎక్కడైనా అటు వంటివి వస్తే వాటిని పరిశీలించండి. భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున మేము అప్పుడే చెప్పాం అందరికీ ఉచిత విద్యుత్ ఇవ్వడం సాధ్యం కాదని. ముఖ్య మంత్రిగారు మొట్టమొదటిసారిగా ఫైలు మీద సంతకం పెట్టినపుడే చెప్పాం, అప్పుడు మేము చెప్పిన విషయంపై ఈరోజు ప్రభుత్వం పునరాలోచనలో పడిన పరిస్థితిని గమనించవలసిన అవసరం వుంది. పంజాబు రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఇచ్చి తర్వాత ఎత్తేసిన విషయాన్ని ప్రభుత్వం గమనించవలసిన అవసరం వుంది. కార్పోరేటు వ్యవసాయం చేసే వాళ్లకూ ఉచిత విద్యుత్, అక్వా వ్యవసాయం చేసే వాళ్లకూ ఉచిత విద్యుత్, ఆదాయం పన్ను చెల్లించే వారికి కూడా ఉచిత విద్యుత్తును ఇవ్వడమేమిటి? ఇదేమి పద్ధతి? దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి, బడుగు బలహీన వర్గాలకు, భూమిని నమ్ముకుని, భూమి మీదే ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న టువంటి కుటుంబాలకు ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం సబబుగా ఉంటుందని మేము ఆనాడే చెప్పాం, ఇప్పుడు కూడా చెబుతున్నాం . ప్రభుత్వం కూడా ఉచిత విద్యుత్‌పై పునరాలోచనలో పడింది, అది మంచిదేనని నేను

అభిప్రాయపడుతున్నాను. False prestige కు పోకుండా ఆరోజు చెప్పాం కాబట్టి ఖచ్చితంగా దానికి కట్టుబడి ఉంటామంటే అది సాధ్యమయ్యే పని కాదు. 29, 50 కనెక్షన్లున్న వున్న వారికి ఉచితమే, ఒకటి రెండు కనెక్షన్లున్నవారికి ఉచితమే నన్న భావన మంచిది కాదని మాకున్న అభిప్రాయం . చిన్న,సన్నకారు రైతుల కనెక్షన్స్ కు సంబంధించి గ్యారంటీ ఇవ్వ వలసిన అవసరం వుంది. ఈరోజు రైతాంగం అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. విద్యుత్ శాఖకు చెందిన ఉద్యోగులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పరిస్థితులున్నాయి. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే రైతులే డబ్బులు పెట్టుకుని దాన్ని సరిచేసుకునే పరిస్థితి వుంది, విద్యుత్‌శాఖ పనితీరు దినదినానికి దిగజారిపోతోంది. ఇప్పటికే సర్వీసు ఛార్జీ పేరుతో, రూ. 20, 25 లు వసూలు చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. దాని నుంచి సన్నకారు, చిన్నకారు రైతులను మినహాయించడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుందని మా పార్టీ అభిప్రాయపడుతోంది. సన్నకారు, చిన్నకారు, పేద రైతాంగానికి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నపుడు అక్రమ కనెక్షన్స్ పేరుతో కొన్ని కనెక్షన్లను తొలగించడం మంచిది కాదు. సన్నకారు, చిన్నకారు, ఎస్.సి., ఎస్.టి.,రైతులందరూ కూడా వ్యవసాయం మీదే ఆధారపడి బతుకుతున్న కుటుంబాలు . వారు ఎటువంటి వ్యాపారాలు చేయలేరు. మీరు ఆవిధంగా అక్రమ కనెక్షన్ల పేరుతో వాటిని తొలగిస్తే వారంతా అష్టకష్టాల పాలవుతారు, నష్టాల పాలవుతారు, బజారు పాలవుతారు, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే కొత్తగా తాత్కాల్ పథకాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. గత ప్రభుత్వం ఈ తాత్కాల్ పథకాన్ని ప్రవేశపెట్టి రైతాంగానికి అన్యాయం చేసింది. ఈ పథకంలో సన్నకారు, చిన్నకారు రైతులను చేరిస్తే, అది అన్యాయంగా ఉంటుంది. దీనికి సంబంధించి వీరికి మినహాయింపు ఇవ్వవలసిన అవసరం వుంది. ఉచిత విద్యుత్‌కు సంబంధించి మీ నార్మ్స్, మీ లక్ష్యం, మీ, ఉద్దేశ్యం, మీ ఆలోచన అన్నీ కూడా భూమిని నమ్ముకుని బతికే పేద ప్రజానీకానికి ఉపయోగపడేలా చూడండని మావైపు నుంచి విజ్ఞప్తి చేస్తున్నాం . ఉచిత విద్యుత్‌కు సంబంధించి ప్రభుత్వం పునరాలోచన చేయడమన్నది మంచి పరిణామమే అని మా పార్టీ అభిప్రాయపడుతోంది. విద్యుత్‌కు సంబంధించి ఎస్.సి., ఎస్.టి కాలనీలలో చర్చ జరుగుతోంది. ప్రజల్లో ఆవేదన కలుగుతోంది . ఇందిరమ్మ ఇంటింటా దీపం పథకాన్ని ప్రవేశపెట్టామని చెబుతున్న ప్రభుత్వం దాన్ని అమలు చేయడానికి ఇంకా ఎందుకు జాప్యం చేస్తోందనే ప్రశ్న ఉదయిస్తోంది. నిన్న, మొన్న , ఈవిధంగా రోజూ మాకు ఫోన్స్ వస్తున్నాయి, అయ్యా, మా కాలనీలలో విద్యుత్ కనెక్షన్స్ తొలగించారు, మమ్ములను బజారుపాలు చేస్తున్నారు, మేము చీకట్లో ఉంటున్నాం, రూ. 500 లు, రూ. 1000 లు జరిమానా విధిస్తున్నారు, విజిలెన్స్ రెయిడ్స్ జరుగుతున్నాయని చెబుతున్నారు. ఈవిషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకోస్తే వారు స్పందించి అధికారులకు చెబుతున్నారు. అయితే క్రింది స్థాయిలో అధికార యంత్రాంగం ఇంకా నిద్రపోతున్న పరిస్థితి వుంది. వారిని నిద్ర నుంచి మేల్కొల్పవలసిన అవసరం వుంది. విద్యుత్ డిపార్టుమెంటును పూర్తిగా ప్రక్షాళన చేయవలసిన అవసరం వుందని నేను ప్రత్యేకంగా అభిప్రాయపడుతున్నాను. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌ను పునఃసమీక్షించాలని గత గవర్నర్ ప్రసంగం పై మాట్లాడినపుడు కూడా చెప్పాం . దాని ద్వారా ప్రభుత్వానికి కొంత ఆదాయం వచ్చి ప్రజలకు మేలు జరుగుతుందని, మంచి పేరు తెచ్చుకోమని చెప్పాం, ఇప్పుడు కూడా అదే చెబుతున్నాం . ఆరోజు వామపక్షాలు, ఇతర పార్టీలు అందరమూ కలసి పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించమని ఉద్యమాలు చేయడం జరిగింది. ఆవిధంగా తగ్గిస్తే ప్రజలకు కొంతమేరకు ఉపశమనం కలుగుతుందని చెప్పాం . ఈ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్సును మరొకసారి సమీక్షించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ రైతుల ఆత్మహత్యలకు సంబంధించి గత ప్రభుత్వంలో వున్న వాళ్లు మాట్లాడుతూ, రైతులు మానసికంగా దిగజారి, మానసికంగా చెంచలత్వం వచ్చి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెబుతూ వారిని అస్సలు పట్టించుకోలేదు, లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కూడా రద్దు చేశారు. అయితే ఈ ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి దాన్ని అమలు చేయడానికి పూనుకుంది. అది మంచి పరిణామంగా మేము అభిప్రాయపడ్డాం . ఆపదలో వున్న రైతులను ఆదుకోవడమన్నది ప్రభుత్వ బాధ్యత, ధర్మం . ఎందు కంటే రైతు ఈరోజు దేశానికి అన్నం పెట్టేవాడు, అన్నదాత . రైతులు లేకుంటే బతకలేమనే విషయాన్ని గమనిం చిన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం . ఈ ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించి అసలు ఏఏ జిల్లాలలో ఇప్పటివరకు రైతాంగానికి ఈ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది, అసలు ఎంతమందిని గుర్తించారు, ఎన్ని బోగస్ వచ్చాయి, ఏఏ జిల్లాలలో ఎంత వుందనే విషయాన్ని కూడా గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరచివుంటే సబ బుగా వుండేదని నేను అభిప్రాయ పడుతున్నాను. మేము కూడా రైతులమే అని బోగస్ క్లెయిమ్‌లు చేసే వారు కూడా వుంటారు, ఆ విషయాన్ని కూడా పరిశీలించాలి. గత ప్రభుత్వ కాలంలో కూడా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, సరే, వారికి కూడా ఈ ప్యాకేజీని వర్తింపజేస్తా మన్నారు ముఖ్యమంత్రిగారు. ఆ విషయం పరిశీలన జరుగుతోంది. అందులో కూడా కొన్ని పైరవీలు, గందర గోళాలు జరిగే పరిస్థితి వుంది కాబట్టి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఒక ఖచ్చితమైన, నికరమైన పద్ధ తుల్లో లోతుగా పరిశీలన జరిపించి రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులకు సహకారం అందించాలని ఈసందర్భంగా కోరుతున్నాను.

అప్పుల్లో కూరుకపోయిన, అప్పుల ఊబిలోకి నెట్టబడిన రైతులను ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం హెల్ప్‌లైన్ ను ప్రత్యేకంగా ప్రవేశపెట్టింది. నా అనుభవంలో నేను చూస్తున్నంత వరకు మాత్రం, ప్రభుత్వా నికి ఇక్కడ ఎంత చిత్తశుద్ధి ఉన్నా క్రింది స్థాయిలో అమలు పరిస్థితి చూస్తే , అది సెల్ఫ్ లేని హెల్ప్ లైన్‌గా మారి పోయిందని ఈ సందర్భంగా చెప్పక తప్పదు. అంటే అది నడవలేదు, ఆగిపోయింది, రైతాంగానికి ఉపయోగ పడడం లేదు. దీనిపై మేము కలెక్టర్‌కు, అధికారులకు తెలియజేసినా వారినుంచి పెద్దగా స్పందన రాలేదు. కావున ఈ హెల్ప్ లైను సక్రమంగా పని చేయడానికి, రైతాంగ సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. మిస్ జయతీఘోష్ నేతృత్వంలో ఒక కమిటి ఏర్పాటు చేస్తే ఆ కమిటి డిసెంబర్‌లో ప్రభుత్వానికి తన రిపోర్టు ను సబ్‌మిట్ చేయడం జరిగింది. ఈరిపో ర్టులో రైతుల ఇబ్బందులు, వారిని నిలువు దోపిడీ చేస్తున్న పద్ధతులు మొదలైన వాటిని ప్రస్తావిస్తూ, వ్యవసాయ కార్యకలాపాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కోవడం జరిగింది. డిసెంబరులో రిపోర్టు వస్తే, ఇప్పటికే రెండు మాసాలు గడిచిపోయింది, ఇంకా ఎందుకు దాన్ని పరిశీలించలేదు? ఈనాడు రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు . ఆ రిపోర్టును శాసన సభలో ఉంచి , దాని అమలుకు ప్రయత్నం చేస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

రైతులకు సంబంధించి విత్తనాల ఉత్పత్తి, విక్రయ క్రమబద్ధీకరణ చేయడానికి డీలర్ లేదా సరఫరాదా రులపై విధించే జరిమానాలను పెంచడానికి , రైతుకు సరైన నష్టపరిహారం సమకూర్చేందుకు ఈ ప్రభుత్వం కొత్తగా క్రమబద్ధీకరణ బిల్లును రూపొందించి కేంద్ర అనుమతికోసం పంపినట్లుగా గవర్నర్ ప్రసంగంలో పేర్కొ న్నారు. కేంద్రానికి ఎన్ని బిల్లులు పంపినా అవి అక్కడ పాసై వస్తాయనే నమ్మకం లేదు. నిజానికి ఈ విత్తనాల ఉత్పత్తి, వాటి క్రయవిక్రయాల మూలంగా ఈరోజు రైతాంగం చాలా నష్టపోతోంది. ఇక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, కేంద్రంలో కూడా కమ్యూనిస్ట్‌ల మద్దతో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వుంది. వామ

పక్షాలు ఎప్పుడూ కూడా రైతులకు సంబంధించిన విషయాలలో, అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ మద్ద తును ఇస్తూనే వున్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మా వైపు నుంచి తప్పనిసరిగా మద్దతు ఉంటుంది. ఈ బిల్లు పై ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన చొరవ తీసుకుని తప్పనిసరిగా అక్కడ బిల్లు పాస్ అయ్యేటట్లు చేసి రైతాంగాన్ని కాపాడడానికి చర్యలు చేపడితే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

రైతుల ప్రైవేటు అప్పులకు సంబంధించి మారటోరియం ప్రకటించి గడువు విధించారు. ఆ గడువు పూర్తి అయ్యే సమయం వచ్చింది. అలాగే వాణిజ్య బ్యాంకులకు సంబంధించి ప్రత్యేకంగా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. రెండు సంవత్సరాల వరకు కరువులో వున్న రైతులను వాణిజ్య బ్యాంకులు అప్పులగురించి ఒత్తిడి చేయకుండా వుంటే మంచిది, ఆ మేరకు మనం బ్యాంకర్స్‌ను కోరవలసిన అవసరం వుంది. రైతులకు కొత్తగా క్రాపు లోన్లను పావులా వడ్డీకి ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది, దాన్ని మేము తప్పు పట్టడం లేదు. అయితే ఎంతమందికి ఈ అప్పు దొరికిందనే విషయాన్ని కూడా పరిశీలించవలసిన అవసరం వుంది. ఒక మంత్రిగారు స్వయంగా ఈ విషయంపై తన ఆవేదన వ్యక్తం చేశారు. వాణిజ్య బ్యాంకులు సరైన పద్ధతులలో అప్పులు ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. మేము కూడా ఒకసారి బ్యాంకు ముందుకు వెళ్ల వలసిన అవసరం వచ్చింది. ఈ రోజు రూ. 5వేలకోట్ల పైబడి వున్న దాన్ని రూ. 7వేల కోట్లకు పైబడి మేము అప్పు ఇప్పించగలిగామని ప్రభుత్వం చెప్పింది, నిజమే అందులో అబద్ధం లేదు.
ఉ.11.40

ప్రయివేటు వారు అప్పులు ఇవ్వడం లేదు. ప్రయివేటు అప్పులు మారటోరియం విధించారు. రైతులకు బ్యాంకులు తప్ప మరొక గత్యంతరం లేదు. బ్యాంకు దగ్గర అప్పు తీసుకోవాలంటే చాలా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం దీని గురించి సీరియస్‌గా ఆలోచించాలి. రు.7,010 కోట్లు కల్పించామని అన్నారు. ఆ డబ్బు సరిపోదు. దానిని పెంచవలసిన అవసరం ఉంది. ఈ అప్పుకు సంబంధించి ప్రజాప్రతినిధి కాని డిపాజిట్ పెట్టిన వారు కాని బ్యాంకుకు వెళ్లి ఒప్పిస్తేనే బ్యాంకు వారు రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుంది. దానికి సంబంధించి విధిగా మండల స్థాయిలో ఎమ్ఆర్ఒ కాని, అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా కాని ఆర్థిక సహాయం ఇప్పించేలా చేయాలని కోరుతున్నాను. పైరవీలు లేకుండా పరపతి రుణ సౌకర్యాన్ని పావలా వడ్డీకి ఇప్పించాలని కోరుతున్నాను. జర్మినేషన్ ఉన్న విత్తనాల వల్ల ఉత్పతి సరిగా రావడం లేదు. మొన్న కరీంనగర్ వెళ్లినపుడు రైతులు వచ్చి నష్టపోయామని అన్నారు. కలెక్టరుగారు దీనికి సంబందించి చట్టం లేదని చెబుతున్నారు. జర్మినేషన్ వల్ల రైతులు చాలా నష్ట పోతున్నారు. ఈ చట్టాలు ఉన్న వాళ్ల చుట్టాలుగా మారిపోయాయి. దీనికి సంబంధించి విత్తన సవరణ చట్టాన్ని తేవాలని కోరుతున్నాను. సమగ్ర చీడల నిర్మూలన విధానాన్ని చేసి వ్యవసాయ విధానంలో బయో గ్రేవిల్ విధానం చేయడం మంచిది. దానిని పకడ్బందీగా అమలు చేయడానికి పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

భూమి పంపిణీకి సంబంధించి చాలా మంచి అంశము. గత ప్రభుత్వం పూర్తిగా తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. గతంలో పి.వి. నర్సింహరావుగారు 1973లో భూసంస్కరణలకు సంబంధించి ఒక చట్టం తెచ్చారు. దాని ద్వారా కొంత భూమి పంచబడింది. కాని దానికి సంబంధించిన చట్టంలో జల్లెడకు ఉన్నన్ని రంధ్రాలున్నాయి. దానిలో తెల్ల కాగితంలో వ్రాయించుకున్నవి చెల్లవని అన్నారు. దాని మీద హైకోర్టు మాత్రం తెల్ల కాగితం మీద వ్రాసుకున్నవి చెల్లుతాయని తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు

1993లో తెల్ల కాగితం మీద వ్రాసుకున్నవి చెల్లవని తీర్పు ఇచ్చింది. అనేక సంధార్బాలలో భూసంస్కరణల చట్టానికి సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా మార్పు తేవాలని అడిగాము. ఆ విధంగా చేస్తే పన్నెండు నుండి పదిహేను లక్షల ఎకరాల మిగులు భూములు పంపిణీ చేయడానికి ఉపయోగపడతాయి. ఈ చట్టం తేవడానికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. పి.వి.నర్సింహారావుగారికి నివాళులు అర్పించిన సమయంలో భూసంస్కరణలు ప్రవేశపెట్టిన పరిస్థితి ఉంది. జనవరి 26న ప్రభుత్వం 155217 ఎకరాలు భూమి పంచామని అన్నారు. అది మంచి పరిణామము. దీనిలో సాగు చేసుకునే రైతుల భూములను రెగ్యులేట్ చేశారు. ఇది కూడా మంచిది. ఏమి చేశారని కొంతమంది అంటున్నారు. మా భూమి అని అనడానికి వారికి పట్టా పుస్తకాలు ఇచ్చారు. ఏమి లేని వారికి హక్కు కల్పించారు. 1,55,000 ఎకరాలు సరిపోదు. ముఖ్యమంత్రిగారికి, రెవిన్యూ శాఖా మంత్రిగారికి చెప్పారు. ఖమ్మం జిల్లాలో 2,57,000 ఎకరాలు బంజరు భూములున్నాయి. వారికి రెగ్యులరైజ్ చేయడానికి చట్టబద్ధమైన హక్కు కల్పించడానికి కేంద్రం నుండి రిలాక్సేషన్ ఇప్పించి, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ఫారెస్టు ల్యాండుకు సంబంధించి పరిశీలన చేయడానికి ప్రయత్నం చేస్తే మంచిది. ఈ అంశం పైన రాష్ట్రప్రభుత్వం, కోనేరు రంగారావుగారి అధ్యక్షతన కమిటీ వేశారు. ఇది రాష్ట్ర స్థాయిలో సరిపోదు. జిల్లా స్థాయిలో సీనియర్ ఐఎఎస్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ వేసి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా పెట్టి చేస్తే బాగుంటుంది. ఈ భూములు అన్యాక్రాంతం గా, అన్యాయంగా ఉన్నాయా చూడాలి. భూమి పంపకానికి సంబంధించి జిల్లా స్థాయిలో కమిటీలు వేయాలి. ఈ ప్రభుత్వం భూమి పంపిణీకి కట్టుబడి ఉందన్న అంశాన్ని ప్రజలకు విశ్వాసం కలిగించేలా చేయాలని కోరుతున్నాను. భూమి సమస్య ప్రధానమైనది. కమ్యూనిస్టు పార్టీలే కాదు, మావోయిస్టులతో గవర్నమెంట్ చర్చ జరిపినప్పుడు వారు కూడా అదే చెప్పారు. అందరికి ఉపాధి కల్పించడానికి , జీవనోపాధి కల్పించడానికి ఉపయోగపడుతుంది. దీనికి ప్రభుత్వం చూపించే చొరవ సరిపోదు. మరింత చొరవ చూపించాలని కోరుతున్నాను. గవర్నర్ ప్రసంగంలో దీనికి సంబధించి గత కాలపు స్మృతులను గుర్తు చేశారు. 1940 దశకంలో తెలంగాణా సాయుధ పోరాటం గురించి చెప్పారు. ఆ రోజు దున్నేవాడికి భూమి అనే నినాదంతో వచ్చింది. దున్నే వాడికి భూమి ఇవ్వవలసిన అవసరం ఉంది. దీనిలో కాలయాపన జరిగింది. సాంఘిక సామాజిక ఆర్థిక సమస్యగా గుర్తించడం మంచి పరిణామం . నక్సలైట్లతో చర్చలు మొదటి సారి చర్చలు జరిపి నిలిపి వేశారు. రెండవ సారి చర్చల ప్రయత్నం చేస్తే మంచిది. అందువల్ల రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. భూమి పంపిణీ వల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారమునకు ఒక అడుగు ముందుకు వేసినట్టు అవుతుంది. దీని కోసం జిల్లా స్థాయిలో కమిటీలు వేసి రెవిన్యూ సిబ్బందిని నియమించాలి. సర్వే చేయడానికి సర్వేయర్లు లేరు. నా నియోజక వర్గంలో సర్వేయర్ లేక ఐదారు వందల ఎకరాలు భూమి ఐడెంటిఫై చేయలేకపోయాము. దీని పైన సమగ్రమైన పరిశీలన చేసి భూమి పంపిణీ పకడ్బందీగా అమలు చేయాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజానీకం నూటికి 70 శాతం మంది నివసిస్తున్నారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారు 40 శాతం మంది బడుగు బలహీన వర్గాలకు సంబందించిన వారే ఉన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్యం వారికి అందడం లేదు. చాలా బాధగా ఉంది. ఈ ప్రభుత్వం మీద నింద వేయడం లేదు. గత ప్రభుత్వం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో 3017 మంది డాక్టరు పోస్టులుంటే, 1369 అంటే నలభై శాతం ఖాళీలున్నాయి. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో పేదలకు వైద్యం అందడం లేదు. అందువల్ల ఈ ప్రభుత్వాన్ని తప్పు పడుతున్నారు. వైద్య విధాన పరిషత్తులో 1526 పోస్టులుండా 537 అంటే 1/3వ వంతు ఖాళీలున్నాయి. సిబ్బంది, పేరా మెడికల్ సిబ్బంది చూస్తే 27,772 పోస్టులుండగా 7822 అంటే 1/3 వంతు ఖాళీలున్నాయి. అందువల్ల గ్రామీణ వైద్యం పేదలకు అందడం లేదు. అందువల్ల ప్రయివేటు వైద్యానికి వెళ్ల వలసి వస్తుంది. అందువల్ల వారు ఆర్థికంగా కష్టాల పాలౌతున్నారు. వారు ఆర్థికంగా దిగజారి పోతున్నారు. పేద వాళ్లను ఉద్ధరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది కాబట్టి

వైద్యానికి సంబంధించి డాక్టర్సు పోస్టులను భర్తీ చేయవలసిన అవసరం ఉంది. గతంలో చాలా సార్లు చెబుతూ వచ్చాను.
ఉ.11.50

అధ్యక్షా, నేను గతంలో కూడా చాలా సందర్భాలలో చెప్పేవాడిని. వాస్తవికంగా పోస్టుమార్టం ఇప్పుడు హుస్నాబాద్, ఇందుర్తి కేంద్రములో రూము వుంది, అన్నీ వున్నాయి. కాకపోతే అక్కడ రెండు, మూడు డాక్టర్స్ పోస్టులు ఖాళీగా వుంటే ఒక్క లేడీ డాక్టర్ మాత్రమే వుంది. రెండు పోస్టులు ఖాళీగా వున్నాయి. దానితో పోస్టుమార్టం చేయకుండా 70 కిలోమీటర్ల దూరం పోవలసి వస్తుంది. గతంలో వున్న ఎం.పి., గారు, ఎం.ఎల్.ఏ., గారు పోస్టుమార్టం గదిని ప్రారంభోత్సవం చేశారు. కాకపోతే దురదృష్టం ఏమిటంటే అక్కడ ఇప్పటి వరకు కూడా పోస్టుమార్టం జరగడం లేదు. పేదలకు వైద్యం అందించడానికి ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన కృషిని చేయవలసిన అవసరమున్నది. ఈ రోజున అనారోగ్యాల పాలవుతున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలు అందరూ ఆర్థికంగా చితికిపోయి, చిక్కిపోయి వారు జీవచ్ఛవాలుగా మారుతున్నటువంటి పరిస్థితి వుంది. కాబట్టి దీనిపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

యూజర్ ఛార్జీలు రద్దు చేశారు, చాలా మంచిది. భవిష్యత్తులోకి కూడా ఆసుపత్రులకు డబ్బు విడుదల చేశారు. వాటి ద్వారా ప్రజలకు సరియైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. తప్పనిసరిగా ఆ డబ్బులు దుర్వినియోగం కాకుండా సక్రమంగా ఉపయోగం అయ్యే పరిస్థితిలో ఆలోచన చేయమని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే జీరో నుండి పన్నెండు సంవత్సరముల వయస్సు వున్న చిన్న పిల్లలకు, చిన్నారి పిల్లలకు గుండె జబ్బులు వస్తే దానికి కూడా ప్రభుత్వం స్పందించినది. ఇప్పటి వరకు కొంతమందికి ఆపరేషన్స్ చేశారు, ఇంకా కొంతమందికి ఆపరేషన్స్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరమున్నది.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

విద్యకు సంబంధించి వారి ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, ఉన్నత విద్యలకు సంబంధించి ఉపాధ్యాయ, అధ్యాపకుల పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటిని పూర్తి చేయడానికి డీయస్సి.,లో ప్రయత్నం చేస్తున్న పరిస్థితి కనబడుతున్నది. నా అభిప్రాయమును గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఇవన్నీ ప్రవేశ పెట్టడం మూలంగా విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్న పరిస్థితి వుంది. ఈరోజున జూనియర్ కాలేజీలు చూస్తే ప్రభుత్వ పరంగా నడిచేవి 700 పైబడి వుంటే, ప్రైవేటు పరంగా 3,200 కాలేజీలు వున్నాయి. ఇందులో చూసుకుంటే రెగ్యులర్‌గా పనిచేసే లెక్చరర్స్ 5000 మంది వుంటే, 4,500, 5000 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ వున్నారు. అంటే సగానికి సగం కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని పెడితే విద్యా ప్రమాణాలు ఎలా వుంటాయని నేను అడుగుతున్నాను? ఎలా పెరుగుతాయని అడుగుతున్నాను? ఈ రోజున జూనియర్ కాలేజీలలో కేవలం 25 శాతం ఉత్తీర్ణతా శాతం వుంది. ప్రైవేటు కాలేజీలలో వందకు వంద శాతం వుంది. వాస్తవికంగా కాంట్రాక్ట్ లెక్చరర్స్ మూలంగా ఈ రకమైన పరిస్థితి వచ్చింది. అక్షరాస్యతా శాతానికి సంబంధించి ....

మిస్టర్ స్పీకర్ : పూర్తి చేయండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడాలి కదా. నేను వేస్టేజి ఏమీ మాట్లాడడం లేదు. ఇప్పుడు ఒక్కొక్కరు గంటల తరబడి మాట్లాడుతున్నారు. అందువలన అక్షరాస్యతా శాతం 61.11 శాతం వుంది. ఈ రోజున మనకు కూడా తెలుసు. అక్షర ఉజ్వల అనే కొత్త పథకాన్ని పెట్టుకొని అక్షరాస్యతా శాతం 61.11 శాతం వుంది. ఇప్పుడు అక్షర భారతి అని పేరు పెట్టుకొని దీని ద్వారా మనము చేద్దామని అనుకుంటున్నాము. అందువలన ఏదైనా, ఏ పథకాలు అయినా బ్రహ్మాండముగా, ఆకర్షణీయముగా పెట్టుకొని అమలుకు సంబంధించి ప్రత్యేకమైన పద్ధతులను ఆలోచన చేయవలసిన అవసరం వుంది. దీని కొరకు మన ప్రభుత్వం చొరవ చూపెట్టాలని చెప్పి నేను అభిప్రాయ పడుతున్నాను.

ప్రాజెక్టులకు సంబంధించి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిని మేము శంకించడం లేదు. ప్రాజెక్టులు అంటే నీరు లేకుండా, ఈ రాష్ట్ర అభివృద్ధిలో సాగునీటికి చాలా ప్రాధాన్యం ఇవ్వాలి. మనం ఈ రోజున అప్పులలో వున్నాము, ఇబ్బందులలో వున్నాము. కరువు వున్నదని అంటే సాగునీరు లేకనే. అసలు నీళ్లు లేవా అంటే నీళ్లు వున్నాయి. గోదావరి జలాలు సంవత్సరానికి మూడు వేల టియంసి.,ల నీళ్లు వృథా అవుతున్నాయి. ఆ నీళ్లను ఉపయోగించుకోవడంలో ప్రాజెక్టుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ముఖ్యమంత్రి గారు ఇప్పుడు 46 వేల కోట్ల రూపాయలతో 43 ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రయత్నించారు.

మిస్టర్ స్పీకర్ : వెంకట రెడ్డి గారూ, ఇంకొక రెండు నిమిషాలలో పూర్తి చేయండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, దీనికి సంబంధించి 4,200 కోట్ల రూపాయలు కేటాయించగా 1622 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. మిగిలిన డబ్బు ఇప్పుడు మార్చి ఆఖరులో ఎప్పుడు ఖర్చు పెడతారు? అనేది ప్రశ్నగా వుంది. అలాగే ఇంజనీరింగ్ విభాగములో పోస్టులు చాలా ఖాళీగా వున్నాయి. ఖాళీలను భర్తీ చేయకుండా అంటే నిధులు లేకుండా, ఇంజనీర్స్ లేకుండా ఈ ప్రాజెక్టులు ఎలా పూర్తి సాధ్యమని నేను అభిప్రాయపడుతున్నాను. భూసేకరణకు సంబంధించి చాలా మందకొడిగా సాగుతుంది. చాలా చోట్ల ఎక్కడైతే మిడిల్ మానేరు డ్యాంల నిర్మాణం చేయవలసి వుందో, వరద కాలువల లాంటి వాటికి మిడిల్ మానేరు డ్యాం దగ్గర భూసేకరణ జరుగకుండా కాలువల త్రవ్వకం చేస్తే అయిపోతుంది అనుకుంటే కాలువలు త్రవ్వడానికి ఎంత ప్రయత్నం చేయాలో మానేరు డ్యాం నిర్మాణానికి భూసేకరణ అవసరం. దానికి సంబంధించి ఈ గోదావరి జలాల వినియోగంతో మన రాష్ట్రం సమగ్ర అభివృద్ధికి అవకాశం ఉంటుంది కాబట్టి దాని పైన పరిశీలన చేస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

చేనేత రంగ కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. మా దగ్గర సిరిసిల్లలో అయితే చెప్పడానికి వీలు లేకుండా వందకు పైబడి చేనేత కార్మికులు పనిలేక ఉపాధి లేక అసలు ఏమి చెయ్యాలో తోచక ఇంకొక వృత్తిలో సెటిల్ కాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే రాష్ట్రంలోని పోచంపల్లిలో కాని ఇతర చోట్లలో కాని ఆత్మహత్యల పాలవుతున్నారు. ఈ ప్రభుత్వం పాలి వస్త్ర శారీ ధోతి పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టినట్లు గవర్నర్ ప్రసంగంలో పేర్కొంది. మంచిది! అయితే దానిని ఆర్థికశాఖా మంత్రి ఆధ్వర్యంలో కమిటీ వేశారు. ఆ కమిటీ తొందరగా ఒక నిర్ణయం తీసుకొని ఈ పాలి వస్త్ర శారీ ధోతి పథకాన్ని తొందరగా అమలుపరచడం ద్వారా చేనేత కార్మికులలో ఉన్న నిరాశనిస్పృహలను తొలగించడానికి, వారి ఆవేదనను తొలగించి కొంత ఉపశమనం కలిగించే వైపున ఆలోచన చేయమని చెప్పి, నేను ఈ సంధర్భంగా ప్రత్యేకంగా కోరుతున్నాను. అలాగే అనేక విషయాలకు సంబంధించి, పొదుపు సంఘాలు, పావలా వడ్డీకి సంబంధించి మన ప్రభుత్వం కొంత అమలు చేస్తుంది. నిన్న

కొంత చర్చ జరిగింది. మా అభిప్రాయమేమింటే, అమలవుతుంది కానీ, అమలు కావడం లేదని కాదు. ఇది ఒక రకంగా మహిళలలో పైరవీలు లేకుండా, ఏమి లేకుండా వారికి రుణాలివ్వడానికి చాలా బ్యాంకులు ముందుకు వస్తున్నాయి, అమలు చేస్తున్నారు. దానికి సంబంధించి ప్రత్యేకమైనటువంటి పద్ధతులలో కృషి సాగిస్తే మంచిదని అభిప్రాయపడుతున్నాను. మన రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉంది. 795 మండలాలని కరువు మండలాలుగా గుర్తించారు. జాతీయ ఆహార భద్రత హామి పథకం ఒక్క 8 జిల్లాలలో చేపట్టాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. అటువంటి విషయాన్ని ఇక్కడ మనం గమనంలోకి తీసుకోవాలి. ఈ అంశాన్ని ఈ జాతీయ భద్రత హామి పథకాన్ని ఈ రాష్ట్రంలో కరువు బాగా సీరియస్‌గా ఉన్న జిల్లాలలో వర్తింపచేయడం ద్వారా దుర్భిక్షంలో ఉన్నటువంటి లేదా తీవ్రమైన ఇబ్బందులు ఉన్న, తీవ్రమైన కరువులో ఉన్న ప్రజలను ఆదుకోడానికి కృషి చేయవలసిన అవసరం ఉంది. ఆకలితో అలమటించే వాడికి బుక్కెడు బువ్వ, గుక్కెడు నీళ్లు అందించవలసిన అవసరం ఉన్నది. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలి. మనకు 234 కోట్ల రూపాయలను కేంద్రప్రభుత్వం ఇచ్చింది. 2.05 లక్షల టన్నుల బియ్యాన్ని ఇచ్చింది. బాగానే ఉంది కాని, క్రింది స్థాయికి పోయేసరికి అమలు కావడం లేదు. అక్కడ చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి. కూలీలు పనిచేసి రెండు మూడు మాసాలుగా జాతీయ భద్రత హామీ పథకంలో పనిచేసిన వారికి కూలి ఇవ్వడం లేదు.

(బెల్)

మేము కలెక్టర్ గారి దృష్టికి తెచ్చాము. ఇంజనీర్లు సరిగ్గా రికార్డ్ చేయలేదనే విషయాన్ని చెప్పారు. ఇంజనీర్ల కంటే మధ్యదళారుల ప్రమేయం వస్తుంది. అందువల్ల ఇంజనీర్ల ప్రమేయం పెట్టడం సరి కాదు. నేరుగా పనిచేయించుకుని నెలకు ఒక్కింటికి 50 కిలోల బియ్యం అలాగే వంద రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించింది. దానిని అమలు పరచాలని కోరుతున్నాను. దానిని అమలుపరచడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడానికి ప్రయత్నం చెయ్యాలని చెప్పి ఈ సంధర్భంగా ప్రత్యేకంగా కోరుతున్నాను. మీకు తెలుసు, గత ప్రభుత్వ కాలంలో నీరు మీరు పథకంలో అనేక అవకతవకలు జరిగాయి. దానిపైన హౌస్ కమిటీ వేయబడి, విచారణ కొనసాగుతుంది. ఇప్పుడు మాత్రం ఈ ప్రభుత్వం కొన్ని జాగ్రత్తలు తీసుకున్నది. ఇంకా కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అవకతవకలకు తావు లేనటువంటి పద్ధతులలో, పారదర్శకతతో కూడిన ప్రయత్నం చెయ్యవలసిన అవసరం ఉంది. కరువు ఉన్న గ్రామీణ ప్రాంతాలలోని వృద్ధులకు కూడా అరవై సంవత్సరాలు నిండిన వారికి పది కిలోల బియ్యం అందించడానికి ఈ ప్రభుత్వం పూనుకుంటే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

చేనేత కార్మికులకు సంబంధించి, వీటితో బాటుగా మైనరిటీల సంక్షేమ పథకాలకు సంబంధించి గతంలో ఉన్న 8 మాసాల బడ్జెట్‌లో చాలినన్ని నిధులు పెట్టలేకపోయారు. ఇప్పుడైనా కూడా ఈ బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ సంక్షేమానికి సంబంధించి నిధులు కేటాయించాలని కోరుతున్నారు. బి.సి వాళ్లు సాలరీస్ లేవని, మర్జిన్ మనీ లేదని అంటున్నారు. బి.సి సంక్షేమానికి సంబంధించి, ఎస్.సి, ఎస్.టి సంక్షేమాలకు సంబంధించి నిధులు కేటాయించి బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజలకు వారు ఎంతో విశ్వాసంతో ఉన్నారు కాబట్టి, వారిని కూడా ఆదుకునే ప్రయత్నం చెయ్యాలని అభిప్రాయపడుతున్నాను. కరువు ప్రాంతాలలోని ఫ్లోరైడ్ కంటెంట్స్ ఉన్న ఏరియాలలో రక్షిత మంచినీటి పథకానికి పథకాలు అమలు పరచవలసిన అవసరం ఉంది. నల్గొండ ప్రాంతంలో మరియు మా కరీంనగర్ జిల్లాలలో కూడా చాలా ఉన్నాయి.

మ.12.00

అధ్యక్షా, ఈ ఫ్లోరైడ్ కంటెంట్‌కి సంబంధించి రు.3600 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలను మన రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి, అది మంజూరు చేయించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా గృహ నిర్మాణానికి సంబంధించి 22 వేల కోట్ల రూపాయల నుండి 25 వేల కోట్ల రూపాయలకు పెంచారు, దానిని 40 వేల కోట్లరూపాయలకు పెంచాలని అభిప్రాయపడుతున్నాను. రాజీవ్ యువజన పథకానికి సంబంధించి 624 కోట్ల రుపాయలు, లక్షా యాభై వేల మందికి చేశారు. మంచిదే! మా అభిప్రాయమేమిటంటే, మండల స్థాయిలో కౌన్సిలింగ్ చేసి ఏ ఏ వృత్తులలో ఎవరెవరు సెటిల్ కావాలనుకుంటున్నారో పరిశీలించి ఆ విధంగా చెయ్యాలని భవిష్యత్తులో బోగస్ యూనిట్లు కాకుండా, సక్రమంగా నడిచేటువంటి యూనిట్లలో, బ్రతికేటువంటి పద్ధతులలో చర్యలు తీసుకుంటే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను.

MR. SPEAKER: Now, the House is adjourned for 20 minutes.

(The House then adjourned at 12.01 pm for tea break)

MR. SPEAKER: The House is adjourned to meet at 8.30 a.m., on 21st February, 2005

{Then the House adjourned at 1.30 p.m., to meet again at 8.30 a.m., on Monday, the 21st February, 2005}